www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
బుధవారం
28-05-2025
సంపుటి : 02 | సంచిక : 22 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD









తెలుగు జాతి సగర్వంగా తలెత్తుకునేలా చేసిన మహనీయులెందరో ఉన్నారు. వారిలో నందమూరి తారక రామారావు ముందు వరుసలో నిలుస్తారు. తెలుగు వారికి రాముడు, కృష్ణుడు ఆయనే. తెలుగు తెరపై అంతలా.. చెరగని ముద్ర వేశారు. తరాలు మారినా తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచే పేరు ఎన్టీఆర్. సినీ రంగంలో ఎవరెస్ట్ అంత ఎత్తుకు ఎదిగినా.. రాజకీయాల్లో ప్రవేశించి పెను మార్పులు తీసుకొచ్చినా ఎన్టీఆర్‌కే చెల్లింది. తెలుగు దేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి అవ్వడం అనేది నాటికీ, నేటికీ.. ఎప్పటికీ ఓ అరుదైన రికార్డే. నేడు సీనియర్ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా విశ్వంభర ప్రత్యేక కథనం..

# తెలుగోడి పౌరుషం..ఆత్మాభిమానం...
# ఎన్.టి.రామారావు

## సినీరంగం ద్వారా తెలుగు ప్రజల్లో గుండెల్లో చెరగని ముద్రవేసిన మహానటుడు
## కాషాయం కట్టిన లౌకికవాది నందమూరి తారకరామారావు



తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పేరు ఎన్టీఆర్. కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామంలో నందమూరి తారక రామారావు జన్మించారు. సినిమాల్లో రాముడు, కృష్ణుడిగా ఆయన వేసిన పాత్రలు జనం గుండెల్లో నిలిచిపోయాయి. దాన వీర శూర కర్ణ సినిమా అయితే రికార్డులను కొల్లగొట్టింది. రాజకీయాల్లో కూడా ఎన్టీఆర్ తనదైన ముద్రవేశారు. ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు ఎన్టీఆర్.

**ఎన్టీఆర్ వ్యక్తిగత జీవితం..**

నందమూరి తారక రామారావు 1923 మే 28న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామంలో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించారు. చిన్నతనంలో నాటకాలు వేసేవారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోవడంతో చిన్నాచితకా పనులు చేసేవారు. చివరకు ఎన్టీఆర్‌కు సబ్-రిజిస్ట్రారు ఉద్యోగం వచ్చింది. నటన మీద మమకారంతో దాన్ని మధ్యలోనే వదిలేసి సినిమాల్లోకి వచ్చారు ఎన్టీఆర్.

**ఎన్టీఆర్ కుటుంబం..**

తారక రామారావు, బసవతారకం దంపతులకు 11 మంది సంతానం. పదకొండు మందిలో ఏడుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. జయకృష్ణ, సాయికృష్ణ. హరికృష్ణ, మోహనకృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ కుమారులు కాగా.. లోకేశ్వరి, దగ్గుబాటి పురంధరేశ్వరి, నారా భువనేశ్వరి, కంటమనేని ఉమామహేశ్వరి కుమార్తెలు.

**ఎన్.టి. రామారావు సినీ జీవితం..**

పల్లెటూరి పిల్ల సినిమాతో అరంగేట్రం చేశారు ఎన్టీఆర్. అయితే, ఆ తర్వాత నటించిన 'మన దేశం' సినిమాను ముందు విడుదలైంది. ఆ తర్వాత పాతాళ భైరవి, మల్లీశ్వరీ, మాయాబజార్ ఇలా ఎన్నెన్నో బ్లాక్ బస్టర్ హిట్స్.. ఎన్టీఆర్ ఖాతాలో నిలిచాయి. స్వీయ దర్శకత్వంలో మూడు పాత్రల్లో నటించిన దాన వీర శూర కర్ణ అయితే దర్శకులకు, నటీనటులకు నేటికీ ఒక పాఠం లాంటి సినిమా. ఆ సినిమా ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. అడవి రాముడు, యమగోల మళ్లీ కొత్త ఎన్టీఆర్‌ను అందరికీ పరిచయం చేశాయి. రాజకీయాల్లో బిజీగా ఉంటూనే బ్రహ్మర్షి విశ్వామిత్ర సినిమాలో నటించారు.

**అవార్డులు**

విశ్వ విఖ్యాత నటసార్వభౌముడుగా పేరుగాంచిన ఎన్టీఆర్.. తన 44 ఏళ్ల సినిమా జీవితంలో 13 చారిత్రకాలు, 55 జానపద సినిమాలు, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలు చేశారు. 1968 భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అవార్డ్ అందుకున్నారు. 1978లో ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేటు 'కళాప్రపూర్ణ' స్వీకరించారు.

**ఎన్.టి.ఆర్. రాజకీయ జీవితం**

1982 మార్చి 29 సాయంత్రం 2:30 లకు కొత్త పార్టీ పెడుతున్నట్లు హైద్రాబాద్‌లో ప్రకటించారు ఎన్టీఆర్. దాని పేరు తెలుగుదేశం పార్టీగా ప్రకటించారు. చైతన్య రథంలో రాష్ట్రమంతా సుడిగాలి పర్యటన చేశారు. 1983 జనవరి 7న మధ్యాహ్నం ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 199 సీట్లు వచ్చాయి. అలా పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ఎన్టీఆర్.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజకీయ నాయకుడిగా ఎన్టీఆర్ ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారు. ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టారు. శాసనమండలిని రద్దు చేశారు. ఇదే సమయంలో తన సేవకురాలు లక్ష్మీపార్వతిని వివాహం చేసుకున్నారు.

1989 ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ గెలిచింది. తెలుగుదేశం పార్టీ ఓడింది. దేశ స్థాయిలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడంలో ఎన్టీఆర్ చొరవ చూపించారు. మళ్లీ 1994లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్య నిషేధం లాంటి హామీలతో మళ్లీ ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత కొద్ది కాలానికే పార్టీలో జరిగిన అంతర్గత సంక్షోభం వల్ల ఎన్టీఆర్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించి చంద్రబాబును తమ నేతగా ఎన్నుకున్నారు టీడీపీ ఎమ్మెల్యేలు. 1996 జనవరి 18న ఎన్టీఆర్ గుండెపోటుతో కన్నుమూశారు. అప్పటికి ఆయన వయస్సు 73 సంవత్సరాలు.

**ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకుండానే ప్రజా జీవితంలోకి..**

ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకుండానే ప్రజా జీవితంలోకి వచ్చినా.. రాష్ట్రాల స్వతంత్ర ప్రతిపత్తిని, సమాఖ్య వ్యవస్థ అవసరాన్ని నొక్కిచెప్పి తనదైన ఒక సైద్ధాంతిక పునాదిని ఎన్టీఆర్ ప్రతిపాదించారు. రాజకీయాన్ని వృత్తిగా కాకుండా లక్ష్యసాధనకు మార్గంగా పరిగణించారు. నందమూరి తారక రామారావు రాజకీయ జీవితం అంతా కలిపితే పద్నాలుగేళ్లు కూడా ఉండదు. అంత తక్కువ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్ని తీవ్రంగా ప్రభావితం చేసిన వాళ్లు మరొకరు లేరు. ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకుండా ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అయినా, తెలుగుదేశం పార్టీకి గట్టి సిద్ధాంత పునాది కల్పించారు. రాష్ట్రాల హక్కుల కోసం ఎడతెగని పోరాటం చేశారు. కేంద్రం పెత్తనాన్ని ఎదుర్కొన్నారు. పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే కమ్యూనిస్టులు, భాజపా నేతలను ఒకతాటి మీదకు తీసుకువచ్చారు. 1989లో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడటంలో ముఖ్య భూమిక పోషించారు. నటుడిగానే కాకుండా, రాజకీయ నాయకుడిగా కూడా సామాన్య ప్రజానీకం మీద అంత ప్రభావం చూపిన వ్యక్తి తెలుగునాడులో మరొకరు లేరు.

ఎన్టీఆర్ రాజకీయ జీవితంలో అనేక అబ్బురపరిచే అంశాలున్నాయి. అరవై ఏళ్ల వయసులో రాజకీయరంగ ప్రవేశమొక్కటే విశేషం కాదు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకున్న ఆయన రికార్డును అన్నాడీఎంకే నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ వరకు ఇంతవరకు ఎవరూ అధిగమించలేదు. ఉత్తర భారతంలో విస్తృతంగా పర్యటించి, హరియాణా నుంచి అసోం వరకు జనాన్ని ఉర్రూతలూగించిన దక్షిణాదికి చెందిన ఏకైక నాయకుడు ఎన్టీఆరే.

ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకుండానే ప్రజా జీవితంలోకి వచ్చినా.. రాష్ట్రాల స్వతంత్ర ప్రతిపత్తిని, సమాఖ్య వ్యవస్థ అవసరాన్ని నొక్కిచెప్పి తనదైన ఒక సైద్ధాంతిక పునాదిని ఎన్టీఆర్ ప్రతిపాదించారు. ఒక ప్రాంతీయ పార్టీ నాయకుడైనా జాతీయ ప్రత్యామ్నాయం కోసం అహర్నిశలూ కృషి చేశారు. కాషాయ వస్త్రాలను ధరించినా లౌకికవాదాన్ని బలంగా నమ్మారు. తెలుగు ఆత్మగౌరవ నినాదంతో వచ్చినా, జాతీయవాదిగా నిలబడ్డారు. సంక్షేమ పథకాలకు మారుపేరుగా నిలిచినా, ప్రైవేటు రంగ ప్రాధాన్యాన్ని గుర్తించారు. భూస్వామ్య నేపథ్యం నుంచి వచ్చినా, పాలనావ్యవస్థలో పెనుమార్పులు తీసుకువచ్చారు. రాజకీయాన్ని వృత్తిగా కాకుండా లక్ష్యసాధనకు మార్గంగా పరిగణించారు. రాజకీయ పదవులను తృణప్రాయంగా చూశారు.


**అంతర్జాతీయ యవనికపై తెలుగు బావుటా..!**


ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయనను రాజకీయంగా విభేదించే వారు కూడా.. తెలుగు జాతికి గుర్తింపును తీసుకొచ్చిన వ్యక్తిగా ఎన్టీఆర్‌ను అభిమానిస్తారు. ఎన్టీఆర్ ఒక సునామీలాగా రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చి, అధికారాన్ని చేజిక్కించుకున్న సమయంలో ఐఏఎస్ అధికారి, ప్రముఖ ఆర్థిక వేత్త బీపీఆర్ విఠల్ ..సూడాన్ ప్రభుత్వంలో ఆర్థిక సలహాదారుగా పనిచేస్తున్నారు. 'ఎన్టీఆర్ ప్రమాణ స్వీకారాన్ని నేను సూడాన్ టీవీలో చూశాను. భారతదేశంలో తెలుగువారు ఒకరున్నారని ఈ ప్రాంతంలో మొదటిసారిగా తెలిసింది. తెలుగువారిగా గుర్తింపు కోసం మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయినా, నిజానికి ఆ గుర్తింపు వచ్చింది ఎన్టీఆర్ రాకతోనే' అని విఠల్ రాశారు.ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదానికి ఒక ప్రత్యేకత ఉంది. అది ఇతర రాష్ట్రాల వారికి, భాషల వారికి వ్యతిరేకం కాదు. ఎన్నడూ మరొక భాషను, ప్రజా సమూహాన్ని వేలెత్తి చూపలేదు. దూషించలేదు. కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం మీదే ఆయన తన విమర్శలు గురిపెట్టారు. ఈ విషయంలో తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన భాషా ఉద్యమాలకి, ఎన్టీఆర్ తెలుగు ఆత్మ గౌరవ పోరాటానికి గుణాత్మక తేడా ఉంది. ఆయన ఎన్నడూ వేరొక సంస్కృతిని కించపరచలేదు. ద్రవిడ పార్టీల మాదిరిగా ఉత్తరాది మీద, మరీ ముఖ్యంగా హిందీ మీద వ్యతిరేకత చూపలేదు. పైగా ఇతర భాషలకు, మైనారిటీ వర్గాల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తామని కూడా ఎన్టీఆర్ తొలి మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. అందుకే తెలుగు భాషాసంస్కృతులకు అంతర్జాతీయ ప్రాభవం తీసుకొచ్చిన ఆయనను తెలుగు జాతి ఎన్నటికీ మరువలేదు.


**ఎన్టీఆర్ గురించి ఒక పది విషయాలు..**

- 1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించిన అనంతరం ఎన్టీఆర్ ప్రచారరీత్యా 90 రోజుల వ్యవధిలో 35000 కిలోమీటర్లు ప్రయాణించారు. అది ఒక ప్రపంచ రికార్డుగా ఆయన అభివర్ణిస్తారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంవత్సరాల తరబడి ముఖ్యమంత్రి పదవి కాంగ్రెస్ చేతిలో ఉండేది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్టీఆర్ మొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రి.
- 1940ల్లో కుటుంబానికి అండగా ఉండడం కోసం విజయవాడలో హోటళ్లకు ఎన్టీఆర్ పాలు పోసేవారు.
- 40 ఏళ్ళ వయసులో ఎన్టీఆర్ నృత్యం నేర్చుకోవడం మొదలుపెట్టారు. ప్రముఖ కూచిపూడి డాన్సర్ వెంపటి చినసత్యం దగ్గర ఆయన నృత్యం నేర్చుకున్నారు.
- ఎన్టీఆర్ ను భగవత్స్వరూపంగా భావించే ఆయన అభిమానులను అలరించడానికి ఆయన 17 సినిమాలలో శ్రీ కృష్ణుడి వేషం కట్టారు.
- ఆలయాల్లో పూజారి వృత్తిని చేపట్టే అవకాశాన్ని పరీక్ష ద్వారా బ్రాహ్మణేతరులకు కూడా కల్పించింది ఎన్టీ రామారావే.
- ఎన్టీఆర్ ఒకసారి న్యూయార్క్ వెళ్లినప్పుడు అక్కడి స్టాట్యూ ఆఫ్ లిబర్టీని చూసి మైమరచిపోయారంట. అలాంటి విగ్రహం హైదరాబాద్‌లో కూడా ఉండాలని ట్యాంక్ బండ్ దగ్గర ఉన్న బుద్ధుడి విగ్రహాన్ని చెక్కించడం మొదలుపెట్టారు.
- శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి చరిత్ర' సినిమాలోని ఒక సీన్ ని కట్ చెయ్యాలని సెన్సార్ బోర్డు పట్టుబడితే... ఎన్టీఆర్ కోర్టుకు వెళ్లి 3 ఏళ్ళ తరువాత కేసు గెలిచి సినిమాను విడుదల చేసుకున్నారు.
- 1987 హర్యానా ఎన్నికల్లో దేవీ లాల్ కు మద్దతుగా ప్రచారం చెయ్యడానికి ఆయన తనయుడు నందమూరి హరికృష్ణను తోడుగా తీసుకొని హైదరాబాద్ నుంచి రోడ్ మార్గంలో వెళ్లారు. అనూహ్యంగా దేవి లాల్ ఆ ఎన్నిక గెలిచి ముఖ్యమంత్రి కూడా అయ్యారు.
- తెలుగు సంప్రదాయానికి ప్రాధాన్యమిచ్చే ఎన్టీఆర్.. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ఇంటికి వచ్చినప్పుడు బయటకు వెళ్లి చెంబుతో స్వయంగా నీళ్లిచ్చి కాళ్లు కడిగించి లోపలికి తీసుకొచ్చారు. ఇంటికి విందుకు ఆహ్వానించినప్పుడు, ఎన్టీఆరే స్వయంగా అతిథులకు భోజనం వడ్డించేవారు.
- ఎన్టీఆర్ కృష్ణుడు, రాముడు, వెంకటేశ్వరుడు లాంటి పురాణ పాత్రలు చేసిన సినిమాల్లో ఎడమచేతితోనే ఆశీర్వదించేవారు, అభయం ఇచ్చేవారు. అలా ఎందుకని చాలా మందికి సందేహం ఉండేది, కొందరు ఆయన్నే డైరెక్టుగా అడిగారు కూడా.దానికి ఎన్టీఆర్ స్పందిస్తూ.. "మన హృదయం ఉన్నది ఎడమవైపు. పూజలలో భార్యను ఎడమవైపే కూర్చోబెట్టుకుంటాం. మన శరీరంలోని మాలిన్యాన్ని శుభ్రం చేసేది కూడా ఎడమ చెయ్యే. ఎడమ భాగానికున్న ప్రాధాన్యత కుడి భాగానికి లేదు. అందుకే ఎడమ చేతితోనే ఆశీర్వదిస్తున్నాను" అన్నారట.. అవతలివారు ఆశ్చర్యపోయాక అసలు గుట్టు విప్పేవారట ఎన్టీఆర్. సినిమాల్లో తీసే అడ్వెంచర్స్, ఫైటింగుల వల్ల, ఒక రోడ్డు ప్రమాదం వల్ల ఎన్టీఆర్ కుడిచెయ్యి నాలుగు సార్లు విరిగింది. వరుస ప్రమాదాలతో కుడిచేయి పట్టు తప్పడంతో ఎడమచేత్తోనే దీవెనలు ఇవ్వడం ప్రారంభించారట ఎన్టీఆర్.











V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

బుధవారం
28-05-2025

సంపుటి : 02 । సంచిక : 22 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్





## కాళేశ్వరం కమిషన్ ముందుకు గులాబీ బాస్

- హాజరుకావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు సమాచారం
- స్వయంగా లేదా వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా హాజరయ్యే అవకాశం
- కేసీఆర్ వివరణ తీసుకుని తుది నివేదికను ప్రభుత్వానికి కమిషన్ సమర్పించే అవకాశం



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకోనుంది. కాళేశ్వరం కమిషన్ విచారణకు గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారని సమాచారం. కాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి, నిర్మాణ లోపాలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. 2024 మార్చిలో ఏర్పాటైన మిగతా5లో...



## పద్మశ్రీ అందుకున్న మందకృష్ణ మాదిగ

- రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం..
- అవార్డును ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- పద్మభూషణ్ అవార్డు స్వీకరించిన సినీ నటి, నృత్యకారిణి శోభన

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**

పద్మ అవార్డులరెండవ విడత ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో నటి, భరతనాట్య కళాకారిణి శోభన చంద్రకుమార్‌కు పద్మభూషణ్‌అ వార్డు, సామాజిక మిగతా5లో...

## స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలి

- దేశ ప్రజలు విదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలి
- ప్రజల నిత్య జీవితంలో దిగుమతి వస్తువుల వాడకంపై ఆత్మపరిశీలన చేసుకోవాలి
- హెయిర్ పిన్ నుంచి దువ్వెన వరకు అన్నీ విదేశీ తయారీ వస్తువులే కనిపిస్తాయి
- మన దేశాన్ని స్వయం సమృద్ధి సాధించేలా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి బాధ్యత
- ప్రధాని నరేంద్ర మోడీ



5


## ప్రభుత్వ బడులు బలోపేతం కావాలి

- విద్య ఒక అమ్మకం సరుకు కాదు
- విద్యా ప్రమాణాలు పడిపోవడం బాధాకరం
- ప్రైవేటీకరణ వల్ల విద్యా వ్యవస్థ కుప్పకూలిపోయింది
- ఉన్నత విద్యను గందరగోళంలోకి నెట్టారు
- నిధులు కూడా సక్రమంగా లేవు
- కాంట్రాక్టు, పార్ట్ టైమ్ టీచర్లతో నడిపిస్తున్నారు
- ప్రభుత్వ విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ప్రొఫెసర్ కొదండరాం

5

కడప గడపలో అంగరంగ వైభవంగా మహానాడు 2025 ఆరంభమైంది.. ముందుగా.. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి పుష్పమాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఏపీ ముఖ్యమంత్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ అభివృద్ధి కోసం తాను సైనికుడిలా పోరాటం చేస్తానని.. పసుపు సైనికులు తోడుగా ఆకాశమే హద్దుగా ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్‌ను మారుస్తానని చెప్పారు. రాజకీయాల్లో టీడీపీ ట్రెండ్ సెట్టర్ అని.. టీడీపీ అంటే దశాబ్దాలుగా తెలుగు జాతి అభివృద్ధికి కృషి చేసిన పార్టీ అన్నారు..

# రాజకీయాల్లో టీడీపీ ట్రెండ్ సెట్టర్



### ఏపీ అభివృద్ధి కోసం సైనికుడిలా పోరాటం చేస్తా

- కడపలో జరుగుతున్న ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది
- 2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యం
- 93 శాతం స్ట్రైక్‌రేట్ సాధించి అద్భుత విజయం సాధించాం
- పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఈ విజయం సాధ్యమైంది
- 43ఏళ్లలో దేశంలో ఏపార్టీ ఎదుర్కోని సంక్షోభాలను ఎదుర్కొన్నాం
- పీక కోస్తున్నా జై తెలుగుదేశం అన్నాడు.. ఆ పసుపు సింహం చంద్రయ్యే మనకు స్ఫూర్తి
- వైసీపీ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది
- ప్రతిపక్షంలో ఉండగా అవినీతి వ్యతిరేక పోరాటం చేశాం
- అధికారంలో ఉంటే అవినీతి రహిత పాలన అందించాం
- పాజిటివ్ పాలిటిక్స్‌తో రాజకీయాల్లో విలువలు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం
- కడప టీడీపీ మహానాడు వేదికగా చంద్రబాబు వ్యాఖ్యలు

**విశ్వంభర, కడప:** కడపలో జరుగుతున్న ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోందని టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ మహానాడు దశ దిశ నిర్దేశిస్తుందని తెలిపారు. కడపలో మహానాడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. ''కడప గడ్డపై తొలిసారి మహానాడు ఏర్పాటు చేసుకుంటున్నాం. ఈ మహానాడు చరిత్ర సృష్టిస్తుంది. ఉమ్మడి కడప జిల్లాలో పదింటికి 7 స్థానాలు గెలిచాం. ఈసారి ఇంకొంచెం కష్టపడి పదికి పది గెలవాలి. 2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యం. 93 శాతం స్ట్రైక్‌రేట్ సాధించి అద్భుత విజయం సాధించాం. పార్టీ ఇంతటి విజయాన్ని సాధించిందంటే పసుపు సైనికులే కారణం. జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం. ఏమీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఈ విజయం సాధ్యమైంది'' అని చంద్రబాబు తెలిపారు.

**పీక కోస్తున్నా జై తెలుగుదేశం అన్నాడు..**

''పార్టీ పని అయిపోయిందని మాట్లాడిన వాళ్లకు.. వాళ్ల పనే అయిపోయింది. 43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను ఎదుర్కొన్నాం. పాలనంటే హత్యా రాజకీయాలు, మిగతా5లో...

## తెలంగాణలో వన మహోత్సవం

- పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్నదే లక్ష్యం
- ఇక నుంచి ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమం
- ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ సమీక్ష



5

## పొటాష్ మైనింగ్ వైపు భారత్ అడుగులు

- విజయవంతంగా ముగిసిన ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం
- తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహణ
- కిషన్ రెడ్డి కీలక ప్రకటన



5



## సింగరేణి జాగృతి ఆవిర్భావం

### కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ

- టీబీజీకేఎస్ తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తాం
- యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం
- సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు
- ప్రభుత్వం అవినీతితో సింగరేణిని అంతం చేయాలని చూస్తోంది
- కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన విద్య, వైద్యం అందజేయాలి:ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**విశ్వంభర, హైదరాబాద్:** సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సింగరేణి జాగృతి ఆవిర్భావ సమావేశంలో ఆమె మాట్లాడారు. సింగరేణిలోని 11 ఏరియాల కార్మికులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీబీజీకేఎస్ తో సమన్వయం చేసుకుంటూ సింగరేణి జాగృతి పని చేస్తుందన్నారు. సింగరేణి కార్మికులు విద్య, వైద్యం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణి సంస్థనే అం మిగతా5లో...

## ఫలించిన ఆ హెడ్మాస్టర్ నిరసన

- చిన్నారుల కష్టాలు చూడలేక రోడ్డెక్కిన హెడ్మాస్టర్..
- విషయం తెలిసిన వెంటనే రంగంలోకి హైడ్రా
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో ఇన్‌స్పెక్టర్ ఆదిత్య క్షేత్ర స్థాయి పరిశీలన
- ఆ పాఠశాలకు వెళ్లే మార్గంలో అక్కడి నివాసితులు అడ్డంగా నిర్మించిన ప్రహరీ తొలగింపు

5



5

## ఏపీకి ఒకరు, తెలంగాణకు ముగ్గురు జడ్జిల బదిలీ

సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు



## భూభారతి పేద రైతులకు చుట్టం

- జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలి
- క్షేత్రస్థాయిలో ఈ పథకం అమలు బాగా జరిపించాల్సింది కలెక్టర్లే
- రాష్ట్రంలో 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయింది
- కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోళ్ల వివరాలను వెల్లడించాలి
- రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి
- నకిలీ విత్తనాల విక్రేతలపై అవసరమైతే పీడీ యాక్ట్‌పెట్టాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి


**విశ్వంభర, హైదరాబాద్:**

భూభారతి.. పేద రైతులకు చుట్టమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, రుతుపవనాలు, వానాకాలం పంటల సాగు అంశాలపై చర్చించేందుకు మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మంత్రులు, అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం. క్షేత్రస్థాయిలో ఈ పథకం అమలు బాగా జరిపించాల్సింది కలెక్టర్లే. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలి. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలు పర్యవేక్షించాలన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణకు కమిటీలు వేయాలని ఆదేశించారు. ''ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి. ఇటుకల తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కరించాలి. మిగతా5లో...

# తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి

**తెలంగాణలో కవులే లేరనే నింద వ్యాఖ్యలకు "గోలకొండ కవుల సంచిక " ను వెలువరించి చెంప చెల్లుమనేలా దీటైన సమాధానమిచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరం ప్రతాపరెడ్డి. అయన నిరంతరం ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహనీయుడు. జీవితాంతం తన కృషిని సమాజ పరంగా సాగించిన ఉద్యమశీలి. సాహిత్య,సాంస్కృతిక, సామాజిక, రాజకీయ రంగాలలో బహుముఖీన ప్రతిభ చాటిన ప్రజ్ఞాశాలి. తెలంగాణ వైతాళికుడిగా పేరుగాంచిన మహోన్నతమైన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి.**

**"సురవరం ప్రతాపరెడ్డి" అనే పేరు వింటేనే తెలంగాణ సాహిత్యం మన కళ్ళముందు సాక్షాత్కరిస్తుంది. బహుముఖ ప్రతిభకు ఆయన నిలువెత్తు ఉదాహరణ. సురవరం ప్రతాపరెడ్డి మేధో సంపన్నుడు. వాఙ్మయ రంగంలో ఆయన ప్రతిభ, ప్రజ్ఞ కానరాని చోటే లేదు. గొప్ప విమర్శకుడు మాత్రమే కాదు,కవి పండితుడు కూడా. దానికి మించి మంచి రాజకీయవేత్త. పత్రికా రచయిత. వీటన్నింటిని తలదన్నిన గొప్ప పరిశోధకుడు. నికార్సైన హృదయం గల దేశాభిమాని.ఇంతటి ప్రజ్ఞా మూర్తిని అరుదుగా చూస్తాం. సకల కళా సాహిత్య సేవా దురంధరుడు".అని ప్రముఖ చారిత్రక పరిశోధకుడు మల్లంపల్లి సోమశేఖర శర్మ రాసిన ఈ వాక్యాలు చదివిన తర్వాత ప్రతాపరెడ్డి ఎంతటి గొప్ప మహానుభావుడో నేటి సమాజం అర్థం చేసుకోవచ్చు.**




పూర్వపు మహబూబ్ నగర్ జిల్లాలోని నేటి జోగులాంబ జిల్లా గద్వాల సంస్థానానికి రాజధానిగా ఉండిన బోరవెల్లి గ్రామంలో మే 28,1896 లో సురవరం ప్రతాపరెడ్డి జన్మించాడు. ఈయన అసలు పేరు పాపిరెడ్డి. చిన్నప్పటినుండి గొప్ప ధారణాశక్తి గలవాడు. అయితే చండ శాసనుడైన తన గురువు రఘురామయ్య కఠినత్వంతో విద్యపై విముఖత పెరిగింది. దాంతో బడి ఎగ్గొట్టి గోటిలాడుకోవడం మొదలుపెట్టాడు. అది ఒక వ్యసనంగా మారి ఒకరోజు గోటిలకు డబ్బులు లేకుంటే తన శేర్వాణిని అమ్మి గోటీలు కొన్నాడంట. ఈ విషయం పిన తండ్రి రామకృష్ణారెడ్డికి తెలిసి ప్రతాపరెడ్డి పై కఠినమైన దినచర్యను మొదలు పెట్టాడు. క్రమం తప్పకుండా పాటింపజేశాడు. దీంతోనే ఆయన జీవితం ఒక మలుపు తిరిగింది. ప్రతాపరెడ్డి ఐదవ తరగతి చదివేటప్పుడే ' తెలుగులో కవిని కావలెను. శాశ్వత కీర్తి సంపాదించవలెను. లేకుంటే నా జీవితం వ్యర్థం అనుకున్నాడట'. అందుకుగాను అనుకుంటే సరిపోదు స్వయంకృషి, సాధన, సంకల్పం అవసరమని గ్రహించాడు. ఆలోచన కలిగిందే తడవుగా చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు, కందుకూరి వీరేశలింగం పంతులు మొదలగువారి రచనలు సంపాదించి చదువుకున్నాడు. చామకూర వెంకట కవి విజయ విలాసాన్ని, ఇతర ప్రబంధాలను తెచ్చుకొని అధ్యయనం చేశాడు. ఇలా చదవడం ఒక అలవాటుగా కాదు... ఒక వ్యసనంగా మారింది. సురవరం ప్రతాపరెడ్డికి కొన్న పుస్తకాలకు, చదివే పుస్తకాలకు లెక్కనే లేదు. కొత్త పుస్తకం వచ్చిందంటే చాలు, కొనాల్సిందే.. చదవాల్సిందే. ఆషామాషి గా చదవకుండా పరిశీలనాత్మకంగా, పరిశోధనాత్మకంగా, విమర్శనాత్మకంగా చదివే వాడు. చదివిన ప్రతి పుస్తకం పై విమర్శ రాసి పెట్టుకునేవాడు. ఆ లక్షణమే భవిష్యత్తులో అతనిని మహా పరిశోధకుడిగా నిలిపింది. ఆ చదువే అతనికి తెలుగు,సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ , కన్నడ భాషల్లో పట్టు సాధించేటట్లు చేసింది. సంస్కృతం నేర్చుకోవడానికి వేదం వెంకటరాయ శాస్త్రి విధించిన షరతు మేరకు మాంసాహారాన్ని మానివేశాడు. ఈ విధంగా చదువు సురవరం జీవితానికి మలుపును, గెలుపును ఏ విధంగా తెచ్చిపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. చిన్నప్పుడు పాఠశాలలో పట్టుమని పది నిమిషాలు కూడా ప్రసంగించలేని ప్రతాపరెడ్డి తరువాత కాలంలో గంటల పైబడి మాట్లాడగలిగే స్థాయికి ఎదిగాడు. ఒక విధంగా చెప్పాలంటే పట్టుదల ముందు ఎటువంటి ప్రతిబంధకాలు అడ్డు కావని నిరూపించాడు.అందుకు ప్రతాపరెడ్డి జీవితమే ఒక ఉదాహరణ.

"చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష అనుకునే వాడు స్వార్ధ జీవి. పదిమంది మేలుకై పాటుపడేవాడు సార్ధక జీవి". తన డబ్బును, అక్షర సంపదను తెలంగాణ శ్రేయస్సు కొరకు ధారవోసిన మహా త్యాగి. ఆనాటి నిజాం ఉక్కు పాదాల కింద ఉలుకు పలుకు లేని తెలంగాణలో నవ చైతన్యాన్ని నింపడానికి నడుం బిగించాడు. "మూగ పడిన తెలంగాణ మూలిగిన తొలినాటి ధ్వని" గా డాక్టర్ దాశరథిచే కీర్తించబడ్డాడు. ఈ ప్రజా చైతన్య మహోద్యంలో దొరికిన ఏ అవకాశాన్ని జారవిడుచుకోలేదు. ఏకకాలంలో విభిన్న రంగాలలో కృషి చేశాడు. రంగాలు ఏవైనా ఆయన అంతరంగం మాత్రం తెలంగాణ మహోభ్యుదయమే. కొన్ని రోజులపాటు హైదరాబాదులోని రెడ్డి హాస్టల్ నిర్వహణ ద్వారా సంస్కరణ ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. విద్యార్థుల దినచర్యలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడు. క్రమశిక్షణకు పెద్దపీట వేశాడు. విద్యార్థి బాగుపడితే సమాజం బాగుపడుతుందని అతని ఆలోచన. "మొక్కై వంగనిది మానై వంగునా? " అన్నది అతని అంతర్గత ఆలోచన. అందుకే విద్యార్థుల ఆలోచనలో,అధ్యయనంలో మార్పు కోసం శ్రీకారం చుట్టాడు.

మద్రాసులో చదువుకునే రోజుల్లోనే జాతీయోద్యమంతో ప్రభావితుడై ఒక పత్రిక స్థాపించాలని ఆలోచన కలిగింది. అందుకు "దేశ బంధు" అనే పేరు పత్రికకు పెట్టాలనుకున్నాడు. కానీ ఆనాటి నిజాం ప్రభుత్వం అనుమతిచ్చే పరిస్థితి కనిపించలేదు. అందుకే "గోల్కొండ" అనే పేరు తన పత్రికకు ఖరారు చేసుకున్నాడు. మే 10,1926 న తగిన అనుమతితో గోల్కొండ పత్రిక పురుడుపోసుకుంది. నాటి తెలుగు పత్రిక రంగంలో సంచలనాలకు తెరలేపింది. ప్రతాపరెడ్డి పేరు వినగానే ముందుగా గుర్తొచ్చేది గోల్కొండ పత్రిక. అది ప్రతాపరెడ్డి అక్షరాల కోట. ఎందరో రచయితలకు ప్రోత్సామిస్తూ నిస్పక్షపాతంగా 23 సంవత్సరాల పాటు పత్రికను నడిపాడు. నిజాంకు వ్యతిరేకంగా వార్త రాసిన షోయబుల్లాఖాన్ ను నడివిధిలో నరికి చంపిన క్రూరమైన కాలమది. అటువంటి పరిస్థితులలో కూడా నిజాం దుర్మార్గాలను, దౌష్టికాలను నిరసిస్తూ అనేక సంపాదకీయాలు, వ్యాసాలు రాసిన సాహస మూర్తి ప్రతాపరెడ్డి.

"తెలంగాణలో కవులే లేరు" అన్న నింద వ్యాఖ్యలకు ఎంతో శ్రమకోర్చి 'గోల్కొండ కవుల సంచిక' ను 1935లో ప్రకటించాడు. ఇందులో 183 మంది పూర్వ కవులు, 354 మంది ఆధునిక కవుల రచనలు, పరిచయాలు ఉన్నవి. ఆనాడు ఎలాంటి సాంకేతిక రవాణా వ్యవస్థ లేని రోజులలో కవుల, రచయితల సమాచారం సేకరించడం అంత సులువైన విషయం కాదు. మొక్కవోని సంకల్పశక్తితో కార్య దక్షతకు మారుపేరుగా గోల్కొండ కవుల సంచిక తెలంగాణ కవిత జయకేతనమని చెప్పవచ్చు. ఇంతటి ఘనకార్యం సాధించిన ప్రతాపరెడ్డి తన సొంత కవితలను సంకలనగా వేయలేకపోయాడు. తన గురించి కాకుండ, తన సమాజం గురించి ఆలోచించేవాడు ఉత్తములవుతారని అర్యోయోక్తి వుంది. అటువంటి కోవలో ముందు వరుసలో నిలబడ్డ వాడు మన సురవరం ప్రతాపరెడ్డి. పరాయి భాషా దౌర్జన్య ప్రభంజనానికి అల్లాడుతున్న తెలుగు దీపాన్ని ఆరిపోకుండా కృషి చేస్తూ అనేక సభలు,సమావేశాలతో సన్నిహిత సంబంధం పెంచుకున్నారు. అందుకే 'అతడు లేని తెలంగాణ, అలంకరణ లేని జాణ' అన్న దాశరథి మాటలు నగ్న సత్యం.

కవిత్వం, కథ, నవల, నాటకం, వ్యాసం, జీవిత చరిత్ర వంటి అనేక సాహిత్య ప్రక్రియలను సమర్థంగా నిర్వహించిన ప్రతాపరెడ్డి జానపద సాహిత్య సేకరణ చేయడమే కాకుండా, ఆంధ్రుల సాంఘిక చరిత్ర వంటి పరిశోధనాత్మక గ్రంథాలను రాశాడు. ఇది చరిత్ర రచనకు ఒజ్జ బంతి అయింది. అందుకే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని పొందిన గ్రంథంగా చరిత్ర సృష్టించింది. "హిందువుల పండుగలు" అనే గ్రంథమునకు విపులంగా పీఠిక వ్రాయుటకు నాకు శక్తి సరిపోదు అని నాటి భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు అభిప్రాయపడి నారంటే ఈ గ్రంథం విశిష్టతను మళ్ళీ ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇట్లా వివిధ భాషలపై పట్టు సాధించిన సురవరం ప్రతాపరెడ్డికి తెలుగంటే ఎంతో ప్రీతి. తెలుగును చిన్నచూపు చూసే వారిని చూస్తే అతనికి అరికాలి మంట నెత్తికెక్కుతుంది. నిఘంటువులకెక్కని పదాలు ఎన్నింటికో అర్థాలను కూడా రాసి పెట్టాడు. తెలుగు లిపి సంస్కరణ జరగాలని కోరుకున్నాడు. 28 అక్షరాలతోని వర్ణమాలను రూపొందించి తమ పరిశోధన పటిమను ప్రదర్శించాడు. వారి కలానికి రెండు వైపులా పదునే. గ్రాంథికం రాయగలడు, వ్యవహారికమూ వాడగలడు. గద్య రచనలు వ్యవహారిక భాష పై పెద్దపీట వేశాడు. నిరాడంబరత, నిర్భీతి, నిజాయితీ, నిస్వార్థత ప్రతాపరెడ్డి జీవ లక్షణాలు. వేష భాషల్లో పరమత ప్రభావం ప్రచండంగా ఉన్న కాలంలో కూడా అచ్చమైన తెలుగువాడిగా జీవించగలిగాడు.అయన నిండైన తెలుగు వేషం. అక్షరాలలోనే కాదు అంకెల్లో కూడా తెలుగును వాడే వాడు. తను ఎవరినీ స్తుతించడు. తనను ఎవరైనా స్తుతిస్తే భరించడు. అది ఆయన లక్షణం. మంచి ఎక్కడున్నా గ్రహించే మనస్తత్వం అతనిది. ఇట్లా ఎందరికో ప్రేరకుడు, ఎన్నో రచనలు రావడానికి కారకుడు. కులమతాల పట్టింపులు లేని సంస్కరణ శీలి. జోగిపేటలో జరిగిన మొట్టమొదటి

ఆంధ్ర మహాసభలో భాగ్యరెడ్డి వర్మ కు సభలో పాల్గొనే అవకాశం కల్పించిన మహనీయుడు ప్రతాపరెడ్డి. 1952లో వనపర్తి శాసన సభ్యుడిగా ఎన్నికై ప్రజల మనిషి అని నిరూపించుకున్నాడు. తెలంగాణ సమాజాన్ని అన్ని కోణాలలో ప్రభావితం చేసిన ప్రతాపరెడ్డి జీవనం నిజంగా పావనం. ఆయన అందరికీ ముఖ్యంగా నేటి తరానికి ఆదర్శవంతం. ఆయన చేసిన సేవలకు గుర్తుగా నేటి తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి నామకరణం చేయడం సంతోషించదగ్గ విషయం. అలాగే ప్రతి ఏటా సాహిత్యంలో పనిచేసే గొప్ప వ్యక్తులకు సురవరం పేరిట రాష్ట్రస్థాయి పురస్కారం ఇవ్వాలని సాహితీ లోకం కోరుతుంది.


**- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,**
బాలల కథా రచయిత
9441561655
**(మే 28, సురవరం ప్రతాపరెడ్డి 129వ జయంతి సందర్భంగా...)**


# బహుజన బతుకుల యధార్ధ దస్తూరి శీలంభద్రయ్య ముస్తాదు

**బహుజన బతుకుల యధార్ధ దస్తూరి శీలంభద్రయ్య "ముస్తాదు". ఇప్పుడిప్పుడే ఉత్పత్తి కులాల భాష, సంస్కృతి, సాంప్రదాయాలు కవిత్వం ద్వారా కావ్యగౌరవాన్ని సంతరించుకుంటున్నాయి. బహుజన సాహిత్యం తెలుగు సాహిత్యానికి నిండుతనాన్ని కలిగిస్తుంది. దళిత, బహుజన, గిరిజన కవులు తమ కవితల ద్వారా వృత్తి కులాల గొప్పదనాన్ని సమాజానికి చాటుతున్నారు. పసునూరి రవీందర్, బెల్లి యాదయ్య, నుణావత్ కార్తీక్ (రమేష్ కార్తీక్) వంటి ఆధునిక కవులు కుల ఆత్మగౌరవాన్ని తెలుగు సాహిత్యంలో బలంగా వినిపిస్తున్నారు.**

హేతువాదం దేవుడే లేడని చెబుతుంది. వివిధ మతాలు దేవుడు ఒక్కడేనని చెబుతాయి. మత దురహంకారం మా మతమే గొప్పదని వాదిస్తుంది. దీనినే చరిత్రగా మలిచే ప్రయత్నం జరిగింది. ఉత్పత్తి కులాల మత సంప్రదాయం భిన్నంగా ఉండడాన్ని చరిత్ర పట్టించుకోలేదు. లేని దానిని ఉన్నట్టుగా, కనిపించని వినిపించని ఏదో శక్తి మనల్ని నడిపించినట్టుగా సామాన్య ప్రజలను నడిపిస్తుంది. అదే విశ్వాసం. ఈ విశ్వాసాలకు ఉత్పత్తి కులాలు దగ్గరగా ప్రయాణిస్తూ ఉంటాయి. ఇదే చరిత్రగా మిగిలింది.

శీలం భద్రయ్య లాంటి కవులు కొత్త కొత్త పోలికలతో బహుజన కులాల చరిత్రనులో భాగం కాని అక్షరీకరించని ప్రజల సజీవ బతుకు చిత్రాన్ని కవిత్వంలో ఆవిష్కరిస్తున్నారు.

"కల్లు మా కుల దేవత
మండువా మా భరతమాత
తాటిచెట్టు మా జాతి పతాక
సర్వాయి మా జాతి పిత" (ముస్తాదు కవిత్వం, 2025: 12/3)




భారతీయ సాహిత్య అవలోకనంలో ఉత్పత్తి కులాల తత్త్వాన్నిస్పృశిస్తూ కులవృత్తి ప్రత్యేకతను శీలం భద్రయ్య ఈ కవితలో చాటి చెప్పాడు. "కల్లు మా కుల దేవత" అన్నాడు. సప్త సముద్రాలను ఈదగలిగినా తాటిచెట్టు మీద నుండి కల్లు తీయడం కష్టమైన పని. కల్లు అనేది ప్రపంచ చరిత్రలో దివ్యఔషధం. శ్రామిక స్వేదానికి చిరునామా. వేద పురాణ కాలాల్లో దేవదేవతలు సేవించిన సురాపానం. ఇప్పటికీ మానవుని జీవన ప్రగతిలో భాగం. శారీరక భావ్యంతర బాధలకు ఇది ఒక ఔషధంగా ఉపయోగిస్తున్నారు. కల్లు అనే పదార్థాన్ని ఒక కుల దేవతగా వర్ణించడం వెనుక కవి స్వచ్ఛమైన దేశీ తాత్విక ఆలోచన దాగిఉన్నది. గౌడ కులస్థులు కల్లును నేటికి జీవనాధారంగా కలిగి ఉన్నారు. ఈ వృత్తిలో చాలీచాలని ఆదాయంతో పల్లె ప్రజలందరినీ ఆత్మ బంధువులుగా, సోదర భావంతో కుల, మత, వర్గ బేధం లేకుండా ఉన్నదాన్ని అందరికీ సమానంగా పంచే తత్వాన్ని కలిగిన ఎల్లమ్మ వారసులు. గౌడుల కులదైవం ఎల్లమ్మ. అయినా కవి కల్లును కులదైవంగా ఈ కవితలో చెప్పాడు. దైవాన్ని ఒప్పుకున్నాడా? దైవత్వ భావనను ధిక్కరించాడా అనే చర్చను పక్కకు పెడితే ఇది ఒక అభ్యుదయ భావన. నూటముప్పై కోట్ల దేవిదేవతలున్న ఈ సమాజంలో చెమటోడ్చిన శ్రమ ఫలితాన్ని ఒక దేవతగా వర్ణించడం ఆధునిక లక్షణం. ఇది సాహిత్యంలో కొత్త ప్రయోగం. ప్రాచీనమైనది నవీనమైనది మాత్రమే కాదు. గౌడుల ఆత్మగౌరవానికి వారసత్వ ప్రతీక అని చెప్పకనే చెప్పాడు. ఇది కదా యధార్థ రుజువు. పూర్వపుగాథకు ప్రత్యామ్నాయ పద ప్రయోగం చేయడం ఇందులో కనిపిస్తుంది. కులవృత్తి నెరిగి సత్యశోధనతో కవిత్వాన్ని రాసిన శీలం భద్రయ్య "కల్లు మా కుల దేవత" అని కవిత్వంలో ప్రకటించాడు.

"మండువా మా భరతమాత" అనడంలో దేశీయ జాతీయవాదం కనిపిస్తుంది. గురజాడ అప్పారావు "దేశమంటే మట్టి కాదు. దేశమంటే మనుషులు" అన్నాడు. ఈ కవి మండువాను దేశంగా, మండువా మనుషులను తన జాతిగా ప్రకటించాడు. మండువాను చేరుకున్న ప్రజలంతా ఉత్పత్తికులాల వారే. అలసి సొలసిన వివిధ వృత్తుల శరీరాలకు శ్రమను మరిపించే మండువా కూడా దేశంలాంటి సార్వభౌమత్వం కలిగినదే అని కవి భావం. ఇందులో ఏకీకృత భావన కనబడుతుంది. తెలంగాణలో మండువా అంటే కల్లును విక్రయించే చోటు. అంతేకాదు పల్లె ప్రజలందరూ అక్కడ కలుసుకొని వారి శ్రమను మరిచిపోయే చోటుమాత్రమే కాదు, మనిషి మనుగడలోని బాధను, సుఖ దుఃఖాలను బేరీజు వేసుకునే తక్కెడ మండువా. సమాజంలో సమానత్వాన్ని పాటించే స్థలం ఏదైనా ఉంది అంటే బహుశా మండువానే కావచ్చు. ఇక్కడ అందరూ సమానమే. సబ్బండ వర్గాలను కలిపేది మండువా. మట్టి మనుషుల స్వచ్ఛమైన దేశభక్తిని ఈ చిన్న కవితలో పొందుపరిచారు. భరతమాత దేశంలోని ప్రజలందరికీ తల్లి ఎలాగో మండువా సబ్బండవర్గాలకు అలాగేననే గొప్ప భావన ఇందులో ఉంది. తల్లి పిల్లలనందరినీ సమానంగా చూస్తుంది. కల్లు మండువా కూడా కుల, మత, వర్గ, లింగ ధనిక, పేద వంటి వ్యత్యాసాలను చూడదు. భరతమాత లాంటి ప్రేమ మూర్తి మండువా అని కవి ఉద్దేశ్యం.

ఈ కవితలో "తాటిచెట్టు మా జాతి పతాక" అంటాడు. పతాకం సాధారణంగా ఆకాశంలో రెపరెపలాడుతుంది. "నేను పిడికెడు మట్టే కావొచ్చు. కానీ గొంతు ఎత్తితే ఒక దేశపు జెండాకున్న పోగారుంది నాకు" అని గుంటూరు శేషేంద్రశర్మ అంటాడు. జెండాలో పొగరు ఉండదు. జాతి ప్రజల ఆత్మగౌరవం ఉంటుంది. ఆ ఆత్మగౌరవాన్ని గౌడ జాతి జెండాగా తాటిచెట్టును శీలం భద్రయ్య ప్రకటించుకున్నాడు. ఈ కవితలోని పాదాలు ప్రతి గౌడ బిడ్డ గుండెల మీద రాసుకోవాల్సిన శిలాక్షరాలు. ఒక జాతి చరిత్ర, వారసత్వం, జ్ఞాన సంపద అనేవి ఆ జాతికి ఆత్మగౌరవం. పూర్వం మానవ ప్రగతిని తాటి పత్రాల్లోనే భద్రపరిచారు. ఆ విధంగా చూస్తే తాటిచెట్టు జాతిపతాకం అని కవి చెప్పడంలో గొప్ప తాత్వికత దాగిఉంది.

ప్రపంచంలో ప్రతిజాతికి ఒక ధీరోదత్త నాయకుడు ఉంటాడు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని దార్శనికతతో ప్రజలను నడిపించే నాయకుడే ఆ జాతికి చిరకాలం స్మరించుకోదగిన వారుగా నిలబడిపోతారు. దక్కన్ ప్రాంతంలో బహుజన తాత్వికతను మొదటగా అర్థం చేసుకొని స్వయం పాలనాధికారాన్ని, ఆత్మగౌరవం ప్రాధాన్యతను గుర్తించి, తెలిపినటువంటి వారిలో ప్రథములు సర్వాయి పాపన్న. ఈయన పరిపాలన అనుభవం ఉన్న ఆధునిక మొదటి తరం ప్రజాస్వామ్య పాలకుడు. బహుజన సామ్రాజ్యాన్ని ఏకీకృతం చేసిన నాయకుడు. కాబట్టి కవి ఈయనను "సర్వాయి మా జాతి పిత" అన్నాడు. యుద్ధం చేసి రాజ్యాన్ని స్వాధీనపరచుకోవడం, ప్రజాస్వామ్యపాలనకు పునాదివేయడం ద్వారా బహుజన రాజ్యాధికారానికి సర్వాయి స్ఫూర్తిని బహుజనులు తెలుసుకోవడానికే "సర్వాయి మా జాతి పిత" అని కవి సగర్వంగా నినదించాడు.

శీలం భద్రయ్య ఇలా నాలుగు పాదాలలో గ్రామీణుల భాషను "కల్లు, మండువా, తాటిచెట్టు, సర్వాయి" పదాలతో గౌడ్ల జీవన విధానాన్ని, ఆత్మగౌరవాన్ని అభివర్ణించాడు. వృత్తిలో దైవత్వాన్ని, మండువాలో సమైక్యతను, తాటిచెట్టులో సార్వభౌమత్వాన్ని, చరిత్ర, వారసత్వాన్ని, సర్వాయిలో బహుజన పాలనాధికారాన్ని పొందుపరిచాడు. ఈ కవిత్వం ద్వారా బహుజన కవులలో శీలం భద్రయ్య తన స్థానాన్ని పదిలపరుచుకున్నాడు. తెలుగులో తొలి గౌడ సాహిత్యం "ముస్తాదు" ఇంత బలంగా రావడం ఇప్పటికి కాలప్రభావమైనా తరువాత కవులు దీనిని కొనసాగించే అవకాశం ఉంది. చరిత్రకెక్కని చరితార్థులు ఈనాటి ఉత్పత్తి కులాలేనని "ముస్తాదు" కవిత్వం చాటింది. ఇది సబ్బండ జాతుల చరితను కవిత్వీకరించడానికి బాటలు వేసిందని చెప్పవచ్చు.


**డా. జాగర్ల మహేందర్**
ఉస్మానియావిశ్వవిద్యాలయం
మొబైల్: 8008252967

# కాళేశ్వరం కమిషన్ ముందుకు గులాబీ బాస్

**మొదటిపేజీ తరువాయి**

ఈ కమిషన్, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ వైఫల్యాలు, ఆర్థిక అక్రమాలపై దర్యాప్తు చేస్తోంది. ఇప్పటివరకు 100 మందికి పైగా అధికారులు, నిపుణులను విచారించిన కమిషన్, 400 పేజీల నివేదికను సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో మే 21న మాజీ సీఎం కేసీఆర్‌కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 5, 2025న విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. మాజీ మంత్రులు హరీశ్ రావు (జూన్ 6), ఈటల రాజేందర్ (జూన్ 9) లకు కూడా నోటీసులు అందాయి. అయితే ఈ విచారణకు కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే స్వయంగా హాజరవుతారా లేదా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతారా అనేది తెలియాల్సి ఉంది. అయితే ఈ విచారణలో.. కేసీఆర్ సూచనల మేరకే బ్యారేజీల స్థల ఎంపిక, డిజైన్ మార్పులు జరిగాయని, ఈ నిర్ణయాల వల్లే ప్రాజెక్ట్ వైఫల్యం, రూ.1.2 లక్షల కోట్ల ఖర్చు జరిగిందని అధికారులు కమిషన్ ముందు వెల్లడించారు. ఇటీవలే కమిషన్ గడువు జులై 31 వరకు పొడిగించబడింది. కేసీఆర్ హాజరైతే, ఆయన వివరణ తీసుకుని తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉంది. లేకపోతే ఏకపక్ష నివేదికపై కేసీఆర్ కోర్టుకు వెళ్లవచ్చనే చర్చ కూడా జోరుగా జరుగుతోంది.

## ఫలించిన ఆ హెడ్మాస్టర్ నిరసన

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** సికింద్రాబాద్‌లోని మెట్టుగూడ డివిజన్ చిలకలగూడ దూద్‌బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బాట దొరికింది. సోమవారం జీహెచ్ఎంసీజోనల్ కార్యాలయం ఎదుట ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ రెడ్డి ధర్నా చేసిన విషయం తెలిసిందే. 'మా బడికి బాట వేయండి సీఎం గారు' అని నినదిస్తూ ధర్నా చేశారు. ఈ వార్త మీడియాలో ప్రసారం అవ్వడంతో హైడ్రా రంగంలోకి దిగింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో ఇన్‌స్పెక్టర్ ఆదిత్య క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆ పాఠశాలకు వెళ్లే మార్గంలో అక్కడి నివాసితులు అడ్డంగా నిర్మించిన ప్రహరీని తొలగించారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది కూడా ఉండి అడ్డు గోడ తొలగింపు పనులను పర్యవేక్షించారు. ప్రహరీ తొలగించిన చోట వెంటనే గేటు ఏర్పాటు చేస్తామని జోనల్ కమిషనర్ రవి కిరణ్ చెప్పారు. ఇన్నాళ్లు బడికి వెళ్లే దారిలో గోడ అడ్డుగా ఉండటంతో సుమారు 100 మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని హెడ్మాస్టర్ ఆవేదన చెందారు.

## ప్రభుత్వ బడులు బలోపేతం కావాలి



**విశ్వంభర, హైదరాబాద్:** విద్య ఒక హక్కు అని, ప్రభుత్వ బడులు బలోపేతం కావాలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ కొదండరాం అన్నారు. విద్య ఒక అమ్మకం సరుకు కాదని ప్రైవేటీకరణ వల్ల విద్యా వ్యవస్థ కుప్పకూలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్సన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా కొదండరాం మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు పడిపోవడం అని అన్నారు. ఉన్నత విద్యను గందరగోళంలోకి నెట్టారని నిధులు కూడా సక్రమంగా లేవని అన్నారు. కాంట్రాక్టు, పార్ట్ టైమ్ టీచర్లతో నడిపిస్తున్నారని విమర్శించారు. విద్యను సామాజికంగా అవసరంగా చూడాలని ఇది ప్రభుత్వ బాధ్యత కూడా అని అన్నారు. ఈ ప్రభుత్వంలో విద్యా కమీషను ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేస్తుంది అని చెప్పారు. ఇక్కడ చర్చించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని చెప్పారు. అందరికి విద్య అనే నినాదాన్ని శాఫల్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. టీచర్స్ సంఘం ప్రతినిధి వై. అశోక్ కుమార్ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మారిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం కనీసం ఇద్దరు టీచర్లు ఉండాలని కానీ రాష్ట్రంలోని అనేక స్కూల్లో ఏకోపాధ్యాయుడు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ లోపల ఉన్న ఖాళీ ప్రదేశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి తరగతి గదికి ఒక టీచర్ ఉండడంతోపాటు ప్రభుత్వ ఉపాధ్యాయులను పాఠశాలలకే పరిమితం చేయాలని కోరారు. టిపిజేఏసీ కో కన్వీనర్లు కన్నెగంటి రవి, మైన శ్రీనివాసుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, ఎంవిఎఫ్ కన్వీనర్ ఆర్.వెంకట్రెడ్డి, ఉపాధ్యాయ నాయకులు రవిచంద్ర, పర్వతరెడ్డి, ప్రభాకర్, సాదిక్ అలీ, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలి

**విశ్వంభర, ఢిల్లీ:** దేశ ప్రజలు విదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. హోలీ, దీపావళి, వినాయక చవితి వంటి పర్వదినాల్లో దిగుమతి వస్తువులపై ఆధారపడటాన్ని ప్రతిఒక్కరూ తగ్గించుకోవాలన్నారు. గుజరాత్‌లోని ఓ కార్యక్రమంలో ప్రసంగించిన ప్రధాని.. భారత మార్కెట్లను పెద్ద ఎత్తున ముంచెత్తుతున్న చైనా ఉత్పత్తులకు చెక్ పెట్టేలా పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. వినాయకుడి విగ్రహాలను సైతం విదేశాల నుంచే తెచ్చుకుంటున్నామన్న ఆయన.. లాభాల మాట అటుంచి విదేశీ వస్తువుల్ని విక్రయించబోమని గ్రామస్థాయిలోనూ వ్యాపారులు ప్రతినబూనేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. 'దురదృష్టవశాత్తు గణేశ్ విగ్రహాలను సైతం విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. చిన్నగా కళ్లు ఉన్న వినాయకుడి విగ్రహాలు, సరిగ్గా కళ్లు తెరవని రీతిలో ఉన్నవి కూడా వాటిలో ఉంటున్నాయి. అంతేకాదు చివరకు హోలీ రంగులను సైతం విదేశాల్లో తయారీ చేస్తున్నవే వినియోగిస్తున్నాం. అలంకరణ దీపాలు, బాణసంచా, బొమ్మలు, మతపరమైన విగ్రహాలు తరచూ చైనా నుంచి తక్కువ ధరలకు దిగుమతి చేసుకుంటున్నాం. కొన్నేళ్లుగా పండుగ విక్రయాల్లో విదేశీ వస్తువులదే ఆధిపత్యం ఉంటోంది. ఇది స్థానిక కళాకారులు, తయారీదారులపై ప్రభావం చూపిస్తోంది'' అని అన్నారు. చైనా మన మార్కెట్లోకి చౌకగా వస్తువులను దిగుమతి చేస్తుందనే వాదనల నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు కీలక ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రజల నిత్య జీవితంలో దిగుమతి వస్తువుల వాడకంపై ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రధాని సూచించారు. 'మీరు ఇంటికి వెళ్లి 24గంటల వ్యవధిలో మీరు ఎన్ని విదేశీ ఉత్పత్తులను ఉపయోగిస్తారో జాబితా తయారు చేయండి.. మీరు అనుకోని రీతిలో హెయిర్ పిన్ నుంచి దువ్వెన వరకు అన్నీ విదేశీ తయారీ వస్తువులే కనిపిస్తాయి' అన్నారు. మన దేశాన్ని స్వయం సమృద్ధి సాధించేలా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

## ఏపీకి ఒకరు, తెలంగాణకు ముగ్గురు జడ్జిల బదిలీ

**ఢిల్లీ:** 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ సుమలత తెలంగాణ హైకోర్టుకు, కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు, పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం పేర్కొంది.

# రాజకీయాల్లో టీడీపీ ట్రెండ్ సెట్టర్




**మొదటిపేజీ తరువాయి**

కక్షసాధింపులుగా గత ప్రభుత్వం మార్చేసింది. వైసీపీ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. దీన్ని ప్రశ్నించిన టీడీపీ కార్యకర్తలు, నాయకుల ప్రాణాలు తీశారు. వేటాడారు, వెంటాడారు.. అక్రమ కేసులు పెట్టారు. కానీ ఎత్తిన జెండా దించకుండా పోరాటం చేసిన మిమ్మల్ని అభినందిస్తున్నా. మన పసుపు సింహం, కార్యకర్త చంద్రయ్యను పీక కోస్తుంటే కూడా జై తెలుగుదేశం అని ప్రాణం వదిలాడు. ఆయనే మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే పార్టీని నడిపిస్తుంది'' అని చంద్రబాబు అన్నారు.

**రాజకీయాల్లో విలువలు తెచ్చిన ఏకైక పార్టీ..**

''ప్రతిపక్షంలో ఉండగా అవినీతి వ్యతిరేక పోరాటం చేశాం. అధికారంలో ఉంటే అవినీతి రహిత పాలన అందించాం. ప్రజల ఆస్తులు, హక్కులకు రక్షణ కల్పించాం. పాజిటివ్ పాలిటిక్స్‌తో రాజకీయాల్లో విలువలు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం. తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీలో చూసినా.. తెదేపా వర్సిటీలో చదివిన విద్యార్థులే. మన పార్టీ చరిత్ర చింపేస్తే చిరిగేది కాదు.. చెరిపేస్తే చెరిగేది కాదు. పార్టీ విధానాలు, ఆలోచనలు దేశంలోనే ప్రత్యేకంగా నిలిచాయి'' అని చంద్రబాబు అన్నారు.

**టీడీపీ అంటే ఒక బ్రాండ్..**

''కూటమిగా మూడు పార్టీలు కలిసి నడవాలి.. కలిసి గెలవాలి. సంక్షేమం, సంస్కరణలు, అభివృద్ధి.. ప్రతిదానికి టీడీపీనే ట్రెండ్ సెట్టర్. నిరుద్యోగులను ఐటీ ఉద్యోగులుగా మార్చి సత్తా చాటాం. బడుగు, బలహీన వర్గాలకు అధికారం చూపిన తొలి పార్టీ తెలుగు దేశం. అడిగే పరిస్థితి నుంచి శాసించే స్థాయికి బీసీలను తెదేపా తెచ్చింది. టీడీపీ అంటే ఒక బ్రాండ్.. నీతి, నిజాయతీతో రాజకీయాలు చేస్తాం''

''ఏడాదిలో మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ ఇస్తాం. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలుపుకొని మూడు విడతల్లో రూ.20 వేలు ఇస్తాం. ఈ ఏడాది కేంద్రం తొలి విడత ఎప్పుడు ఇస్తే.. అప్పుడు రాష్ట్రం వాటా ఇస్తాం. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. రాష్ట్రంలో 5 రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ప్రారంభిస్తున్నాం'' అని చంద్రబాబు తెలిపారు.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం



**మొదటిపేజీ తరువాయి**

తం చేయాలని కుట్రలు పన్నుతోందని వాటిని అడ్డుకుంటామన్నారు. సంస్థలో 40 వేల మందికి-పైగా కార్మికులు పని చేస్తుంటే వారిలో సగానికిపైగా యువకులే ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా 11 ఏరియాలకు సింగరేణి జాగృతి కో ఆర్డినేటర్లను నియమిస్తున్నామని కవిత ప్రకటించారు.

సింగరేణి స్కూళ్లను పునరుద్ధరించి సీబీఎస్ఈ సిలబస్ లో విద్యాబోధన చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ హాస్పిటళ్లలో ఉచిత వైద్యం అందజేయాలన్నారు. కార్మిక కాలనీల్లో మెరుగైన వసతులు కల్పించాలని, తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1970లో నిర్మించిన క్వార్టర్స్ కూలిపోయే దశలో ఉన్నాయని, అన్ని రీజియన్లలో కార్మికుల కోసం కొత్త క్వార్టర్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్టుల్లో ఎస్ డీ ఎల్ వెహికిల్స్ ను సింగరేణి కార్మికులతోనే నడిపించాల్సి ఉండగా ఆ మిషన్లను ప్రైవేటు వాళ్ల తో నడిపిస్తున్నారని, ఇది ఓపెన్ కాస్టుల నుంచి కార్మికులను తొలగించే కుట్ర అన్నారు. వెంటనే ప్రైవేట్ వ్యక్తులతో పని చేయించడం ఆపివేయాలన్నారు. సింగరేణి సంస్థ ద్వారా సమకూరుతున్న డీఎంఎఫ్ టీ నిధులను కార్మికులకు మెరుగైన వసతులు కల్పించడానికి వినియోగించుకుండా సీఎం, డిప్యూటీ సీఎంల నియోజకవర్గాలు కొడంగల్, మధిరకు తరలించుకుపోతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. జైపూర్ పవర్ ప్లాంట్ సెకండ్ ఫేజ్ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.5 వేల కోట్లతో ప్రతిపాదిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాదిలోపే రూ.9 వేల కోట్లకు పెంచిందని అంటే సంస్థను తమ అవినీతితో ఈ ప్రభుత్వం ఏ స్థాయిలో దెబ్బతీయాలని చూస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఎక్స్ ప్లోజివ్స్ టెండర్లలోనూ భారీ అక్రమాలకు పాల్పడ్డారని, ఏకంగా టెండర్ ను మూడు రెట్లు పెంచారని తెలిపారు. 130 ఏళ్ల సింగరేణి చరిత్రలోనే ఇంతటి అవినీతిని ఎప్పుడూ చూడలేదన్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని సంస్థను ముంచేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకొని తీరుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతామన్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగ నియామకాలు జీఎం స్థాయిలో చేస్తారని.. సీఎం తన పబ్లిసిటీ స్టంట్ కోసం ఉద్యోగులను ఇబ్బంది పెడుతూ హైదరాబాద్ కు పిలిపించి అపాయింట్ మెంట్లు ఇస్తున్నారని మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికి ఉద్యోగ అవకాశం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి తరుపున సింగరేణి జాగృతి ఉద్యమిస్తుందన్నారు. రాజకీయ పార్టీలకు సింగరేణి అంటే తమ ప్రయోజనాలు మాత్రమేనని.. కార్మికులకు ఆ సంస్థే జీవితమని అన్నారు. వారందరి తరుపున తాము పని చేస్తామన్నారు. కార్మికుల కోసం తాను స్వయంగా బొగ్గు గనులు, ఓపెన్ కాస్టుల వరకు వచ్చి కూర్చొంటానని హామీ ఇచ్చారు. ఓపెన్ కాస్టుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. సింగరేణి జాగృతికి అనుబంధంగా మహిళల విభాగం కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

**జాగృతి ఏరియా కో ఆర్డినేటర్ల నియామకం**

1) బెల్లంపల్లి – కిరణ్ ఓరం
2) శ్రీరాంపూర్ – కుర్మ వికాస్
3) మందమర్రి – ఎస్. భువన్
4) రామగుండం1 – బొగ్గుల సాయికృష్ణ
5) రామగుండం 2 – కె. రత్నాకర్ రెడ్డి
6) రామగుండం 3 – దాసరి మల్లేశ్
7) భూపాలపల్లి – నరేశ్ నేత
8) మణుగూరు – అజ్మీరా అశోక్ కుమార్
9) కొత్తగూడెం – వన్నంరెడ్డి వీర నాగేంద్ర సాగర్
10) కార్పొరేట్ – వసికర్ల కిరణ్ కుమార్
11) ఎస్ టీపీపీ పవర్ ప్లాంట్ – కె. రామ్మోహన్ చారి

# భూభారతి పేద రైతులకు చుట్టం




**మొదటిపేజీ తరువాయి**

ఈనెల 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలి. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను జూన్ 1కి అందించాలి''అని సీఎం దిశానిర్దేశం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని.. ఇప్పటివరకు రూ.12184 కోట్లు ధాన్యం కొనుగోళ్ల సొమ్మురైతులకు చెల్లించామని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోళ్ల వివరాలను వెల్లడించాలని చెప్పారు. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉందన్నారు. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని, నకిలీ విత్తనాల విక్రేతలపై అవసరమైతే పీడీ యాక్ట్‌పెట్టాలని సీఎం సూచించారు.జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.



# పద్మశ్రీ అందుకున్న మందకృష్ణ మాదిగ

**మొదటిపేజీ తరువాయి**

కార్యకర్త, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరించారు.శోభన.. మలయాళ సినిమా నటి, భరతనాట్య నృత్యకారిణిగా 40 ఏళ్లకు పైగా సినిమా, నృత్య రంగాల్లో చేసిన కృషికి గాను పద్మభూషణ్ అందుకున్నారు. ఆమె 80కి పైగా సినిమాల్లో నటించి.. రెండు జాతీయ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు గెలుచుకున్నారు. మందకృష్ణ మాదిగ.. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడిగా, దళితుల హక్కుల కోసం, మాదిగ సామాజిక వర్గం ఉద్యమానికి చేసిన కృషికి పద్మశ్రీ అవార్డు పొందారు.2025 పద్మ అవార్డుల్లో మొత్తం 139 మందికి అవార్డులు అందించారు. అందులో 7 మందికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 25, 2025న ఈ అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## తెలంగాణలో వన మహోత్సవం..

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్నివన మహోత్సవం పేరిట చేపడుతోంది. అయితే, ఈ ఏడాది అందుకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించేందుకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖమంగళవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో సమావేశం సంబంధిత అధికారులతో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఎంఏ యూడీ సెక్రటరీ టీకే శ్రీదేవి, ప్రియాంక వర్గీస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో జూన్ మొదటి వారంలో మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్ళాలని అధికారులు సిద్ధం చేసిన పీపీటీని మంత్రికి నివేదించారు.

## పొటాష్ మైనింగ్ వైపు భారత్ అడుగులు..

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** క్లిష్టమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల ఐదో విడత వేలం జనవరి 28న మొదలు కాగా.. తాజాగా అది విజయవంతంగా ముగిసింది. వేలానికి ఉంచిన 15 బ్లాకులలో 10 బ్లాకుల వేలం విజయవంతంగా ముగిసింది. ఈ 10 బ్లాకులలో గ్రాఫైట్, ఫాస్ఫరైట్, ఫాస్ఫేట్, అరుదైన భూమి మూలకాలు, వనాడియం వంటి కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాలు ఉన్నాయి. మొదటిసారిగా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో విస్తరించి ఉన్న పొటాష్, హాలైట్ ఉన్నాయి. దీనితో, కేంద్ర ప్రభుత్వం వేలం వేసిన మొత్తం బ్లాకుల సంఖ్య 34కి చేరుకుంది.ట్రాచే వి కింద ఒక కీలకమైన మైలురాయిను భారత ప్రభుత్వం విజయవంతంగా అధిగమించింది. తొలిసారిగా పొటాష్ బ్లాక్ వేలం నిర్వహించింది. ఇది దేశీయ పొటాష్ వనరులను అన్‌లాక్ చేయడంలో ఒక ప్రధాన అడుగుగా నిలుస్తుంది. ఈ చర్య దేశంలో పొటాష్ మైనింగ్‌ను ఉత్ప్రేరకపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, వ్యవసాయ రంగానికి మద్దతును బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ మైలురాయి రాజస్థాన్ రాష్ట్రంలో కీలకమైన, వ్యూహాత్మక ఖనిజ బ్లాక్ యొక్క మొట్టమొదటి విజయవంతమైన వేలాన్ని కూడా సూచిస్తుంది.

ఇప్పటివరకు వేలానికి ఉంచిన 55 కీలక ఖనిజ బ్లాకులలో 5 విడతలుగా మొత్తం 34 బ్లాకులను విజయవంతంగా వేలం వేశారు. దేశంలో కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి గనుల మంత్రిత్వ శాఖ అనుసరించిన వ్యూహంలో కీలక ఖనిజ బ్లాకులను క్రమం తప్పకుండా వేలం వేయడం ఒక ముఖ్యమైన అంశం. దేశంలో కీలకమైన ఖనిజాల అన్వేషణపై కూడా గనుల మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. దేశంలో కీలకమైన ఖనిజ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి కోసం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌ను ప్రారంభించింది. కీలక ఖనిజాలలో స్వయం సమృద్ధిని పెంపొందించడానికి వేలంపాటలలో పరిశ్రమ వాటాదారుల విలువైన భాగస్వామ్యం, ఇతర చొరవలను మంత్రిత్వ శాఖ గుర్తించింది. కాగా, ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ ఖనిజాల అన్వేషణ అంశంపై విజయవంతంగా అడుగులు వేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు.

## సుక్మా జిల్లాలో 18 మంది మావోయిస్టుల లొంగుబాటు

**విశ్వంభర, చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ(పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) బెటాలియన్‌లో చురుకుగా ఉన్న నలుగురితో సహా 18 మంది లొంగిపోయారు. వారిలో 10 మందిపై గతంలో మొత్తం రూ.38 లక్షల రివార్డు ప్రకటించారు. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు వీరు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న నక్సల్ రహిత గ్రామ పంచాయతీ పథకం కింద సాధించిన విజయంగా దీన్ని ఎస్పీ పేర్కొన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో పెద్దఎత్తున మావోయిస్టులను భద్రతాదళాలు మట్టుబెట్టాయి. ఈ నేపథ్యంలో వీరు లొంగిపోయినట్లు తెలుస్తోంది.

### చేనేత కార్మికులను చైతన్యపరిచి సంఘటితం చేసి

# పోరాటాలకు సన్నద్ధం చేయాలి

- కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెంకట్రాములు




**విశ్వంభర, హైదరాబాద్ :** సంక్షోభంలోయున్నచేనేత పరిశ్రమ రక్షించుకోవడానికి కార్మికుల సమస్యల పరిష్కారానికి నేతన్నలందరినీ సంఘటిత పరిచి సమైక్య పోరాటాలకు సమాయత్తం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని రాజ బహదూర్ గౌర్ హాలులో జరిగిన చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశానికి చేపూరి ధనుంజయ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ 11 ఏండ్ల మోడీ పాలనలో నేతన్నల బ్రతుకులు పెనం మీద నుండి పొయ్యి మీద పడ్డచందంగా తయారైనదన్నారు. చేనేత ఎడలఏమాత్రం చిత్తశుద్ధియున్న జిఎస్టీని తక్షణమే రద్దు చేయాలన్నారు. నేటికీ ప్రత్యక్షంగా పరోక్షంగా కొట్లాదిమంది చేనేతపై ఆధారపడి జీవిస్తున్నారని, తగినవిధంగా నిదులుకేటాయించి కార్మికులకు పని కల్పించి గిట్టుబాటుకూలీలభించేలాచర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ ఎన్నికలముందు చేసిన వాగ్దానాలను ప్రభుత్వం తక్షణమే అమలుపరచాలని సహకార రుణాల మాఫీ ,ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు వెంటనే ఎన్నికలు జరపాలన్నారు. జల్ది రాములు, కోట రాజయ్య, పెండెం సర్వేశం , లింగబత్తిని రామకృష్ణ, ఎస్. సత్తయ్య, ఎం. కృష్ణమూర్తి ,సిహెచ్ .వెంకటేశ్వర్లు ,కె. సంపత్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడుగా పెండెం సర్వేశం

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట కు చెందిన పెండెం సర్వేశం ను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## శాస్త్రోకంగా సాయిబాబా అష్టాదశమ వార్షికోత్సవాలు

**విశ్వంభర, చింతపల్లి :** చింతపల్లి షిరిడి సాయిబాబా ఆలయ 18వ (అష్టాదశమ) వార్షికోత్సవాలలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున నుండే బాబా ఆలయంలో మంగళ వాయిద్య సంఘోషణ, గణపతి ప్రార్థన, గోపూజ, భూతబలి యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన ప్రాశనం, విగ్రహ మార్జనలు, ఋత్విక్ వరుణ దీక్షాకంకణధారణ, అఖండ దీపారాధన లాంటి కార్యక్రమాలు ముక్కామల పీఠాధిపతులు శ్రీధర స్వామీజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయిబాబాను దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు విచ్చేసి కోరిన కోరికలు తీర్చే చింతపల్లి సాయినాధుని వద్ద పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోశాల ఇంచార్జ్ కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, ఆలయ పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని నెహ్రూ వర్ధంతి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ 61వ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతదేశ మొదటి ప్రధానిగా ఎన్నో సేవలు చేసినారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, గోదాసు సుగ్రీవులు, మొహమ్మద్ నాసర్, నాగులంచ సత్యనారాయణ రావు, మొహమ్మద్ జానీ, కొత్తపెల్లి అబ్రహం కుమార్, గొలుసుల ప్రసాద్, నోముల ప్రవీణ్ కుమార్, యశ్వంత్, మచ్చగిరి, మొహమ్మద్ దస్తగిరి, పరుశురాములు, వెంకట్ రెడ్డి, మల్లయ్య, రాజేష్, యాదగిరి, నరసింహ, మొహమ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జి.వీరారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, తుమ్మలగూడెం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేందాన్ని సందర్శించినారు. వారి వెంట మండల తహసిల్దార్, రెవిన్ ఇన్స్పెక్టర్లు, ఐకెపి ఎపిఎం ప్రసాదు, సీసీలు, సెంటర్ ఇన్చార్జిలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెంటరు వారిని సెంటర్లో ఉన్న ధాన్యాన్ని త్వరితంగా మిల్లులకు పంపించవలసిందిగా తెలిపారు. నిర్ణీత 17 శాతం వచ్చేటట్లుగా ధాన్యాన్ని ఆరబెట్టి మరియు శుభ్రం చేసి సెంటర్ కు అందజేయవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేసినారు. ఇప్పుడు ముందస్తుగా వర్షాలు వస్తున్నందున సత్వరమే ధాన్యాన్ని మిల్లులకు తరలించవలసినదిగా ఆదేశించారు.

## కోతులతో ప్రజలకు పరేషాన్



**విశ్వంభర, ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్ పలు వార్డుల్లో కోతుల సమస్య అధికంగా ఉందని వాటి వలన ప్రజలు, చిన్నపిల్లలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డికి ఎదులాబాద్ బిజెపి గ్రామ శాఖ తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వేణుగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాచకట్ల శ్రీశైలం, ఎర్రోళ్ల కుమారస్వామి, కొమ్మిరిశెట్టి శ్రావణ్, గాయర్ రాజేష్, పూస వెంకటేష్, అలివాద సాయికిరణ్, సుంకరి బాలు, గ్యార చిరంజీవి, తోటకూరి శ్రీను యాదవ్, రాచకట్ల హరికృష్ణ, కటికనూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుండేటిని పరామర్శించిన యునైటెడ్ కార్పొరేషన్



**విశ్వంభర, హనుమకొండ :** వరంగల్ జిల్లా కాశిబుగ్గలోని యునైటెడ్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు గుండేటి నరేందర్ కుమార్ ఇంటి వద్ద కలిసి ఈ మధ్యకాలంలో జరిగిన సంఘటనపై అభిప్రాయం తెలుసుకొని ఐక్యతగా ఏదైనా సాధించవచ్చు అని భవిష్యత్ కార్యాచంలో మేము కూడా ముందుంటామని బాధ్యతతో సమాజ సేవలో జవాబుదారీగా ఉంటామని ఎన్నటికైనా న్యాయమే గెలుస్తుందని అదే మన ఐక్యత అని యునైటెడ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బయ్య స్వామి, గౌరవ సలహాదారుడు ధూపం సంపత్, కోశాధికారి రామ రమేష్, ఉపాధ్యక్షులు వంగరి ప్రకాష్, గజ్జలరామ్ కిషన్, కార్యవర్గ సభ్యులు వెలిశాల బాబు, వంగరి ప్రకాష్,లకుం భాస్కర్, శ్రీరంగం లక్ష్మణ్, అరికాల రాజు, గుర్రపు సత్యనారాయణ, దాసరి ప్రకాష్, సిలువేరు థామస్, తుమ్మ వేణుబాబు, వాన్ కార్ మహేందర్, భీమనాదుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుంచి నా భూమిని కాపాడండి..



**విశ్వంభర, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ కడిపికొండ గ్రామ శివారు లోని సర్వేనెంబర్ 363,364 సర్వే నెంబర్లు కలిగిన రెండు ఎకరాల భూమిని గత బిఅరెస్ ప్రభుత్వ హయాంలోని పాలకుల సహకారంతో, ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది అక్రమాలతో తన ప్రమేయం లేకుండా ధరణి పోర్టల్ ద్వారా కబ్జా చేశారని బాధితుడు బొల్ల శివ శంకర్ మీడియా సమావేశంలో తెలిపారు. అట్టి భూమికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ నా దగ్గర ఉన్నాయన్నారు. కావున హనుమకొండ జిల్లా కలెక్టర్, కాజిపేట మండలం రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు భూ కబ్జాదారుల నుండి అట్టి భూమిని కాపాడాలని నాకు న్యాయం చేయాలని బాధితుడు శంకర్ వేడుకుంటున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**విశ్వంభర, రామన్నపేట:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని పల్లివాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచకొండ సుధారాణి అన్నారు. పల్లివాడ గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ వద్ద పీ.టీ.ఎమ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం సుధారాణి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. యోగా, కరాటే, ఆటపాటల ద్వారా పాఠ్యాంశాల బోధన జరుగుతుందని మానసికంగా, శారీరకంగా పిల్లలు అభివృద్ధి చెందాలంటే తమ పిల్లల మంచి భవిష్యత్తుకు గట్టి పునాది ఉండాలంటే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, అంగన్ వాడీ టీచర్లు టి.సంధ్యారాణి, ఈ.ధనమ్మ, నర్సింహ, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**విశ్వంభర, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం, ఆలేరు జిల్లా సెకండరీ పాఠశాలలో చదువుకున్న చదువుకున్న 20062007 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు మంగళవారం ఆలేరు పాఠశాలలో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత 20 రోజుల నుండే పూర్వ విద్యార్థులు ప్రణాళికలు రూపొందించుకొని సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా చనిపోయిన ఉపాధ్యాయులకు (స్నేహితులకు ) స్మరించుకుంటూ నివాళులు మౌనం పాటించారు. ఆ తర్వాత తమకు విద్య నేర్పిన (బోధించిన )ఆనాటి పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను ఒకరికొకరు నెమరు వేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్నటువంటి వారు తోటి స్నేహితులకు మంచి చెడు అన్నిట్లో ముందంజలో ఉండే స్నేహ భావాన్ని చాటలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ కేసులో రెండు రోజుల జైలు శిక్ష

**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రం హైటెక్ బస్టాండ్‌లో 26 తారీకున అర్ధరాత్రి రెండున్నర గంటలకు, చైను సుభాష్, తండ్రి వెంకన్న ,అనే వ్యక్తి పుటుగా మద్యం తాగి బస్సు డ్రైవర్ తో వాగ్వాదానికి దిగి అక్కడ ఉన్న వారితో గొడవ పడుతూ దుర్భసలాడుతూ ఉండగా సమాచారం అందుకున్న వన్ టౌన్ ఎస్సై ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో హైటెక్ బస్టాండ్ కి వెళ్లి చైను సుభాష్ ,అనే వ్యక్తిని అదుపులో తీసుకొని మంగళవారం కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి బి.వి.రమణ * గారు చేను సుభాష్ అనే వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్, తెలిపారు. మద్యం సేవించి ప్రజలను ఇబ్బంది పెడితే గొడవకు దిగితే చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును అని ఎస్సై ప్రవీణ్ కుమార్ ,తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ రవి ,కానిస్టేబుల్స్ బాపనయ్య, హరీష్, భూపాల్ రెడ్డి , పురుషోత్తం యాదవ్,శివరాం, సైదులు, పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**విశ్వంభర, పటాన్ చేరు :** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని మంగళవారం ఉదయం పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు నియోజకవర్గంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకున్నారు.



# తెలంగాణ రాజకీయ వ్యవస్థలో కేటీఆర్ అజ్ఞాని

- తెలంగాణలో కేటీఆర్ శకుని పాత్ర పోషిస్తుండు
- రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు
- రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ గురించి పది నిమిషాలు ఆలోచిస్తే ఆ పార్టీలో నలుగురు తప్ప ఎవరూ మిగలరు ?
- తెలంగాణను పది సంవత్సరాల పాటు కొరివిదెయ్యంలాగా పీల్చుకొని తిన్నది మీరు కాదా?
- ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్




**విశ్వంభర, హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ గురించి పది నిమిషాలు ఆలోచిస్తే ఆ పార్టీలో నలుగురు తప్ప ఎవరూ మిగలరని, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నారు. గాంధీ భవన్ ఆయన మీడియతో మాట్లాడుతూ, మేము ఇంకా ఏమి అనుకోలేదు, మేము అనుకుంటే మీరు ఊహించిన దానికంటే ఎక్కవ ఉంటదన్నారు.డ్రగ్స్ టెస్టుకు సిద్ధమా అన్న ఛాలెంజ్ కి భయపడ్డ కేటిఆర్ కు రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్ కు లేదన్నారు.కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి అని హెచ్చరించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో కేటిఆర్ ఓ అజ్ఞాని అని తెలిపారు. తెలంగాణలో కేటీఆర్ శకుని పాత్ర పోషిస్తున్నారని మెట్టు సాయి కుమార్ విమర్శించారు .తెలంగాణ సమాజాన్ని పది సంవత్సరాలు కొరివిదయ్యం లాగ పీల్చుకొని తిన్నది మీరు, కాంగ్రెస్ పార్టీ ని దయ్యం అనడం విడ్డురంగా ఉందన్నారు.మీ సోదరి కవిత దయ్యం అనే పదం నీ గురించా,నీ బావ గురించా మీకే తెలియాలన్నారు. రేవంత్ రెడ్డి కొట్టిన దెబ్బకు మీరు,మీ పార్టీ అదో పాతాళానికి వెళ్లిపోయారన్నారు.మీ తండ్రి చేసిన అరాచకాలు ఇంకా తెలంగాణ ప్రజలు మర్చి పోలేదన్నారు. కేసీఆర్ యువజన కాంగ్రెస్ నాయకుడిగా గతంలో పనిచేశారని.. ఈ విషయం కేటీఆర్ తెలుసుకోవాలని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి కొట్టిన దెబ్బకు బీఆర్ఎస్ అధో పాతాళానికి పోయిందని విమర్శించారు. దివంగత నేత వైఎస్సార్‌ని ఆదర్శంగా తీసుకొని రేవంత్‌రెడ్డి స్వర్ణయుగం లాగా తెలంగాణను పాలిస్తున్నారని ఈ సందర్భముగా మెట్టు సాయి కుమార్ పేర్కొన్నారు.

# అంతర్రాష్ట్ర డ్రగ్ పెడలింగ్ రాకెట్ ముఠా గుట్టు రట్టు

- వివరాలు వెల్లడించిన సీపీ సాయి చైతన్య




**విశ్వంభర, నిజామాబాద్ :** అంతర్రాష్ట్ర డ్రగ్ పెడలింగ్ రాకెట్ ముఠా గుట్టును జిల్లా పోలీసులు రట్టు చేశారు. వీరి నుంచి రూ.3 కోట్ల విలువైన అలా జోలంను స్వాధీనం చేసుకున్నారు. ఈకేసుకు సంబంధించిన వివరాలను సీపీ సాయి చైతన్య మంగళవారం తన కార్యాలయంలో వెల్లడించారు. ఈకేసులో ప్రధాన నిందితులు అమర్ సింగ్, బాబు బస్వరాజ్ లు కెమికల్ ఇండస్ట్రీ పేరిట అనుమతి తీసుకొని అల్రాజోలం తయారు చేసి రవాణా చేస్తున్నారు. వీరి నుంచి లక్ష్మణ్ గౌడ్ అల్రాజోలం తీసుకొని కల్లు డిపోలకు సప్లయి చేస్తున్నాడు. ఈక్రమంలో బోధన్ మండలం సాలూర గ్రామంలో 2.5 కిలోల అల్రాజోలం డెలివరీ ఇస్తూ.. ఈనెల 15/16న లక్ష్మణ్ గౌడ్ పోలీసులకు పట్టుబట్టాడు. అనంతరం పోలీసులు లక్ష్మణ్ గౌడ్ తో పాటు అమర్ సింగ్, బాబు బస్వారాజ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. విచారణపై జరిపిన పోలీసులు వీరి చెప్పిన వివరాలతో అల్ఫా, జోలం, నగదు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని ఉమెర్గా నుంచి షోలాపూర్ వరకు రూ.3 కోట్ల వైన అల్పా జోలం స్వాధీనం చేసుకున్నారు.

16న లక్ష్మణ్ గౌడ్ పోలిసులకు పట్టుబట్టాడు.

అనంతరం పోలీసులు లక్ష్మణ్ గౌడ్ తో పాటు అమర్ సింగ్, బాబు బస్వారాజ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. విచారణపై జరిపిన పోలీసులు వీరి చెప్పిన వివరాలతో అల్పా, జోలం, నగదు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని ఉమెర్గా నుంచి షోలాపూర్ వరకు రూ.3 కోట్ల విలువైన అల్పా, జోలం స్వాధీనం చేసుకున్నారు. సతారాలో రూ12,00,000, సతారా లో ఎంఐడీసీ కంపెనీ కార్యాలయంలో రూ 4 కోట్ల విలువైన కెమికల్స్, ఓ కారును బోధన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా పోలీసులను సీపీ అభినందించారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంతో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీ పిలుపునిచ్చారు.

# వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు

- జిల్లా విద్యుత్ అధికారి నరేష్



**విశ్వంభర, మహబూబాబాద్ :** విద్యుత్ వినియోగదారులు వాట్సాప్ చాట్ బాట్" ద్వారా కూడా తమ విద్యుత్ సంబంధిత సమస్యలను తెలపవచ్చని మహబూబాబాద్ సర్కిల్ జే నరేష్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఇందులో మొదటగా వినియోగదారులు తమ మొబైల్ నుంచి వాట్సాప్‌లో 7901628348 నంబర్‌కు హాయ్ అని చాట్ చేయగానే హాయ్ టిజిఎన్ పిడిఎల్ కాల్ సెంటర్‌కు స్వాగతం అని వచ్చి అందులో రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ అని వస్తుంది . అందులో రిజిస్టర్ కంప్లైంట్ ఎంటర్ చేయగానే విత్ యూనిక్ సర్వీస్ నంబర్, విత్అవుట్ యూనిక్ సర్వీస్ నంబర్, ప్రీవియస్ మెను వస్తుంది . ఇలా విత్ యూనిక్ సర్వీస్ నంబర్ ఎంటర్ చేయగానే వినియోగదారుని విద్యుత్ సర్వీస్ వివరాలు వస్తాయి. ఇలా వివరాలను ఓకే చేయగానే కంప్లైంట్ కు సంబంధించిన వివిధ రకాలు సవివరంగా మెనూలో కనపడుతాయి. అందులో కంప్లైంట్ కు సంబంధించి సబ్ టైప్ లేదా చాట్ విత్ ఏజెంట్ వస్తుంది. ఇలా ఏజెంట్ తో చాట్ చేయవచ్చు లేదా కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని చెప్పారు . అలాగే సమస్య పరిష్కరించిన తర్వాత ఫీడ్ బ్యాక్ ఇవ్వమని అడుగుతుంది లేదా సంతృప్తి చెందని యెడల మరల కంప్లైంట్ రిఓపెన్ చేయమని అడుగుతుందని చెప్పారు. అలాగే www .tgnpdcl .com వెబ్ సైట్ లో "వాట్సాప్ ఐకాన్ కనిపిస్తుందని ఆ ఐకాన్ క్లిక్ చేసుకొని చాట్ చేయవచ్చని చెప్పారు . వినియోగదారునికి ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా సాంకేతికతను అందిపుచ్చుకుని సత్వర విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి వాట్సాప్ చాట్ బాట్" ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు . అలాగే టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి కూడా సేవలు పొందగలరని కోరారు.

# భారత జాతి ఐక్యతకు ప్రతీక తిరంగా ర్యాలీ

### తిరంగా ర్యాలీలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అందెల




**విశ్వంభర, మహేశ్వరం:** కందుకూరు మండల కేంద్రంలోని ఆపరేషన్ సింధూర్ విజయం నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులను ఊచ కోత కోసిన భారత్ సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు ప్రశంసలు తెలుపుతున్న సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి తిరంగా ర్యాలీలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారత్ నిర్ణయాత్మకంగా ధైర్యంగా నిజాయితీగా నడుస్తూ శత్రుదేశాల వెన్నులో వణుకు పుట్టిస్తుందన్నారు. ఇది సరికొత్త భారత్ అని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. భారత జాతి ఐక్యతకు ప్రతీక తిరంగా ర్యాలీ యాత్ర నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి , కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దే సుదర్శన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ క్షేత్రాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ దారుణ హత్య

**విశ్వంభర, నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా, నందిపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామ శివారులో గొప్ప కెనాల్ ప్రక్కన సోమవారం సాయంత్రం షాపూర్ గ్రామానికి చెందిన సాధా సుమలత వయస్సు 35 సంవత్సరాలును ఐలాపూర్ గ్రామ శివారు గుత్ప కెనాల్ ప్రక్కన నిర్మానుష్య ప్రాంతంలో కొందరు వ్యక్తులు అత్యాచారం చేసి హత్య చేసినట్లు ఘటన స్థలంలో ఆనవాళ్లు కనబడుతున్నాయి. ఘటన స్థలంలో దుండగులు మద్యం సేవించి సుమలతను బలవంతంగా అత్యాచారం చేసి చంపేసినట్లు సంఘటన స్థలంలో ఆమె చేతికున్న గాజులు పగిలిపోయి, కూరగాయలు మూట చిందర వందరగా పడి ఉండటం, దుండగులు రెండు గ్లాసులల్లో మద్యం సేవించినట్లు మందు బాటిల్, నైలాన్ తాడు, పక్కనే పడి ఉన్నాయి. నిన్న మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో సుమలత ఇంటి నుంచి సాయంత్రం నందిపేట్ మార్కెట్టు వెళ్లిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు ప్రారంభించారు. స్థానిక రైతు పోలీసులకు సమాచారం అందించారు. ప్రాథమికంగా ఆమెపై హత్యాచారం చేసి హత్య చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్



**విశ్వంభర, భద్రాచలం :** భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్‌కి చెందిన జిల్లా అటవీ అధికారి, IFS అధికారి శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఆయనకు పూర్ణాదరణతో స్వాగతం కల్పించగా, దర్శన అనంతరం తీర్థప్రసాదం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ, ఈ పుణ్యక్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రసిద్ధి చెందినదని, ఇక్కడి ప్రకృతి, పవిత్రత ఎప్పుడూ ఆధ్యాత్మికతను అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణలతో పూర్ణకుంభం పూర్ణాహుతి చేసి, ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. దర్శనానికి వచ్చిన ప్రజలు, భక్తులు కూడా ఆయనతో మాట్లాడి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పూర్తి సమాచారం ప్రింట్ మీడియా ద్వారా అందించబడింది. ఈ పుణ్యమైన సందర్భం భక్తులందరికి ప్రేరణ కల్పిస్తుందని, ప్రకృతి పరిరక్షణ కోసం కూడా పాఠం చెబుతుందని శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ గారు అభిప్రాయపడ్డారు."

## మహానాడుకు తరలిన టీడీపీ నాయకులు



**విశ్వంభర, ఆమనగల్లు :** టీడీపీ మహానాడుకు ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించే మహానాడు కు కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఇంచార్జి, టీడీపీ రాష్ట్ర నాయకుడు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాలలో బయలు దేరివెళ్లారు. వివిధ గ్రామాల నుంచి ఆమనగల్లు కు వచ్చిన నాయకులు, కార్యకర్తలు టీడీపీ జెం డాలు చేబూని ఆమనగల్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. టీడీపీ, చంద్రబాబు నాయుడుకు అనుకూలంగా నినాదాలు చేశారు. టీడీపీతోనే పేదలకు రాజకీయ అవకాశాలు లబించాయని ఈ సందర్భంగా యాదిలాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అర్థం నర్సింహ్మా, ఎన్టీ పంచాక్షరి, శ్రీనాధన, జ్రలింగం, తిమ్మయ్య, సత్తయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన వితరణ



**విశ్వంభర, ఉప్పుగూడ :** ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపుర ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన వితరణ కార్యక్రమాన్ని మంగళవారం లక్ష్మనేశ్వరాలయం లో శివునికి రుద్రాభిషేకం గో గ్రాసం అనంతరం అనంతరం అన్నదానం చేశారు. పూజ కార్యక్రమం లో గుగ్గిల సంతోష్ కుమార్ దంపతులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలకృష్ణ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు క్రాంతికుమార్ పాల్గొన్నారు ట్రస్ట్ చైర్మన్ షీలా రాములు వైస్ చైర్మన్ గుగ్గిళ్ళ అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్ కుమార్ అడిషనల్ సెక్రెటరీ నాగేష్ గుప్తా సంఘ సభ్యులు యాదగిరి శివ కృష్ణ సంతోష్ కుమార్,శ్రీకర్,ఎండ పూరి రఘురాం,సంఘ సభ్యులు, దేవాలయ చైర్మన్ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగేశ్వర వార్షికోత్సవాలకు ఆహ్వానం



**విశ్వంభర, సిద్దిపేట :** ఈనెల 28నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే శ్రీ ఉమా పార్థివ కోటిలింగేశ్వర ఆలయ 46వ వార్షికోత్సవాలకు రావాలని ఆలయ డైరెక్టర్లు, అర్చకులు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ, సీపీ అనురాధలకు మంగళవారం ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం ఆలయ డైరెక్టర్లు హరికృష్ణను క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీని కోరారు. వెంటనే స్పందించిన సీపీ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బొమ్మల యాదగిరి, ఖలిముద్దీన్, కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్, డీసీసీ మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపిక్రిష్ణ, వాహబ్, డీసీసీ ఉపాధ్యక్షుడు మంద పాండు, గుడి ఈవో రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.



అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ పలు బస్తీల లో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసి అక్కడి ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని త్వరలోనే అన్ని అభివృధి పనులకు శంకుస్థాపనలు జరుగుతాయని హామీ ఇచ్చారు.

- విశ్వంభర, హైదరాబాద్

## బిజెపి, బీఆర్ఎస్‌లది అసత్య ప్రచారం

**- మార్కెట్ చైర్మన్ యాట గీతా నర్సింహ**



**విశ్వంభర, ఆమనగల్లు :** ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ ఉనికి కాపాడుకోవటానికే అధికార పార్టీ కాంగ్రెస్ పై బురద జల్లుతున్నాయి అని, మరోసారి బీజేపీ, బీఆర్ఎస్ ల కుటిల స్నేహం బయట పడిందని మార్కెట్ చైర్మన్ యాట గీతా నర్సింహ అన్నారు. రైతుల దగ్గరికి వెళ్లి వాస్తవాలు తెలుసుకొని ధర్నాలు, రాస్తారోకోలు చెయ్యాలి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతును రాజును చేసిందని,రైతులకి గిట్టుబాటు ధర, సన్నలకి 500 ల బోనస్, రైతులకి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్, ప్రజా ప్రభుత్వం అని చైర్మన్ అన్నారు. ప్రకృతి వల్ల తడిచిన ధాన్యానికి మమ్మల్ని బాధ్యుల్ని చేయటం తగదు, అయినా కూడ తడిచిన ప్రతి గింజను ప్రజా ప్రభుత్వం కొంటుంది. నిన్న పనికట్టుకుని బీజేపీ,బీ. ఆర్. ఎస్ నాయకులు ధర్నాలు చెయ్యటం సిగ్గు చేటు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్లోనూ రైతులకి ఎలాంటి ఇర్బంది కలగకుండా చరిత్రలో ఎప్పుడు లేని విధంగా మా సొంత డబ్బులతో రైతులకి నీళ్లు,మధ్యాహ్నం అన్నం పెడుతుంటే బీజేపీ, బీ. ఆర్. ఎస్ నాయకులు ఓర్వలేక మా ప్రజా ప్రభుత్వం పై బురదజల్లుతున్నారు. కబ్జాదార్ ప్రతిపక్ష(బీజేపీ, బీ. ఆర్.ఎస్) నాయకుల్లారా, కేసీఆర్ పది సంవత్సరాలు వారి చేసే పాపాలు చేస్తే అన్నారు. రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. కేంద్రములో ఉన్న బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలతో రైతులను నట్టేట ముంచింది, మీరు మా ప్రజా ప్రభుత్వం పై ఆరోపణలు చెయ్యటం సిగ్గు చేటు అని చైర్మన్ అన్నారు. మార్కెట్ లో రైతులకు కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తు, తడి పత్తాలు,గోనెసంచులు ఇస్తున్నాం,మంచినీళ్ళు, అన్నం మంచి మంచి వసతులు రైతులకు కల్పిస్తున్నాం.చరిత్రలో ఎప్పుడు రైతులకి ఇవ్వని,ఏ ప్రభుత్వంలో ఇవ్వని గిట్టుబాటు ధర ఇస్తూ, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్లో రైతుల దగ్గర రోజుకి 4000 బస్తాలు కోనుగోలు చేస్తూ, ఇప్పటి వరకు 1,36,351 పైనే (ఒక లక్ష, ముప్పే ఆరు వేల,మూడువందల యాబై ఒక ) బస్తాలు రికార్డు స్థాయిలో కొన్న ప్రభుత్వం మా ప్రజా ప్రభుత్వం అని అన్నారు చైర్మన్ . మా ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేక పనికట్టుకుని బీజేపీ, బీ. ఆర్.ఎస్ నాయకులు మాపై, మా ప్రభుత్వం పై బురద చల్లాలని చూస్తే రైతులే మీకు తగిన బుద్ధి చెప్పుతారని మార్కెట్ కమిటి చైర్మన్ యాట గీతా నర్సింహ ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ, బీ. ఆర్. ఎస్ నాయకులకి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ అంజయ్య గుప్తా, వస్పుల శ్రీశైలం, తాళ్ళ రవీందర్, కండె పాండు రంగయ్య, వెంకట్ రెడ్డి,జంగయ్య గౌడ్,అజీమ్, జల్ల రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, విటాయిపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలు, వెంకటేష్, జంతుక అనిల్, గౌస్ మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసి యూనివర్సిటీ ని ముందుకు తీసుకోని వెళ్లదం"



**విశ్వంభర, హనంకొండ :** హనంకొండ కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో 27వ తేది (మంగళవారం) మధ్యాహ్నం నిర్వహించిన ప్రెస్ మీట్ లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. అకాడమిక్ వాతావరణం సెమినార్‌లు, వర్క్ షాప్ లు, ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలు, పూర్వ విద్యార్థులు సమ్మేళనంలు, విద్యార్థులకు అవగాహనా సదస్సులు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల నిర్వహణ ద్వార అకాడమిక్ వాతావరణని విద్యార్థులు, అధ్యాపకులు సహకారంతో బలోపేతం చేసామన్నారు. ఆల్మనాక్ ప్రకారం కొద్ది మార్పుల తో తెలంగాణా లోనే అన్ని యూనివర్సిటీల కంటే ముందుగా డిగ్రీ, పి.జి. పరిక్షల నిర్వహించిడం జరిగిందన్నారు. ప్రాంగణ నియామకాలు చేపట్టాం అన్నారు. యూనివర్సిటీ బడ్జెట్ ను గౌరవ ముఖ్యమంత్రి సహకారం తో రూపాయలు 98.00కోట్ల నుంచి రూపాయలు 144.00కోట్లకు పెంచటం జరిగింది, అదికాక 50.00కోట్లు అబివృద్ధి గ్రాంట్ నుకూడా బడ్జెట్ లో పొందటం జరిగిందన్నారు. దీనిని పూర్తిగా మౌలిక వసతులకు, అకాడమిక్ నిర్వహణకు ఖర్చు చేస్తాం అన్నారు, కాకతీయ యూనివర్సిటీ రుసా 2.0 నిధులు ఎంపిక అయింది అని, దీని ద్వార విశ్వవిద్యాలయం లో కే హబ్ ను నిర్వహణ లోనికి తీసుకోని వస్తాం అన్నారు. సెంటర్ ఫర్ ఎంటర్ ప్రేన్యుర్షిప్, ఇన్నోవేషన్ సెల్‌గా చేస్తాం అన్నారు. 5 రీసెర్చ్ సెంటర్ల ను, వ్యక్తిగత ప్రాజెక్ట్ లను, 65 మంది ప్రాజెక్ట్ ఫెల్లోషిప్ లకు అవకాశం వచ్చిందన్నారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, లో స్కిల్స్ ఆధారిత కోర్స్ లను ఏఐసీటీఈ నిబంధనల మేరకు ప్రారంభిస్తాం అన్నారు. ఆగష్టు 19 వ తేది నుంచి విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీ సంవత్సరం లోనికి అడుగిడుతున్న సందర్భంగా మూడు రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ సెక్రటరీ ఆచార్య సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఆచార్య సంజీవా రెడ్డి, జాయింట్ సెక్రెటరి ఆచార్య వి. రవీందర్, ట్రేజరార్ ఆచార్య ఎస్.ఎం. రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు తో పాటు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, లోకల్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, ఆచార్య ఎన్. ప్రసాద, ఆచార్య టి. మనోహర్, ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య హనుమంత్, ఆచార్య బి. సురేష్ లాల్, ఆచార్య పి.వరలక్ష్మి, వివిధ కళాశాల ప్రిన్సిపాల్ లు, డీన్, విభాగాల అధిపతులు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. అంతకుముందు సైన్సు కాంగ్రెస్ లోకల్ ప్రతినిధులు తో కమిటీ హాల్ ముచ్చటించారు.

## ట్రంప్‌ను, ట్రంప్ వ్యాపారాలను భారత్ బహిష్కరించాలి

**విశ్వంభర, హైదరాబాద్ :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 2వ సారి అధ్యక్ష స్థానం అధిరోహించిన తర్వాత ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు భారతదేశానికి వ్యతిరేకంగా మరియు తలవంపులు తెచ్చేవిగా ఉన్నాయని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.బోస్ అన్నారు. మన దేశం నుండి చదువుకోవటానికి మరియు ఉద్యోగాల నిమిత్తం అమెరికా వెళ్ళిన విద్యార్థులను అనేక కష్టాలకు గురిచేసి నిబంధనలకు విరుద్ధంగా బలవంతంగా తిరిగి భారతదేశానికి పంపటం అతి దారుణమైన విషయమని ఆయన అన్నారు. కొత్తగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులు వారి తల్లిదండ్రుల జీవనం కోసం లేక ఇతర అవసరాల కోసం డబ్బులు పంపటం అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రక్రియ. దీనిని కాదని ట్రంప్ అమెరికా నుండి భారతదేశానికి అక్కడి వారు పంపుతున్న డబ్బులపై 5శాతం పన్ను విధించటం దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు. అదే రకంగా ఆపిల్ సంస్థ తన ఎలక్ట్రానిక్ వస్తువులను భారతదేశంలో ఉత్పత్తి చేయటానికి అంగీకరించి భారతదేశంతో ఒప్పందం చేసుకుంటే, అది కాదని ఆపిల్ సంస్థపై భారతదేశంలో ఉత్పత్తి చేయరాదని ఒత్తిడి తీసుకురావటం అప్పటికి ఆపిల్ సంస్థ వినకపోతే కుదరకపోతే ఆ సంస్థ ఉత్పత్తుల అమెరికాలో విక్రయించటానికి 25శాతం పన్ను విధిస్తానని బెదిరించటం అంతర్జాతీయ వ్యాపార నియమాలకు విరుద్ధమని అన్నారు. అదే రకంగా టెస్లా కార్ల సంస్థ కూడా భారతదేశానికి రాకుండా అనేక కుట్రలు పన్నుతున్న సంగతి అందరికి తెలిసిందే. పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధం ముగింపులో కూడా భారతదేశాన్ని కించపరిచే విధంగా తానే యుద్ధాన్ని ముగింపుచేశానని, తన మాట వినకపోతే ఆ దేశాలపై తీవ్రమైన ఆర్థిక వ్యతిరేక చర్యలు తీసుకుంటానని బెదిరించినట్లుగా బహిరంగంగా ప్రకటించటం దేశ గౌరవానికి, దేశ సార్వభౌమత్వానికి చరిత్రలో మొదటిసారి భంగంవాటిల్ల చేసిన నియంతృత్వ స్వభావం ట్రంప్‌దని తెలిపారు. "నీ మిత్రుడెవరో నీవు చెపితే, నీ వ్యక్తిత్వం ఏమిటో నేను చెపుతాను" సామెత ప్రకారం ట్రంప్ తన మిత్రుడిగా పదే పదే ప్రకటించుకోవటంతో మోడీ వ్యక్తిత్వం ఏమిటో భారత ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఇలాంటి భారతదేశ వ్యతిరేకి భారత ద్రోహి అయిన ట్రంప్ తన వ్యాపారాలలో ఒకటైన ట్రంప్ టవర్స్ అనే పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భారతదేశానికి వస్తున్నట్లుగా వార్తా ప్రచారం జరుగుతుంది. భారతదేశ వ్యతిరేకి అయిన ట్రంప్ వ్యాపారాలకు ఏలాంటి అనుమతి ఇవ్వరాదని డిమాండ్ చేశారు.

## హైదరాబాదులో మరో మెగా స్పోర్ట్స్ ఈవెంట్

**విశ్వంభర, హైదరాబాద్ :** బుధవారం నుండి మే 31వరకు హుస్సేన్ సాగర్ లేక్ లో 26వ సబ్ జూనియర్ జాతీయ రోయింగ్ ఛాంపియన్ షిప్ కు పోటీలు జరగనున్నాయి. అండర్ 13 అండర్ 15 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో జరిగే ఈ పోటీలలో 23 రాష్ట్రాల నుండి దాదాపు దాదాపు 350 మంది రోయర్లు ఇందులో పాల్గొనబోతున్న ఈ పోటీలను ఈరోజు శాఖ మరియు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, తెలంగాణరోయింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ. మిథున్ రెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన క్రీడాకారులు టెక్నికల్ అఫీషియల్సుకు చేసిన ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ జరూర్ ఆనా అన్న నినాదంతో టూరిజం ప్రమోషన్ కు కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ టూరిజాన్ని కూడా ప్రమోట్ చేసే చర్యల్లో భాగంగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో గత ఏడాది కాలంగా , రాష్ట్రం లో ఉన్న అన్ని క్రీడా మైదానాలు క్రీడాకారులతో కళ కళ లాడుతున్నాయని, క్రీడారంగంలో కొత్త జోష్ తో కార్యక్రమాలు నడుస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు కూడా అత్యంత వైభవంగా దిగ్విజయంగా కొనసాగుతున్నాయని, గతంలో లోకన్నా రెట్టింపు సంఖ్యలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.పీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో రోయింగ్ క్రీడాభివృద్ధికి ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో వివిధ క్రీడా సంఘాలు పలు జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ ను వేదికగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోద్రోణాచార్య అవార్డు గ్రహీత రోయింగ్ కోచ్ ఇస్మాయిల్, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, అడ్మినిస్ట్రేటర్ ఎన్ కె గోకుల్, అసోసియేషన్ కార్యదర్శి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో జీలుగు విత్తనాలు పంపిణీ




**విశ్వంభర, ఇనుగుర్తి:** ప్రభుత్వం 50% రాయితీపై మంజూరు చేసిన జీలుగు విత్తనాలను ఏఎంసి, పిఏసిఎస్ డైరెక్టర్లు కొట్టం రాము,కొట్టం మహేందర్ రెడ్డి లుఎం.ఎ.ఒ.బి.మహేందర్ ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం స్థానిక తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో అందజేసి పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలోఆగ్రోస్ నిర్వాహకులు కాసాని ఐలయ్య,ఎ.ఇ.ఒలు భాస్కర్,ముజహిద్,రైతులు కొయ్యడి సంజీవ గౌడ్,కూటికంటి సారయ్య,జడల యాకన్న, నద్దునూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



పాత నగర మహంకాళి బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్గా ఎన్నికైన గోపిశెట్టి రాఘవేందర్‌ను మా- తేశ్వరి పోచమ్మ మహంకాళి టెంపుల్ హరిబోలి దేవాలయ కమిటీ సభ్యులు దినేష్, శ్రవణ్ కుమార్, ప్రకాష్, ప్రభునాథ్, శాలువాలతో సత్కరించారు.

- విశ్వంభర, చంద్రాయన గుట్ట



కొంపల్లి గ్రామంలో వేదిరే మెగా రెడ్డి తండ్రి పెద్దలు కీ శే శ్రీ మధుసూదన్ రెడ్డి దశ దిన కార్యక్రమానికి హాజరయి వారి చిత్రపటానికి నివాళిలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ క్యాంపెనింగ్ కమిటీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహేందర్ యాదవ్.

- విశ్వంభర, కొంపల్లి

### భూమి సమస్యలు, తగాదాలు ఉంటే

## సామరస్యంగా చట్టపరిదిలో పరిష్కరించుకోవాలి

**- ఎస్పీ కే నరసింహ**



**విశ్వంభర, సూర్యాపేట :** వర్షాకాలం సమీపిస్తున్నది, రైతులు వ్యవసాయ పనులు మొదలు పెడుతున్నారు, ఈ క్రమంలో వ్యవసాయ భూమి హద్దులు, దారి, విస్తీర్ణం, నీటివనరులు లాంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతారు, చాలా సందర్భాల్లో ఇవి తీవ్ర సమస్యలు అవుతున్నాయి, చాలా ఫిర్యాదులు నమోదౌతున్నాయి. ఈ క్రమంలో రైతులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని పరస్పరం భౌతిక దాడులకు పూనుకోవద్దు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు రైతులు సామరస్య ధోరణితో ముందుకెళ్లాలని అన్నారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకోవడానికి పెద్ద మనుషుల సమక్షంలో సున్నితంగా సమస్యలను పరిశీలించుకోవాలి, లేదా చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి అన్నారు. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు అధికారులను ఆశ్రయించాలి, సర్వేల ద్వారా ముందుకు వెళ్ళాలి, రికార్డ్స్ ను పరిశీలించాలి, సివిల్ కోర్టులను ఆశ్రయించాలని అన్నారు. తీవ్రమైన సమస్యల్లో ఉన్న భూముల పైకి కోర్టు ఉత్తర్వులు లేకుండా ఎవరు కూడా వెళ్ళవద్దు, భూమిపై సేద్యంలో ఉన్న ఇతరులను ఇబ్బందులు పెట్టవద్దు అన్నారు.

## తహసిల్దార్‌ని కలిసిన సేవాలాల్ నాయకులు



**విశ్వంభర, మహబూబాబాద్ :** మహబూబాబాద్ తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చంద్ర రాజేశ్వరరావు ని సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వ కలిసి బొకే యిచ్చి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వెంకన్న నాయక్ , జాతీయ నాయకులు ధరావత్ మోతిలాల్ నాయక్‌లు మాట్లాడుతూ.. మహబూబాబాద్ మండలంలో ఉన్నటువంటి గిరిజన రైతుల భూముల సమస్యలు చాలా ఉన్నాయని వాటిని కచ్చితంగా పరిష్కరించేలా మీరు తప్పక చూడాలని వారు అన్నారు. దీంతో తాసిల్దార్ చంద్ర రాజేశ్వరరావు సానుకూలంగా స్పందించారు. తహసిల్దారుని కలిసిన వారిలో రాష్ట్ర నాయకులు మాలోత్ సురేష్ నాయక్ , జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు జర్పుల బాలు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్త రాంబాబు నాయక్‌లు పలువురు ఉన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం



**విశ్వంభర, చింతపల్లి :** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గత 50 సంవత్సరాల నుండి ఊరి మధ్యలో ఇండ్ల పైన ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్ల ఈ సమస్యను ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దృష్టికి తీసుకెళ్లారు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ, నిధులతో 11 కేవీ వైర్లను విద్యుత్ అధికారులు తెలగించారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కు, విద్యుత్ ఏడీ, ఏఈ మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటామని వారు తెలిపారు. మంగళవా గ్రామంలో ఎమ్మెల్యే బాలు నాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాటేపక సతీష్, కొట్టం కొండల్, పల్లపు శివ, నూనె లింగం, అశోక్, మహేందర్, లోకేష్, చక్రి, శ్రీరాములు, నరేష్, ప్రభాకర్, యాదగిరి, సైదులు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫతేనగర్ వంతెన మెట్లను పరిశీలించిన హైడ్రా కమిషనర్



**విశ్వంభర, హైదరాబాద్ :** ఫతేనగర్ వంతెన శిథిలావస్థకు చేరుకున్న వంతెన మెట్లపై నుంచి దిగుతుండగా అవి విరిగిపడి ఇరువురిగి తీవ్ర గాయాలైన విషయం విధితమే. సోమవారం జరిగిన ఈ ఘటన నేపథ్యంలో కమిషనర్ మెట్ల మార్గాన్ని మంగళవారం పరిశీలించారు. శిథిలావస్థకు చేరుకున్న మెట్లపై నుంచి రాకపోకలు సాగించడం సరికాదని కమిషనర్ నిర్ధారించారు. వంతెనకు ఆనుకుని ఏర్పాటు చేసిన మెట్లను పూర్తిగా తొలగించాలని హైడ్రా అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో ఫతేనగర్ వంతెనకు ఆనుకుని నిర్మించిన మెట్ల మార్గాన్ని జేసీబీతో హైడ్రా డిజాస్టర్ సిబ్బంది మెట్లను తొలగించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

**వ్యాపారులను హెచ్చరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు**



**విశ్వంభర, చింతపల్లి :** మాల్ పట్టణంలోని ఫర్టిలైజర్ షాపుల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, వ్యవసాయశాఖ అధికారిని శ్రావణ కుమారి, సబ్ ఇన్స్పెక్టర్ రామ్మూర్తి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపుల్లో స్టాక్ నిర్వహణ రికార్డులను, ఎరువుల బస్తాల లాట్ నెంబర్లు, సోర్స్ సర్టిఫికేట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బీటీ3 పత్తి విత్తనాలు ఎవరైనా విక్ర ఇంచినట్లయితే సమాచారం ఇవ్వాలని కోరారు. ఆమోదం పొందిన షాపుల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనాలన్నారు. కొనుగోలు సమయలో రశీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే వ్యాపారుల లైసెన్సులు సీజ్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే రైతులు, ప్రజలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో, వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమాచారం అందించాలన్నారు. సమాచారం తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

## తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో..



విశ్వంభర, మహేశ్వరం : మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో అమెజాన్ సంస్థ వేదాంశి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో సేవ కార్యక్రమం నిర్వహణ అమెజాన్ సంస్థ ప్రతినిధులు తుమ్మలూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకి విచ్చేసి విద్యార్థుల కోసం పాఠశాల ఆవరణలో లైబ్రరీ రూమ్ లో పెయింటింగ్స్ వేయడం జరిగింది. అలాగే తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి బ్యాగులు సైన్స్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల పూర్వ విద్యార్థి యాదగిరి పాల్గొన్నారు.

## వెల్ఫేర్ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి



విశ్వంభర, మహబూబాబాద్ : ఎస్సీ, బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని బీఎస్పీ పార్టీ మహబూబాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఇంచార్జీ డీఎస్‌డీఓ, డీబీసీడబ్ల్యూఓ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఆనంద నిలయం, బాలికల (బి) హాస్టల్ మరియు కొత్తగా హాస్టళ్లను వెంటనే పునః ప్రారంభం చేయాలని ఆయన అన్నారు. అంతేకాకుండా వెల్ఫేర్ హాస్టళ్ల మూత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద విద్యార్థిని, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందక అనారోగ్యానికి గురి అవుతూ నిరక్షరాస్యులుగా మారుతున్నారని ఆయన వాపోయారు. ఒక్కో హాస్టల్ లో ఒక్కో వార్డెన్ ను కేటాయించి, పూర్తి స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని, లేని యెడల బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తాం అని ఆయన హెచ్చరించారు. అనంతరం సంబంధిత అధికారి అయిన నరసింహ స్వామికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఐన్నంపల్లి ఉపేందర్, అసెంబ్లీ అధ్యక్షులు గుగులోత్ నరేష్ నాయక్, గుంతేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## టీజీఎఫ్ రజతోత్సవాలను విజయవంతం చేయండి



విశ్వంభర, తొర్రూరు : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని 143H రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఆర్ లెనిన్ పిలుపునిచ్చారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో మంగళవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రజతోత్సవ వేడుకల గోడపత్రికను టి యు డబ్ల్యూ జె 143 హెచ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిఆర్ లెనిన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ బీగల కృష్ణారెడ్డి, 143 హెచ్ జిల్లా ఉపాధ్యక్షుడు గట్టల విజయ్ రెడ్డి, జర్నలిస్టు సంఘం నాయకులు దేవరకొండ కృష్ణ ప్రసాద్, సన్నపు రాజు నారాయణ రాజు, ఆకుతోట యాకయ్య, సదాశివరావు, ఇమ్మడి రాంబాబు, బందు శ్రీధర్, సారు సుమన్, సింకొండ విక్రమ్ మహమ్మద్ అమీర్, వెల్తూరి పూర్ణచందర్, నాల్లం శ్రీనివాస్, యశ్వంత్, సైదులు, రమాకాంత్, శివ, మనోహరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంపై అవగాహనకు సిద్ధం



విశ్వంభర, తొర్రూరు : జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు యోగా దినోత్సవ కార్యక్రమ ప్రణాళిక ప్రారంభం చేయడం జరిగినది జిల్లా ఆయుష్ ఇంచార్జ్ మహబూబాబాద్ సీనియర్ వైద్యాధికారి, తొర్రూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు పి కిరణ్ కుమార్ తెలిపారు. తొర్రూర్ లోని స్థానిక యతిరాజారావు పార్క్ నందు యోగా అవగాహన సదస్సు నిర్వహించారు. సామాన్య యోగా ప్రణాళిక ద్వారా నిర్దేశించబడినటు వంటి యోగాసనాలను అందరితో అభ్యాసం చేయించారు.

## ఇనుగుర్తి మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నేత వద్దిరాజు కిషన్



విశ్వంభర, ఇనుగుర్తి: ఇనుగుర్తి మండలాన్ని అన్ని విధాలుగా ఐకమత్యంగా అభివృద్ధి చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత వద్దిరాజు కిషన్ అన్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల అభివృద్ధికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ. 1 కోటి 25 లక్షలు మంజూరు చేశారు. సంబంధిత మంజూరి పత్రాలను మంగళవారం రవిచంద్ర సోదరులు వద్దిరాజు కిషన్ ఆయా గ్రామాల నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం తప్ప వేరేం వ్యక్తం చేశారు. నిధుల మంజూరు రవిచంద్ర కు, సహకరించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బు దీ కొండ వెంకన్న గౌడ్, గుండా వెంకన్న, ఎంపీ మాజీ వైస్ చైర్మన్ కరిజేల్లు విజయ్, యాదవ్, మాజీ సర్పంచులు నీలం యాకయ్య, నారాయణరెడ్డి, రాజు నాయక్, నరేష్ నాయక్, పింగళి శ్రీనివాస్, బేతమల చంద్రయ్య, నామాల మహేష్, గుజ్జునూరి బాబురావు, పప్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యపురి డివిజన్ అభివృద్ధికి సహకరించాలి

- కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్త



విశ్వంభర, ఎల్బీనగర్ : చైతన్యపురి డివిజన్ అభివృద్ధికి సహకరించాలి అని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా అన్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా హాజరై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్ల కొరకు నిధులు మంజూరు చేయాలని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. పలు కాలనీలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, కాలనీలో పరిశుభ్రం దృశ్య ఇప్పుడున్న కార్మికులు సరిపోవడం లేదని కావున నూతన కార్మికులను నియమించాలని అన్నారు. రానున్న వర్షాకాలం అని దృష్టిలో పెట్టుకొని మాన్సూన్ అత్యవసర సిబ్బంది ఏర్పాటు చేయాలని కాలనీల లోని పార్కులను అభివృద్ధి చేయాలని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలని వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

# మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

- ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్



విశ్వంభర, హైదరాబాద్ : బీజేపీ ప్రభుత్వం రోజు రోజుకు మరింత విషపూరితంగా వ్యవహరిస్తున్న రాజ్యాంగం, చట్టాలను, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తుందని ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రొఫెసర్ హరగోపాల్ లు విమర్శించారు. వెంటనే మావోయిస్టు పార్టీలతో చర్చలు జరపడంతోపాటు ఆపరేషన్ కగారు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మృతదేహాలను సామూహిక దాహనం చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఎన్కౌంటర్లన్నీ ప్రభుత్వ హక్కులే అని విమర్శించారు. చట్ట విరుద్ధమైన హత్యలపై సుప్రీం కోర్టు న్యాయ విచారణ చేపట్టాలని కోరారు. ఆదివాసీ ప్రజలను అణిచివేయాడానికే ఆపరేషన్ కగార్ను చేపట్టారని అన్నారు. ఈ నెల 21న జరిగే ఎన్కౌంటర్లో 27 మంది చనిపోయారని అందులో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు కూడా ఉన్నారని అన్నారు. మృతదేహాలను కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం అత్యంత భాదకరం అని, అసలు దేశంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పోరాట సంఘీభావ వేదిక నాయకులు నారాయణ రావు, వివిధ పార్టీల నాయకులు కె. గోవర్ధన్, జానకిరాములు కశ్య పద్మ, నాగభూషణం, షేక్ శావలి, స్వరూప, సజయ, బల్ల రవీందర్, పిఎం. రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పారిశ్రమలకు అనుమతులివ్వాలి

- కలేక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



విశ్వంభర, సూర్యాపేట: నూతన పారిశ్రమలకోరకు అనుమతులు వెంటనె మంజూరి చెయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తేలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ మీటింగ్ హాల్ నందు జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ మరియు టి.జి.ఐపాస్ కమిటీ కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ పరిశ్రమలకు సంబంధించిన అనుమతుల గురించి సమీక్షించడం జరిగింధి. అలాగే వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను సకాలంలో అనుమతులు జారీ చేయవలసిందిగా కలెక్టర్ సూచించారు. టీ ప్రైడ్ పథకం కింద్ర 80 వాహనములకు రాయితీ మంజూరు చేయడం జరిగిందని, నిరుద్యోగులకి ఉపాధి కల్పించడానికి డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజి ఒఫ్ తెలంగాణ (DEET) పథకాన్ని ప్రభుత్వం ప్రారంబించింధి. నిరుద్యోగులు DEET మొబైల్ అప్ ద్వారా రిజిస్టర్ చేస్కుంటే, రాష్ట్రంలోని ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశం కలుగుతుందని కలేక్టర్ తేలిపారు. జాబ్ అలెర్ట్స్, హెచ్.ఆర్ లతో చాట్, ఇంటర్వ్యూలు వంటి ఉపయోగకరమైన ఫీచర్లను ఉపయోగించుకోవచ్చుని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాల్సింధిగా కలెక్టర్ తేజస్ తెలిపారు. ఈ మీటింగులోసి.టి.ఓ. బి. యాదగిరి, ఎల్.డి.ఎం. బాపూజీ, డి.టి.డి.ఓ. కే. శంకర్, ఈ.డి. ఎస్సి కార్పొరేషన్ ఎల్. శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ధి : ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



విశ్వంభర, ఎల్బీనగర్ : ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు ఎంతో మేలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చైతన్యపురి డివిజన్ పరిధిలోని సాయినగర్ కు చెందిన రాధ కిడ్నీలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి ఆర్థిక స్థితులు బాగలేక వారు యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాబైవేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం తో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు. కార్యక్రమంలో సింగిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## యూట్యూబర్ చిలుక ప్రవీణ్‌పై కరీంనగర్ సీపీకి ఫిర్యాదు, 1 టౌన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు



విశ్వంభర, కరీంనగర్ : ఇస్లాం ప్రవక్త మహనీయ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అనుచితంగా వ్యాఖ్యలు చేసిన యూ న్యూస్ యూట్యూబర్ హైదరాబాద్ యూసుఫ్ గూడా కు చెందిన చిలుక ప్రవీణ్ పై కరీంనగర్ కమీషనర్ కు ఫైరియదు మరియు కరీంనగర్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఎఫ్ఐఆర్ నమోదయింది. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మరియు జమీల్ ఉద్దీన్ ex. కోఆపరేషన్ మెంబర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలుక ప్రవీణ్ పై కఠిన చరియా తీసుకోవాలని సీపీ GHOUS ALAM ను కోరారు మరియు భారత న్యాయ సంహిత 196, 299, 353(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. సోషల్ మీడియాలో మతవిద్వేషాలు రెచ్చగొడితే ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గులాం అహ్మద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర డిజిపి కి, కరీంనగర్ సీపీకి విజ్ఞప్తి చేశారు. రాబోయే బక్రీద్ మాసంలో ముస్లింల మనోభావాలను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ఫేమస్ కావాలనే ఉద్దేశంతో ఇలాంటి నీచపు, నీతిమాలిన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని చిలుక ప్రవీణ్ ను, తక్షణమే అరెస్టు చేయాలని అతడి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చిలుక ప్రవీణ్ లాంటి చీడపురుగులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఏరి పారేయాలని ఇటువంటి దుష్టశక్తులకు తెలంగాణలో చోటు లేకుండా చేయాలని వీరిపై కఠిన చర్యలు తీసుకొని సిరిసంపదలతో విలసిల్లే సౌభాగ్యవంతమైన తెలంగాణ రాష్ట్రంగా ఉండేట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



విశ్వంభర, కోదాడ : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండలానికీ సీఎం రిలీఫ్ ఫండ్ 49, కళ్యాణ లక్ష్మి 5 చెక్కులు మంజూరైనట్లుగా తెలిపారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొలిచలం ప్రసన్నకు మంజూరైన చెక్కును మంగళవారం ఆయన మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఒక రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు... అవినీతి రహిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మీ పథకాన్ని ప్ర వేశపెట్టి అమలు పరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చి న హామీలను నెరవేరుస్తుందన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారధ్యంలో అనంతగిరి మండలం ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. పూర్తిస్థాయిలో రహదారులు నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. కోట్ల రూపాయల నిధులతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వర్లు, బుర్ర పుల్లారెడ్డి, బాబు నాయక్, దేగ కొండయ్య, గుర్రం వెంకటరెడ్డి, బుర్ర నరసింహారెడ్డి, రవి, ధరావత్ సైదులు, మట్టపల్లి రామకోటయ్య, కిరణ్ రెడ్డి, షేక్ దస్తగిరి, వీరన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణలో పాల్గొన్న ఉప్పల




విశ్వంభర, ఎల్బీనగర్ : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళ విభాగ్ ఆధ్వర్యంలో కొత్త పేట మోహన్ నగర్ కరెంట్ ఆఫీస్ దగ్గర నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం గొప్పది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న , మహిళ అధ్యక్షురాలు మంజుల , నళిని , మనిమాల, పోల అర్చన, లలిత, సరిత, పద్మజ, సరిత, దాక్షాయణి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం



విశ్వంభర, చైతన్యపురి : అనారోగ్యం తో బాధ పడుతున్న వ్యక్తి కి ఆర్థిక సహాయం ను బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్ మిత్రులు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సహకారంతో రూ. 41,000 అందచేశారు. ఈ సందర్భంగా శివప్రకాశ్ మాట్లాడుతూ చైతన్య పురి లో నివాసం ఉంటున్న డాక్టర్ శ్రీధర్ తమ్ముడు గోపాల్ ముక్కు క్యాన్సర్ తో బాధపడుతున్నాడు అని తెలుసుకుని వెంటనే స్పందించి రూ. 41,000 ఇవ్వడం జరిగింది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటాం అని అన్నారు.

## నెహ్రూ దార్శనిక నాయకుడు



విశ్వంభర, సిద్దిపేట : దేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ దార్శనిక నాయకుడని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. నెహ్రూ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని నెహ్రూ పార్కు వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ స్వాతంత్ర్య పోరాటయోధుడని, ప్రధానిగా దేశానికి మెరుగైన సేవలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి, గంప మహేందర్ రావు, ఖలిముద్దీన్, పూజల గోపికృష్ణ, తప్పేట శంకర్ రాములు, మీసం మహేందర్, ఎల్లం యాదవ్, గ్యాదరి మధు, గయాజుద్దీన్, వహాబ్, అజ్మత్, మంద పాండు, రజిని, సన, వనజ, బొగ్గు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు సిగ్గుచేటు

విశ్వంభర, చింతపల్లి : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామ పంచాయతీ పెండింగ్ బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కు తరలివెళ్లకుండా మంగళవారం చింతపల్లి పోలీసులు బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, యూత్ నాయకులు వందనపు ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను తక్షణమే చెల్లించాలిని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు ఎర్ర వెంకటయ్య, దాచేపల్లి మధు, మాసని పెద్దయ్య, ఎండీ ఖాలేద్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడులు నిలబడాలి.. చదువుల్లో అంతరాలు పోవాలి



విశ్వంభర, డిండి : డిండి మండల శాఖ బాధ్యులు తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో అంతరాలు లేని సమాజం కోసం ప్రజలందరూ పాటుపడతాం అనే సంకల్పంతో ముందుకు పోతున్న ప్రచార జాత రెండవ రోజు డిండి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంతరాలు లేని విద్య ఏర్పడాలంటే పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా ఇది సాధ్యమవుతుంది. కార్యక్రమానికి టి.ఎస్.యు.టి.యఫ్ మండల శాఖ అధ్యక్షులు రామారావు, కోశాధికారి శ్రీను, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎం ఖాజా రహమతుల్ల, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్యాంసుందర్, సీనియర్ నాయకులు తిరుపతయ్య, యాదయ్య, కార్యకర్తలు, నాగలక్ష్మి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జన్ను వంశ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నికకు ఆహ్వానం



విశ్వంభర, హనుమకొండ : గ్రేటర్ వరంగల్ మూడో డివిజన్ పైడిపల్లి లోని జన్ను వంశ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఏర్పాటు కోసం స్థానిక కార్పొరేటర్ జన్ను శీభారాణి అనిల్ కుమార్ లకు ఆహ్వానం పలికిన జన్ను వంశ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. జూన్ ఒకటో తేదీన ఆదివారం రోజున పైడిపల్లి లోని జెడ్పిఎస్సెస్ హైస్కూల్లో జరిగే సమావేశమునకు ముఖ్య అతిథులుగా మూడో డివిజన్ కార్పొరేటర్ జన్ను శీభారాణి అనిల్ కుమార్ లను ఆహ్వానించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బిషప్ డాక్టర్ జన్ను యిర్మీయా,జనరల్ సెక్రెటరీ. రెవ.డాక్టర్ జన్ను ప్రభాకర్ కన్వీనర్ జన్ను సొలోమోన్ ఫండ్ రైసింగ్ కమిటీ చైర్మన్ రెవ.జన్ను ఏసు పాదం ఉపాధ్యక్షులు జన్ను సొలోమోన్ పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపురం శివ శంకర్ జ్యోతి పెళ్లిరోజు అన్నదానం



విశ్వంభర, నార్కట్ పల్లి : నార్కట్ పల్లి మండల సీనియర్ జర్నలిస్ట్ సాక్షి విలేఖరి,ఎల్ఐసి సీనియర్ ఏజెంట్,ప్రజ్ఞాపురం శివశంకర్ జ్యోతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించినారు. మండల కేంద్రంలో దైద నాగరాజు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్య అన్న ప్రసన్న కార్యక్రమానికి తోడై మంగళవారం శివశంకర్ జ్యోతి దంపతులు పేద ప్రజలకి అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించినారు.

## గుంటకండ్ల సావిత్రమ్మ 12వ వర్ధంతి వేడుకలు



విశ్వంభర, నాగారం : సూర్యాపేట జిల్లా నాగారం మండలం తన స్వగ్రామ నాగారంలో మంగళవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సునీత తన తండ్రి రామచంద్రారెడ్డి నాగారం మండల మాజీ వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాలరమేష్ రెడ్డి సురేష్ రెడ్డి సునీత మహేష్ రెడ్డి అరుణ కుటుంబ సభ్యులతో కలిసి సావిత్రమ్మ సమాధి వద్ద పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో నాగారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కలేట్లపల్లి ఉప్పలయ్య తిరుమలగిరి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుండగానిఅంబయ్యగౌడ్ మాజీ ఎంపీపీ కూరమణి వెంకన్న బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు కలేట్లపెల్లిశోభన్ బాబు చిప్పలపల్లి సోమయ్య చిరంజీవి కన్నెబోయిన బద్రి మల్లేష్ కన్నెబోయినబాలమ్మ సైదులు యాదగిరి ఎల్లయ్య బాలు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




విశ్వంభర, సూర్యాపేట: సూర్యాపేట మే 27. గండూరి జానకమ్మ మెమోరియల్ గౌట్ హై స్కూల్ 20092010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఆ రోజుల్లో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా మార్చిన ప్రతి గురువుకు పేరుపేరునా శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. దీపక్ రెడ్డి, వెంకటరామ నరసయ్య , శ్రావణ్ కుమార్, అంజయ్య, నరహరి, పద్మ, రాములు, శివలింగయ్య, సంజీవరెడ్డి, శ్రీను. పూర్వ విద్యార్థులు డి. మహేష్, ఎస్కే నసీరుద్దీన్ బాబా, సీహెచ్ సాయి, పవన్, సందీప్, స్వాతి, శాంతి, జ్యోతి నాగజ్యోతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం



విశ్వంభర, మెదక్ : మెదక్ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్, మాజీ జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉట్ల వరప్రసాద్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో మన పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా, పనిచేయాలి. ఒకే కుటుంబంగా, ఒకే లక్ష్యంతో ముందుకెళ్లితే విజయం మన సొంతం అవుతుంది, అని అన్నారు..అంతేకాకుండా, పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామస్థాయిలో మండల స్థాయి వరకు కార్యకర్తలు పని చేయాలని వారు సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా నిబద్ధతతో పనిచేయాలి. ప్రతి ఓటర్లకు పార్టీ సిద్ధాంతాలు, గొప్పతనం వివరించాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు. 45

## ప్రతినెల మొదటి తారీకు నుంచి 15 వరకు రేషన్ సరుకులు



విశ్వంభర, రాప్తాడు : రాప్తాడు మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ విజయ కుమారి ప్రజల పక్షాన పతెలియచేయడం ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్2025 నుండి నిత్యవసర సరుకులు రేషన్ కలిగిన వారందరికీ మీ రాప్తాడు గ్రామము నందు గల స్టోర్ డీలర్ దగ్గర ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15 వ తేదీ వరకు ఉదయం 9.00 నుండి సాయంత్రం 6 వరకు గ్రామ ప్రజలు సరుకులు తీసుకొనవలెనని, MDU వెహికల్ ద్వారా నిత్య అవసర సరుకులు పంపిణి జరగదు అని సమాచార నిమిత్తం తెలియచేయడమైనది.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పట్టా అందజేత



విశ్వంభర, బడంగ్ పేట్ : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28 వార్డ్ డివిజన్ జనప్రియ కాలనీ లో ఇందిరమ్మ పక్కా ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 28వ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ అమృత నాయుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు , నందిని, అన్నపూర్ణ, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు, 28 వాట్ ఆఫీసర్ పరమేష్ పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున లబ్ధి చేకూర్చిన,మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, జిల్లా ఇన్చార్జి , ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## ఓ మహిళ 19ఏళ్ల ఎదురుచూపుకు మోక్షం

### కారుణ్యనియామకం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

### హోంశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామక ఉత్తర్వులు



**విశ్వంభర, హైదరాబాద్ :** గత 19 ఏళ్లుగా కారుణ్య నియామకం కోసం ఎదురు చూస్తున్న ఓ మహిళ కలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చింది. హోం శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామక ఉత్తర్వులు ఇచ్చి ఆ కుటుంబం లో సంతోషం నింపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వరంగల్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ బి.భీమ్ సింగ్ సర్వీస్ లో ఉండగా 24.09.1996లో ఎన్‌కౌంటర్ లో మరణించారు. తండ్రి మరణం నేపథ్యంలో కారుణ్య నియామకం కోసం ఆయన కూతురు బి. రాజ శ్రీ దరఖాస్తు చేసుకున్నారు. అయితే వివిధ సాంకేతిక కారణాలు చూపిస్తు గత ప్రభుత్వాలు ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించాయి. రాజ శ్రీ అనేక సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే రాజ శ్రీ సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నిబంధనలు సడలించైనా సరే ఉద్యోగం ఇవ్వాలని సీఎంవో అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో హోం శాఖలో జూనియర్ అసిస్టెంట గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాజ శ్రీ తన కుటుంబంతో కలిసి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన నాయకురాలు అహల్య భాయ్



**విశ్వంభర, హైదరాబాద్ :** అహల్య భాయ్ హోల్కర్ సమర్థవంతమైన నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని బీజేపీ నేత మాధవిలత అన్నారు. అనంతరం మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సమత ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని పద్మశాలి కళ్యాణ మండపంలో పద్మశాలి సేవా సంఘం,అఖిల భారత పద్మశాలి సంఘం సహకారంతో జరిగిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డితో కలిసి మాధవిలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాధవిలతా మాట్లాడుతూ హిందూ దేవాలయాల పరిరక్షణకు అహల్య భాయ్ హోల్కర్ చేసిన సేవలను మనం నిరంతరం గుర్తించుకోవాలని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు డాక్టర్ ఇన్ గౌతమ్ రావు లు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా జీవించిందని ఆయన పేర్కొన్నారు. మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సమత మాట్లాడుతూ 15 ఏళ్లకే రాజ్యాన్ని పరిపాలించడం మామూలు విషయం కాదని, అంత తక్కువ వయస్సులో రాజ్యాన్ని సమర్థవంతంగా పరిపాలించిందని సమత అన్నారు. మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక మాట్లాడుతూ అహల్య భాయ్ హోల్కర్ గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయ్యాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నోముల ప్రకాష్, గడ్డం జనార్ధన్, రమేష్, బొల్ల శివ, కోడె శ్రీనివాస్, గంజి రజిని, సునిత, అరుణ, సంతోషి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిలో అసెండ్ సర్వేల పాత్ర కీలకం

### - కలెక్టర్ అనుదీప్ దులిశెట్టి



**విశ్వంభర, హైదరాబాద్ :** భూభారతిలో అసెండ్ సర్వేల పాత్ర కీలకమని మంగళవారం హైదరాబాదు కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దులిశెట్టి పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసైన్డ్ సర్వేయర్ల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఐటిఐ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన 76 మంది దరఖాస్తులు చేకూర్చుకొని వారందరికీ 50 రోజులు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు..కలెక్టర్ అనుదీప్ దులిశెట్టి చేతుల మీదుగా శిక్షణ పత్రాలనుఅరుణ, రమేష్ అందుకున్నారు.

## గోవా నుంచి హైదరాబాద్ డ్రగ్స్ సరఫరా

### పోలీసులకు చిక్కిన నిందితుడు కరణ్ పర్మాకర్



**విశ్వంభర, హైదరాబాద్ :** గోవా నుంచి హైదారాబాద్‌కు డ్రగ్స్, ఓజీ కుష్ తీసుక వచ్చి హైదరాబాద్‌లో తన స్నేహితులకు అమ్మకాలు జరుపుతూ తాను వినియోగిస్తున్న కరణ్ పర్మామర్ అనే వ్యక్తి మంగళవారం రంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌కు పట్టుబడ్డాడు.పట్టుబడిన నిందితుడి వద్ద రూ.3లక్షల విలువ చేసే 19.36 గ్రాముల కోకైన్, రూ. 35 వేల విలువ చేసే 6.7 గ్రాముల ఓజీ కుష్‌లను ఏఈఎస్ జీన్ కిరణ్ టీమ్ పట్టుకున్నారని అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ తెలిపారు.పట్టుబడిన నిందితుడు కరణ్ కర్మామర్‌తోపాటు సంతోష్‌పై కేసు నమోదు చేశారు. నిందితుడిని, పట్టుకున్న కోకైన్, ఓజీ కుష్‌ను బాలనర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. కోకైన్ పట్టుకున్న కేసులో ఏఈఎస్ జీవన్ కిరణ్‌తోపాటు సీఐలు బాలరాజ్, సుబాష్‌చందార్‌రావుతోపాటు ఎస్సైలు రవి చల్లా, వెంకటేశ్వర్లు, అఖిల్ సిబ్బంది ఉన్నారు.

## రెండు కేసుల్లో గంజాయి పట్టివేత



**విశ్వంభర, హైదరాబాద్ :** అమీర్‌పేట్ గాంధీ నాచురోపతి ఆస్పత్రి, ధర్మ్, కర్మ్ రోడ్‌లో గంజాయి అమ్మకాలు జరుపుతున్న సమాచారంతో stf డీ టీమ్ సీఐ నాగరాజ్ టీమ్ కలిసి 1.1 కేజీల గంజాయిని పట్టుకున్నారు. నిందితుడు డోల మధుసూదాన్ గంజాయిని అమీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. మరో కేసులో 1.3 కేజీల గంజాయి పట్టుబడింది. శ్రీకాకుళంకు చెందిన అనిల్ కుమార్ అనే వ్యక్తి గంజాయి అమ్మకాలు జరుపుతుండగా డీ టీమ్ లీడర్ తిరుపతి యాదవ్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు. గంజాయితోపాటు నిందితుడిని ఎక్సైజ్ స్టేషన్ జూబ్లీ హిల్స్‌లో అప్పగించారు.

# కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలి

- ఎన్ కౌంటర్ లను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలి
- బూటకపు ఎన్ కౌంటర్ వల్లే శవాలను ఇచ్చేందుకూ భయం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**విశ్వంభర, హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభల రెండవ రోజు హసన్ పర్తి మండల కేంద్రంలో జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కేంద్రం చేసిన బూటకపు ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని కోరారు. చత్తీస్ ఘడ్ లో జరిగింది బూటకపు ఎన్ కౌంటర్ అయినందు వల్లనే నక్సల్ శవాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు భయపడుతున్నారని విమర్శించారు. ఈ దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులను పట్టుకోవడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని, అందుకే దేశ పౌరులైన మావోయిస్టులను చంపి ప్రధాని నరేంద్ర మోడీ సంబురాలు చేసుకుంటున్నారని అన్నారు. దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులతో చర్చలకు సిద్ధపడిన కేంద్రం ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరిపేందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. టెర్రరిస్టులకంటే మోదీకి కమ్యూనిస్టులంటేనే భయమని, అందుకు ఎన్ కౌంటర్ ల తరువాత శవాలను ఇచ్చేందుకూ భయపడుతున్నాడని అన్నారు. ఇటీవల కాలంలోనే వందల మంది మావోయిస్టులను చంపివేశారని, కమ్యూనిస్టులను తుదిచి పారేస్తానని మోదీ, అమిత్ షా ప్రగల్భాలు పలుకుతున్నారని, అలాంటి వారందరికి హిట్లర్, ముస్సోలిని గతే పడుతుందని హెచ్చరించారు. దేశంలో అన్ని ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలని, అందరూ ఏకమైతేనే ఎదుర్కొనే శక్తి బూర్జువా పార్టీలకు ఉండదని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ తో జత కట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని, అది కేసీఆర్ కు కవిత రాసిన లేఖతో స్పష్టం అయిందని అన్నారు. దేశంలో అంబానీ, ఆదానీలకు ఊడిగం చేసే మోదీతో జతకట్టేందుకు సిద్ధపడుతావా కేసీఆర్ అని ప్రశ్నించారు.

అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టులను బతికించుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని అన్నారు. ఎన్నో పార్టీ లు పుట్టి కనుమరుగు అయ్యాయని, ప్రజాప్రయోజనాలకే నిలబడి ఉండడం వల్లనే అధికారం లేకున్నా కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పాటు నిలబడిందని అన్నారు. సిపిఐ ఆవిర్భవించి ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి వందేళ్లు కావస్తుందని, వందేళ్ల ముగింపు బహిరంగ సభను ఖమ్మంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాలి: తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు..

రెండవ రోజు సిపిఐ మహాసభల సందర్భంగా జరిగిన ప్రతినిధుల సభను ప్రారంభించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని మార్చివేసే మను వాదాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. అలాగే ఆపరేషన్ కగార్ పేరుతో, వక్ఫ్ బిల్లు పేరుతో దాడి తీవ్రం చేస్తూ ముస్లింలు, క్రిష్టియన్ లను, కమ్యూనిస్టులను శత్రువులుగా చూస్తున్నారన్నారు. అందుకే దేశంలో అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో తలసరి ఆదాయం పెరిగిందని, ప్రపంచంలో మన దేశం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, తప్పుడు లెక్కలు చెబుతున్నారని, దొంగ లెక్కలు, మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశంలో పేదల సంపద రెట్టింపు కాలేదని, కేవలం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయమే పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మన పాత్ర ఉందని, అసెంబ్లీ లో సిపిఐకి ఒక్క ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ప్రజల సమస్యలపై గళమెత్తడంలో ముందున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ ను రాష్ట్ర రెండో రాజధానిగా ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీ లో తీర్మానం చేయాలని, హైదరాబాద్ మాదిరిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ రావాలని, సాఫ్ట్ వేర్ కంపెనీలు రావాలని, స్థానికులకు ఉద్యోగాలు రావాలన్నారు. వీటి సాధన కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన సిపిఐని బలోపేతం చేసి ఉద్యమాలు నిర్మించాలని కోరారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ హసన్ పర్తి మండలంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. మండలంలో ఎందరో కమ్యూనిస్టు వీరులు ప్రజల కోసం పోరాడి అమరులయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఇప్పటి వరకు పార్టీ నిర్వహించిన కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రతినిధుల సభను ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత సిపిఐ జిల్లా మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిపిఐ పతాకాన్ని సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి ఎగురవేశారు. ఈ మహాసభకు అధ్యక్షవర్గంగా మంచాల రమాదేవి, బత్తిని సదానందం, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, ఒట్టూరి ప్రణీత్ గౌడ్, వేల్పుల సారంగపాణి, మాలోతు శంకర్ వ్యవహరించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా,పనాస ప్రసాద్, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎన్. అశోక్ స్టాలిన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్




**విశ్వంభర, హైదరాబాద్ :** టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని టీజీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులతో యాజమాన్యం మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆయన వెల్ఫేర్ బోర్డు సభ్యుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి నెల ఒకటో తేదిన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్ మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన 2350 మంది సిబ్బంది కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామని వివరించారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలిచ్చామని వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి హెల్త్ టెస్ట్ లు చేశామని, ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పనిభారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ లో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగుల, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవని అన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగానూ, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని వివరించారు.యాజమాన్యానికి, సిబ్బందికి వెల్ఫేర్ బోర్డు సభ్యులు అనుసంధానకర్తల్లాగా పనిచేయాలని సూచించారు. ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి స్వేచ్ఛగా తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ బోర్డు సభ్యులు ఇచ్చిన విలువైన సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, ఖుష్రోషా ఖాన్, సొలోమన్, వెంకన్న, రాజశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్వోడీలు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం సామాజిక ఉద్యమంగా నిర్వహించాలి : మంత్రి కొండా సురేఖ



**విశ్వంభర, హైదరాబాద్ :** 2025 సంవత్సర వన మహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతున్నది... ఈ ఏడాది అందుకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఎంఏయూడీ సెక్రటరీ టీ కే శ్రీదేవి, ప్రియాంక వర్గీస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అటవీ, ఇతర శాఖ అధికారుల ఆధ్వర్యంలో జూన్ మొదటి వారం నుండి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్న లక్ష్యంతో అధికారులు సిద్ధం చేసిన పీపీటీనీ మంత్రి సురేఖకి వీక్షించారు. అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు వన మహోత్సవం కింద పకడ్బందీ కార్యచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.... అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని మంత్రి సురేఖ ఆదేశించారు.జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషధ మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలన్నారు. వనజీవి రామయ్య వంటి మహనీయుల కుటుంబీకులను సన్మానం చేయాలని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.


## ఎడ్ల నారాయణరెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామానికి చెందిన ఎడ్ల కృష్ణారెడ్డి తండ్రి ఎడ్ల నారాయణ రెడ్డి మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వెల్లంకి గ్రామంలో నారాయణరెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, జిల్లా నాయకులు బద్దుల రమేష్, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల శ్రీధర్ రెడ్డి, పాశం సతీష్ రెడ్డి, పర్నె కృష్ణారెడ్డి, జింకల అశోక్, ఠాకూర్ రమేష్ పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమ కారులకు

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను గుర్తించి తగిన న్యాయం చేయాలని పలువురు తెలంగాణ ఉద్యమ కారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమ కారులు ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాలను ఆదుకోవడంలో గత ప్రభుత్వం ఆదుకోలేదని, కాని ఎన్నికల ముందు ఉద్యమ కారులను ఆదుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తూ ఉద్యమకారులు, వారి కుటుంబ సభ్యులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరిపార్కు ధర్నా చౌక్ లో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఉద్యమ కారుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరహారదీక్షకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమ కారుల పెద్ద సంఖ్యలో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరాహారదీక్షలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ ఉద్యమ కారుడు డాక్టర్ చెరుకు సుధాకర్, గద్దర్ తనయుడు సూర్యం తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ ప్రఫూల్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి, బత్తుల సోమయ్య, క్రిస్టోఫర్, వైస్ చైర్మన్ తుల్లారెడ్డి, అన్వర్ పటేల్, గోక పద్మ, బుజ్జి మహిళా అధ్యక్షురాలు కోతి మాధవి, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ కారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి 200 గజాల ఇంటి స్థలంతోపాటు నాలుగు గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు రూ.30 వేల గౌరవ వేతనాన్ని ప్రతినెలా చెల్లించాలని డిమాండ్ చేశారు. మలిదశ ఉద్యమంలో అమరులూన 1200 మందిలో గత ప్రభుత్వం గత కొంత మందికి సహాయం చేసి మిగతా వారిని విస్మరించారని వారు ఆరోపించారు. వంద ఎకరాలలో అమరుల స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కారులు ఆర్థికంగా, మానసికంగా అన్ని రకాలుగా నష్టపోయారు కాబట్టి 50 శాతం సబ్సిడితో కూడిన కోటి రూపాయల రుణాన్ని వ్యాపారం నిమిత్తం ప్రభుత్వమే నేరుగా అందించాలన్నారు. తెలంగాణలో ప్రతి జిల్లాలో అమరులైన ఉద్యమ కారులకు స్మారక భవనం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమ కారులు పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి



**విశ్వంభర, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, అధ్యక్షుడు మంద రవికుమార్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే అమరణ నిరహరదీక్ష చేపడతామని వారు హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా మోసం చేయడంతో ఇప్పటివరకు దాదాపు 90 మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నారని వారు ఆరోపించారు. ఆటోడ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 25వ తేది నుంచి మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రారంభమైన ఆటో రథయాత్ర ముగింపు సందర్భంగా మంగళవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ఆటో ఆకలి కేకల మహాసభను నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్య అతిథులుగా హాజరైన గాజుల ముఖేష్ గౌడ్, మంద రవికుమార్లు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇస్తామన్న సంవత్సరానికి రూ.12 వేలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 8 వేలు ఉన్న ఇన్సూరెన్స్ రూ. వెయ్యికి తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఓలా, ఊబర్, రాపిడో, సంస్థ ద్వారా అక్రమంగా నడుస్తున్న టూ వీలర్సు వెంటనే నిషేదించి ఆటోడ్రైవర్లకు ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ఏరియాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలను అరికట్టి వడ్డీ స్లాబ్ సిస్టమ్ను తొలగించి బ్యాంకుల సిస్టం అమలు చేయాలని వారు డిమాండ చేశారు. గ్రేటర్ హైదరాబాద్లో ఆటో మీటర్ల రేట్లను పెంచి ఆటోకు స్టేట్ పరిమిత ఇవ్వాలని అన్నారు. 7.5 లక్షల మంది ఉంది ఆటో కార్మిక రంగాన్ని అతిపెద్ద రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమగా గుర్తించి ఆటో కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేయి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆటో బీమాను ఏర్పాటు చేసి, ఐదు లక్షల బీమా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఆటోడ్రైవర్ల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లందరికీ కలిసి పెద్ద ఎత్తున అమరణ నిరహారదీక్ష చేపడతామని వారు హెచ్చరించారు. ఈ ధర్నాలో బీఆర్ టియు ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య. భిఎంఎస్ ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి హబీబ్, టియుసిఐ నాయకులు ఉయ్యాల ప్రవీణ్, తదితర ఆటో కార్మిక నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక విద్యార్థి జీవితాన్ని నాశనం చేస్తారా..? బాంబే హైకోర్టు ఆగ్రహం



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** ఒక విద్యార్థిని అరెస్టు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వంపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమె జీవితం నాశనం చేస్తారా..? అని ప్రశ్నించింది. ఇంతకీ ఏం జరిగిందంటే..? మహారాష్ట్రలో పుణెలోని ఒక ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతోన్న 19 ఏళ్ల విద్యార్థిని.. ఆపరేషన్ సిందూర్‌పై పోస్టు పెట్టింది. అది విమర్శనాత్మకంగా ఉండటంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. తర్వాత ఆమెను పుణెలోని ఎరవాడ జైల్లో ఉంచారు. దీనిపై ఆ విద్యార్థిని హైకోర్టును ఆశ్రయించారు. సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయని ఈ పిటిషన్‌ను వెంటనే విచారించాలని ఆమె తరఫు న్యాయవాది అభ్యర్థించారు. దీనిని పరిగణనలోకి తీసుకునేందుకు హైకోర్టు ధర్మాసనం అంగీకరించింది. ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమెను విడుదల చేయాలని ఆదేశించింది. తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసినంత మాత్రాన అరెస్టు చేయలేరని అసహనం వ్యక్తంచేసింది. ''ఇదేం ప్రవర్తన..? ఒక విద్యార్థి జీవితాన్ని నాశనం చేస్తున్నారా..? ఆమెను వివరణ కోరారా..?'' అని ప్రశ్నలు వేసింది. ఇక ఆమె పోలీసుల భద్రతతో పరీక్షలకు హాజరుకావొచ్చని కళాశాల తరఫు న్యాయవాది వినిపించిన వాదనను తోసిపుచ్చింది. ఆమె నేరస్థురాలు కాదని పేర్కొంది.

# మహానాడుకు హాజరైన ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ



**విశ్వంభర, కడప:** కడప గడపలో మొదటిసారి జరుగుతున్న పసుపు పండుగ మహానాడు తొలిరోజు విజయవంతంగా ముగిసిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. మహానాడులో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు. తొలిరోజు ప్రతినిధుల సభలో ఆరు అంశాలపైన చర్చలు జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యకర్త అధినేత అనే విధంగా పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించే విధంగా ఈ మహానాడులో 6 తీర్మానాలు ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందని సభకు వచ్చిన ప్రతినిధులు నాయకులు స్పష్టం చేశారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్ పొడిగింపు




**విశ్వంభర, అమరావతి:** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అఖిల భారత సర్వీసు నిబంధనల ఉల్లంఘనపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం అతన్ని సస్పెండ్ చేసింది. సంజయ్‌పై వచ్చిన అభియోగాల విచారణపై ఏర్పాటైన కమిటీ సిఫార్సులతో 2024 డిసెంబరు 3న సస్పెండ్ చేస్తూ ఆదేశాలు వెలువరించింది. ఆ తర్వాత సస్పెన్షన్‌ను 2025 మే 31 వరకు పొడిగించింది. ఆ సస్పెన్షన్‌ను ఈ ఏడాది నవంబర్ వరకు మరోసారి పొడిగిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి.

# ఇకపై ప్రభుత్వ అధికారిక వేడుకగా ఎన్టీఆర్ జయంతి..

### ఉత్తర్వులు విడుదల

**విశ్వంభర, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి మే 28ని ఇకపై ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వేడుకల్లో ఎన్టీఆర్ సేవలను గుర్తుచేసుకోవడం, ఆయన చేసిన రాజకీయ, సామాజిక సంస్కరణలను ప్రజలకు వివరించడం జరుగుతుంది. ఎన్టీఆర్ జయంతిని అధికారికంగా గుర్తించి, ఆయన స్ఫూర్తిని కొనసాగించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు.



# డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలు

### సినిమా థియేటర్లలో అధికారుల తనిఖీలు

**విశ్వంభర, కాకినాడ:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. ఆర్డీవో, ఎమ్మార్వో, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కాకినాడ సినిమారోడ్డులో చాణక్య, చంద్రగుప్త థియేటర్లలో తనిఖీలు నిర్వహించారు. పెద్దపూడి, కాజులూరు, తాళ్లరేవు, కరప, కాకినాడ, కాకినాడ రూరల్ ఎమ్మార్వోలు తనిఖీల్లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సినిమాహాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్.. సినిమాలు హాళ్ల బంద్ ప్రకటన, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పలు కీలక సూచనలు చేశారు.

**తినుబండారాల ధరలపై విచారణ చేపట్టండి..**

టికెట్ ధర కంటే సినిమా హాళ్లలో పాప్‌కార్న్ సహా ఇతర తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాటి వాస్తవ ధరలు.. ప్రస్తుతం ఎంతకు విక్రయిస్తున్నారు.. అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్స్‌లు,



సింగిల్ స్క్రీన్స్‌లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోనూ గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని అభిప్రాయపడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యా పెరిగి, పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం మెరుగవుతుందన్నారు. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. ఈనేపథ్యంలో అధికారులు రంగంలోకి దిగి థియేటర్లలో తనిఖీలు చేపట్టారు.

# జ్యోతి మల్హోత్రా గ్యాడ్జెట్లలో 12టెరా బైట్ల డేటా!

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తోందన్న ఆరోపణలపై అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సంబంధించి మరో విషయం వెలుగులోకి వచ్చింది. తనతో టచ్‌లో పాక్ అధికారులు ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్‌తో కలిసి పనిచేస్తున్నారని జ్యోతికి తెలుసని దర్యాప్తుతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. కానీ ఆమె భయపడకుండా ఆ సంప్రదింపులు కొనసాగించారని పేర్కొన్నాయి. ఆమె ల్యాప్‌టాప్, ఫోన్‌లోని సమాచారం ఆధారంగా ఈ విషయాన్ని వెల్లడించాయ.

గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన జ్యోతి ల్యాప్‌టాప్, ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపారు. వాటిల్లో అప్పటికే తొలగించిన సమాచారాన్ని అధికారులు రికవరీ చేశారని, అదంతా 12టెరాబైట్ల మేర ఉందని సమాచారం. ఈ కేసులో మరిన్ని ఆధారాల కోసం ఆ డేటాను స్కాన్ చేస్తున్నారు. తాను ఐఎస్ఐకు సంబంధించిన వ్యక్తులతో మాట్లాడుతున్నానని తెలిసే, కాంటాక్ట్ కొనసాగించారని ఆ సమాచారం ఆధారంగా ప్రా-



థమికంగా గుర్తించారు. జ్యోతి నలుగురు పాక్ ఐఎస్ఐ ఏజెంట్లతో నేరుగా మాట్లాడిందని, వారిలో డానిష్, అహ్సన్, షాహిద్ ఉన్నారని ఆ వర్గాలు వెల్లడించాయి. ఐఎస్ఐలో ఆ ఏజెంట్ల హోదాలు, ఉద్యోగాలు ఏంటో ధ్రువీకరించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక..జ్యోతి మల్హోత్రాకు పాక్‌లో ఆరుగురు వ్యక్తులు ఏకే 47లతో భద్రత కల్పించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. వారు ధరించిన జాకెట్లపై ''నో ఫియర్'' అని రాసి ఉన్నట్లు కనిపించింది. ఇక, 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో తొలిసారి డానిష్ పరిచయం అయ్యాడని వెల్లడించింది. పాక్ హైకమిషన్ కార్యాలయానికి వీసా కోసం వచ్చే వారిని ట్రాప్ చేసి వారిని డానిష్ గూఢచర్యానికి వాడుకొనేవాడని.. యూట్యూబర్ జ్యోతి కూడా వీసా కోసం వెళ్లగా ఆమెను ట్రాప్ చేశాడని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇంతకాలం పోలీస్ రిమాండ్‌లో ఉన్న జ్యోతిని కోర్టు నిన్న 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పంపింది. పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్ (Spy Network)పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. కొన్ని వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 10 మందికిపైగా అరెస్టయిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# భారత స్టాండర్డ్‌లు ప్రపంచ ప్రామాణికంగా మారుతున్నాయి

### నాదెండ్ల మనోహర్

**ఢిల్లీ:** భారత స్టాండర్డ్‌లు ఇప్పుడు ప్రపంచ ప్రామాణికంగా మారుతున్నాయని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. 2014-15లో భారత్‌లో కేవలం 2,000 స్టాండర్డ్స్ మాత్రమే ఉన్నాయని.. 2025 నాటికి ఆ సంఖ్య 23,000లకు చేరిందన్నారు. ప్రమాణీకరణ సంఖ్యను 55వేలకు పెంచడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారత్ తయారు చేసిన స్టాండర్డ్స్ 95 శాతం హార్మొనైజ్డ్‌గా గుర్తింపు పొందాయని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సమన్వయం చేశారని వివరించారు. హాల్ మార్కింగ్ విషయంలో గణనీయమమైన అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 371 జిల్లాల్లో బంగారం హాల్ మార్కింగ్ అమలులో ఉందన్నారు. దేశ వ్యాప్తంగా విస్తరణలో భాగంగా ప్రతి జిల్లాలో హాల్ మార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. త్వరలో బులియన్ హాల్ మార్కింగ్ ప్రారంభిస్తామని, వెండి ఆభరణాలపై హాల్ మార్కింగ్ కోసం విధాన ప్రకటన చేస్తామని కేంద్రమంత్రి తెలిపారని నాదెండ్ల మనోహర్ చెప్పారు. భారత దేశంలో ప్రమాణాల పరిరక్షణ, నాణ్యత నియంత్రణ, వినియోగదారుల న్యాయ హక్కుల పరిరక్షణలో బీఐఎస్ పాత్ర స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు.




## ముంబై ఎయిర్ పోర్టుకు మరోసారి బెదిరింపులు..

# వారంలో ఇది రెండోసారి

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి బాంబు బెదిరింపు వచ్చింది. మంగళవారం ముంబై పోలీసులకు బెదిరింపు కాల్ వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బెదిరింపు కాల్ వచ్చిన వెంటనే అధికారులు భద్రతను పెంచారు. బాంబు స్క్వాడ్ బృందాలు, అధికారులు ఎయిర్ పోర్టులో తనిఖీలు చేపట్టారు. అయితే, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని పేర్కొన్నారు.

**వరుసగా రెండోసారి..**

కాగా.. ముంబై విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం వారంలో ఇది రెండోసారి. మే 17న ఎయిర్ పోర్టు, ఐకానిక్ తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ కు పేలుళ్ల హెచ్చరికలు వచ్చాయి. పేలుళ్ల హెచ్చరికతో పోలీసులకు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. 2001 పార్లమెంట్ దాడి సూత్రధారి అఫ్జల్ గురు మరణశిక్ష అన్యాయమని అందులో పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ నెల ప్రారంభంలో మహారాష్ట్ర సచివాలయానికి కూడా బాంబు పేలుడు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. మరోవైపు, మే 7న



ఇండిగో విమానంలో (6E 6382) పేలుడు పదార్థం ఉందని కాల్ వచ్చింది. ఆ తర్వాత అది మోసమని తేలింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీంతో, భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి. ఉద్రిక్తతల వేళ ముంబైలో హైఅలెర్ట్ ప్రకటించారు. ఇలాంటి వేళ వరుస ఘటనలు కలకలం రేపుతున్నాయి.

# ఉరసాకు ఎకరం 99పైసలకు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం: మంత్రి లోకేశ్



**విశ్వంభర, కడప:** ఉరసా సంస్థకు 99 పైసలకు ఎకరా భూమి ఇచ్చినట్టు జగన్ నిరూపిస్తే.. రాజీనామాకు తాను సిద్ధమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సవాల్ చేశారు. టీసీఎస్‌కు 99 పైసలకు ఇచ్చాం, ఉరసాకు మార్కెట్ ధరకే భూములు ఇచ్చామని తెలిపారు. విశాఖలో 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తోందని వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో జగన్ వైఖరి దొంగే.. దొంగ దొంగ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.రాష్ట్రానికి ఇక పరిశ్రమలు వస్తాయే కానీ.. ఒక్కటి కూడా బయటకు పోదని స్పష్టం చేశారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోవటానికి ఏపీలో ఇప్పుడు వైకాపా ప్రభుత్వం లేదన్నారు. పార్టీ తనకు ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన అందరికీ పదవులు వస్తాయని, పదవులు రాలేదని నేతలు అలకబూనడం మానేయాలని హితవు పలికారు. తాను విద్యాశాఖ మంత్రి అయ్యాక ఏపీలో ఏ ఒక్క పాఠశాల కూడా మూసివేయలేదన్నారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని వైకాపా నేతలు కళ్లు తెరిచి చూడాలన్నారు.

# టీడీపీ 'మహానాడు' వేడుక విజయవంతం కావాలి

### డిప్యూటీ సీఎం పవన్



**విశ్వంభర, అమరావతి:** 'మహానాడు' ఈ పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది తెలుగుదేశం పార్టీనే అని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడిపోయింది ఏటా జరిగే ఈ వేడుక అని పేర్కొన్నారు. ''రాయలసీమ గడ్డపై కడపలో అంగరంగ వైభవంగా మహానాడు చారిత్రక రాజకీయ పండుగ నేడు ప్రారంభమైన శుభవేళ నా పక్షాన, జనసేన పార్టీ పక్షాన తెదేపా జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ, తెలంగాణలో పార్టీకి రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులుకు శుభాభినందనలు.ప్రజాసేవ, ప్రజా ప్రయోజనమే పరమావధిగా జరుగుతున్న ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కార్యకర్తే అధినేత, యువ గళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండగా వంటి అంశాలపై ఈ మహానాడులో చర్చించి.. అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయం. పసుపు వర్ణంతో ముస్తాబైన మహానాడు ప్రాంగణం శోభాయమానంగా కనువిందు చేస్తోంది. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'' అని పవన్ కల్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గోదావరిలో ముగ్గురు యువకులు గల్లంతు

**విశ్వంభర, అల్లవరం:** జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. తూర్పు-గోదావరి జిల్లాలోని పి.గన్నవరం మండలం ఆచంట మండలం రావి లంక వద్ద వశిష్ఠ గోదావరిలో నాగుల్లంక గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. ఈ రోజు(మంగళవారం) ఐదుగురు యువకులు గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ముగ్గురు గోదావరి నీటిలో మునిగి పోయినట్లు చెబుతున్నారు. వారి బట్టలు సెల్ ఫోన్లు గోదావరి వద్ద గుర్తించారు. వారితో పాటు వెళ్లిన ఇరువురు తిరిగి వెళ్లిపోయినట్లు చెబుతున్నారు. మునిగిపోయిన వారిలో సానబోయిన సూర్యతేజ, నీతి పూడి పవన్ కుమార్, కేతా ప్రవీణ్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈ ఓటమి మాకు ఓ మేల్కొలుపు

**హార్దిక్ పాండ్య**

**విశ్వంభర, స్పోర్ట్స్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సోమవారం ముంబయి ఇండియన్స్ , పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లకు ఏడు వికెట్లు నష్టపోయి 184 పరుగులు చేసింది. దీనికి బదులుగా పంజాబ్ 18.3 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇలా ఈ పోరులో పంజాబ్ కింగ్స్ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య స్పందించాడు.‘ఈ ఓటమి మాకు ఓ మేల్కొలుపులాంటిది. జట్టు 20 పరుగులు తక్కువ చేసింది. టోర్నీలో ఇంతవరకు చాలా చక్కగా ఆడాం. కానీ, ఈ మ్యాచ్‌లో మాత్రం మా ఉత్తమ ఆటతీరును ప్రదర్శించలేదు. ఐపీఎల్ అంటేనే ఇలా ఉంటుంది. ముంబయి ఇండియన్స్ అయిదు టైటిల్‌స్‌ను గెలిచింది. ఇది అంత తేలికైన విషయం కాదు. యాక్సిలరేటర్ మీద నుంచి మనం కాలు తీస్తే.. ప్రత్యర్థులు గెలవడానికి ప్రయత్నిస్తారు. ఇదో చిన్న తప్పిదం. ఈ ఓటమి నుంచి మేము చాలా నేర్చుకుంటాం’ అని హార్దిక్ పాండ్య అన్నాడు. అలాగే తమ బౌలింగ్ దళం ప్రదర్శన గురించి కూడా హార్దిక్ మాట్లాడాడు. ‘మా బౌలర్లు పూర్తి శక్తిసామర్థ్యాల మేరకు ప్రదర్శన చేయలేదు. కొన్ని పేలవమైన బంతులను సంధించారు. మరికొన్ని చక్కటి బంతులకు కూడా పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లు పరుగులు రాబట్టారు. మొత్తానికి మా బౌలింగ్‌లో వైఫల్యాలను వారు చక్కగా ఉపయోగించుకున్నారు’ అని విశ్లేషించాడు.



## ఆర్సీబీ మ్యాచ్‌లను సమర్థంగా ముగించాలి



**రాబిన్ ఉతప్ప**

**విశ్వంభర, స్పోర్ట్స్:** ప్లేఆఫ్స్ వేళ.. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప ఆర్సీబీకి పలు కీలకమైన సూచనలు చేశాడు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, బెంగళూరు తమ లోపాలను అధిగమించాలని సలహా ఇచ్చాడు. ఆర్సీబీ.. లఖ్‌నవూ సూపర్ జెయింట్‌స్‌తో మంగళవారం తలపడనుంది. లీగ్ దశలో బెంగళూరుకు ఇదే చివరి మ్యాచ్. ఈ పోరులో విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచే అద్భుత అవకాశం ఆర్సీబీని ఊరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్లేఆఫ్స్‌నకు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రధాన లోపాల గురించి రాబిన్ ఉతప్ప మాట్లాడాడు. అలాగే ఫైనల్ పోరులో ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ తలపడతాయని జోస్యం చెప్పాడు. ‘ఈ ఐపీఎల్ ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ తలపడతాయని నేను ముందు నుంచే చెబుతున్నా. బెంగళూరు జట్టు బ్యాటర్లు వేగంగా బ్యాటింగ్ చేస్తున్నారు. బౌలర్లు చక్కటి బంతులు సంధిస్తున్నారు. వారు ఇదే కొనసాగిస్తూ.. మ్యాచ్‌లను తమకు అనుకూలంగా ముగించడం నేర్చుకోవాలి. ఛేజ్ మాస్టర్‌గా పేరున్న విరాట్ కోహ్లీ (Virat Kohli) 20 ఓవర్లపాటు బ్యాటింగ్ చేయాలి. అతడు అలా చేయగలిగితే ప్రత్యర్థి జట్లు తప్పకుండా ఒత్తిడికి గురవుతాయి’ అని ఉతప్ప అన్నాడు. జోష్ హేజిల్ వుడ్ తిరిగి జట్టుతో చేరడం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మేలు చేస్తుందని అతడు అభిప్రాయపడ్డాడు. ‘జోష్ హేజిల్ వుడ్ తిరిగి రావడం ఆర్సీబీకి నిజంగా శుభవార్తే. భువనేశ్వర్ కుమార్‌కు కూడా ఇది మంచి పరిణామమే. యశ్‌దయాళ్ డెత్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేస్తున్నాడు. గత మ్యాచ్‌లో సుయాశ్ విఫలమయ్యాడు. కానీ అతడు తిరిగి లయను అందుకుంటే.. మళ్లీ ప్రత్యర్థులకు ప్రమాదకరంగా మారతాడు. కృనాల్ పాండ్య కూడా చక్కగా బౌలింగ్ చేస్తున్నాడు’ అని రాబిన్ ఉతప్ప విశ్లేషించాడు.ఇప్పటి వరకు 13 మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ ఎనిమిదింట్లో విజయం సాధించింది. ప్రస్తుతం 17 పాయింట్లతో పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. లఖ్‌నవూ సూపర్‌కింగ్స్‌తో బుధవారం జరగనున్న మ్యాచ్‌లో గెలిస్తే.. బెంగళూరుకు లీగ్‌దశను టాప్ 2లో ముగించే అవకాశం ఉంది.



### ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో
## గుల్వీర్ సింగ్‌కు స్వర్ణం

**విశ్వంభర, క్రీడలు:** భారత స్టార్ రన్నర్ గుల్వీర్ సింగ్ ఆసియా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించాడు. పురుషుల 10 వేల మీటర్ల రేసును 28 నిమిషాల 38.63 సెకన్లలో ముగించి ఈ మెడల్ అందుకున్నాడు. ఈ క్రమంలోనే గుల్వీర్ జాతీయ రికార్డు కూడా నెలకొల్పాడు. ఇక, మెబుకి సుజుకీ (జపాన్) 10 వేల మీటర్ల రేసును 28 నిమిషాల 43.84 సెకన్లతో ముగించి రజత పతకం సాధించాడు. ఆల్బర్ట్ కిబిచి రోప్ (బహ్రెయిన్) 28 నిమిషాల 46.82 సెకన్లతో కాంస్య పతకం గెలుచుకున్నాడు. గుల్వీర్ సింగ్ మరో పతకం సాధించే అవకాశం కూడా ఉంటుంది. మే 30న జరిగే పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో అతను పాల్గొననున్నాడు. 5 వేల మీటర్ల రేసులో గుల్వీర్‌కు మంచి రికార్డు ఉంది.

**20 కి.మీ.నడకలో కాంస్యం..**

పురుషుల 20 కి.మీ నడకలో సెర్విన్ సెబాస్టియన్ (1 గంట 21 నిమిషాల 13.60 సెకన్లు) కాంస్యం సాధించాడు. చైనాకు చెందిన వాంగ్ జావోజావో (1 గంట 20 నిమిషాల 36.90 సెకన్లు) స్వర్ణ పతకం అందుకోగా.. జపాన్‌కు చెందిన కెంటో యోషికావా (1 గంట 20 నిమిషాల 44.90 సెకన్లు) రజతం దక్కించుకున్నాడు. మహిళల జావెలిన్‌త్రోలో అన్నురాణి త్రుటిలో కాంస్యం పతకం చేజార్చుకుంది. అన్నురాణి బెస్ట్ త్రో 58.30 మీటర్లు కాగా.. 64 సెంటీమీటర్ల తేడాతో నాలుగో స్థానంలో నిలిచి మెడల్‌ను మిస్ చేసుకుంది. జపాన్‌కు చెందిన సే టకేమోటో (58.94 మీటర్లు) కాంస్య పతకం సాధించింది. సు లింగ్డాన్ (చైనా.. 63.29 మీటర్లు) స్వర్ణం, మోమోన్ ఉడా (జపాన్.. 59.39 మీటర్లు) రజత పతకాలు అందుకున్నారు.

## మరో రెండు రికార్డులకు అడుగు దూరంలో విరాట్ కోహ్లీ

**విశ్వంభర, స్పోర్ట్స్:** ఛేజింగ్ మాస్టర్ విరాట్ కోహ్లీని ఐపీఎల్‌లో మరో రెండు రికార్డులు ఊరిస్తున్నాయి. ప్రస్తుతం వాటికి కోహ్లీ కేవలం అడుగు దూరంలోనే ఉన్నాడు. ఈ సీజన్‌లోనే వాటిని సాధించే అద్భుత అవకాశం అతడి ముందు ఉంది. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఆర్సీబీ తరఫున 12 ఇన్నింగ్స్‌ల్లో 548 రన్స్‌తో విరాట్ కోహ్లీ అత్యధిక పరుగుల వీరుడిగా కొనసాగుతున్నాడు. మరో 24 పరుగులు చేస్తే టీ20ల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున 9,000 పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలుస్తాడు. ఐపీఎల్‌లో 256 ఇన్నింగ్స్‌లో 8,552 పరుగులు చేసిన కోహ్లీ, సీఎల్‌టీ20 (ఛాంపియన్ లీగ్ టీ20)లో 14 ఇన్నింగ్స్‌లో 424 రన్స్ సాధించాడు. మొత్తంగా ఆర్సీబీ తరఫున 270 ఇన్నింగ్స్‌ల్లో 8,976 పరుగులు చేశాడు. ఈ మైలురాయిని బుధవారం లఖ్‌నవూ సూపర్ కింగ్స్‌తో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు జరిగే మ్యాచ్‌లోనే సాధించే అవకాశం ఉంది. అలాగే విరాట్ కోహ్లీ మరో అర్ధశతకం బాదితే, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు బాదిన బ్యాటర్‌గా నిలిచే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు 62 అర్ధశతకాలతో డేవిడ్ వార్నర్‌తో సమానంగా ఉన్నాడు. విరాట్ ఈ సీజన్‌లో ఇప్పటికే ఏడు హాఫ్‌సెంచరీలు సాధించాడు. ఇంతకు ముందు 2016 సీజన్‌లో 11, 2023 సీజన్‌లో 8 అర్ధశతకాలు బాదాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ప్రస్తుతం ఆర్సీబీ 17 పాయింట్లో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియన్ పేసరైన జోష్ హేజిల్‌వుడ్ తిరిగి జట్టులో చేరనున్నాడు. ప్లేఆఫ్స్ నేపథ్యంలో బెంగళూరుకు ఇది నిజంగా శుభవార్తే. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో మంచి నెట్‌రన్‌రేట్‌తో విజయం సాధిస్తే ఆర్సీబీ పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్‌ను (Punjab Kings) వెనక్కి నెట్టి మొదటిస్థానంలోకి దూసుకువెళ్లే అవకాశం ఉంది.



## కెప్టెన్సీ విషయంలో గిల్ కన్నా.. పంత్‌కే నా ఓటు

**వీరేంద్ర సెహ్వాగ్**

**విశ్వంభర, స్పోర్ట్స్:** టెస్ట్ కెరీర్‌కు రోహిత్ శర్మ వీడ్కోలు పలికిన అనంతరం ఆ బాధ్యతలు శుభ్‌మన్ గిల్‌కు దక్కాయి. రిషభ్ పంత్‌ను వైస్‌కెప్టెన్‌గా సెలెక్టర్లు ఎంపిక చేశారు. జూన్ 20 నుంచి టీమ్‌ఇండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా ఐదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీకి ఇది పరీక్షే. నిజానికి జస్ప్రీత్ బుమ్రానే సారథి పదవి వరించేది. కానీ, ఫిట్‌నెస్ సమస్యలు, వర్క్‌లోడ్ వంటి కారణాలతో సెలక్టర్లు కేఎల్ రాహుల్ , రిషభ్ పంత్‌ను కాదని శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గుచూపారని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అన్నాడు. దీనిపై భారతజట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ మాత్రం దీనిపై భిన్నాభిప్రాయం వ్యక్తం చేశాడు. ‘కెప్టెన్సీకి గిల్ సెకండ్ బెస్ట్ ఆప్షన్. ఫిట్‌నెస్ సమస్యల వల్ల తుదిజట్టులో ఆడలేని వారికి సారథ్య బాధ్యతలు ఎలా అప్పగిస్తారు. అందుకే సెలెక్టర్లు గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు’ అని మనోజ్ తివారీ విశ్లేషించాడు. ఈ వ్యాఖ్యలను వీరేంద్ర సెహ్వాగ్ సమర్థిస్తూనే... కెప్టెన్సీ విషయంలో మాత్రం తన ఓటు రిషభ్‌పంత్‌కే అన్నాడు. ‘ఈ ఒక్క సిరీస్ కోసం అయితే బుమ్రాను కెప్టెన్‌గా నియమించొచ్చు. దీంతో ఏ ఇబ్బందీ లేదు. కానీ, దీర్ఘకాలానికి సంబంధించి మాత్రం ఈ నిర్ణయం సరైంది కాదు. ఎందుకంటే భారతజట్టు ఓ సంవత్సరంలో పది టెస్టు మ్యాచ్‌లు ఆడుతుందనుకుంటే.. అతడు అన్ని మ్యాచ్‌లకూ అందుబాటులో ఉండలేడు. ఈ నేపథ్యంలో బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇవ్వకపోవడం సరైనదే. గిల్‌కు కెప్టెన్సీ అప్పగించిన విషయంలో మనోజ్ తివారీ అభిప్రాయంతో నేను ఏకీభవించను. నా దృష్టిలో టీమ్‌ఇండియాకు సారథిగా రిషభ్ పంత్ సెకండ్ బెస్ట్ ఆప్షన్. గిల్ మూడో ఆప్షన్’ అని వీరేంద్ర సెహ్వాగ్ కుండబద్దలు కొట్టినట్లుగా తన అభిప్రాయాన్ని చెప్పాడు.అలాగే.. రిషభ్ పంత్‌కు తాను ఎందుకు మద్దతు ఇస్తున్నాడో వివరించాడు. ‘టెస్ట్ క్రికెట్‌కు పంత్ చేసినంతగా, ఇతర ఆటగాళ్లెవరూ చేయలేదు. క్రికెట్ అభిమానులను టెస్ట్ మ్యాచ్‌లు చూసేలా కట్టిపడేసింది విరాట్ (Virat Kohli). అతడి తర్వాత ఈ పని చేసింది కేవలం పంత్ మాత్రమే. యాక్సిడెంట్ తర్వాత అతడు జట్టులోకి పునరాగమనం చేశాడు. ఆ ప్రమాదపు ఛాయలు తన ఆటపై పడకుండా శ్రమించాడు. ఇప్పుడేమో ఏకంగా టీమ్‌ఇండియాకు టెస్ట్ ఫార్మాట్లో వైస్ కెప్టెన్ అయ్యాడు. పడిలేచిన కెరటంలా తిరిగొచ్చాడు. అందుకే సెలెక్టర్లు భవిష్యత్తులో అయినా పంత్‌కు కెప్టెన్‌గా పగ్గాలు అప్పగించాలి. చాలా కొద్ది మంది బౌలర్లు మాత్రమే టీమ్‌ఇండియాకు సారథిగా వ్యవహరించారు. నేను క్రికెట్ ఆడిన కాలంలో కేవలం అనిల్‌కుంబ్లేనే ఆ ఘనత సాధించాడు. అలాగే అతడు ప్రతి మ్యాచ్‌కూ అందుబాటులో ఉన్నాడు’ అని సెహ్వాగ్ ముగించాడు.



## మైదానంలో రికీ పాంటింగ్ చాలా స్వేచ్ఛనిచ్చాడు: శ్రేయస్ అయ్యర్

**విశ్వంభర, స్పోర్ట్స్:** ఐపీఎల్ 2025లో భాగంగా సోమవారం ముంబయి ఇండియన్స్ , పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ పోరులో పంజాబ్ జట్టు 7 వికెట్ల తేడాతో ముంబయిపై విజయం సాధించింది. ఈ గెలుపుతో పంజాబ్ క్వాలిఫైయర్ 1 స్థానాన్ని సొంతం చేసుకుంది. 2014 తర్వాత మళ్లీ ఇన్ని సంవత్సరాలకు ఆ జట్టు శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో వరుస విజయాలను దక్కించుకొంది. ముంబయితో మ్యాచ్ అనంతరం శ్రేయస్ మాట్లాడాడు. కోచ్ రికీపాంటింగ్ తనకు ఇస్తున్న సహకారం గురించి ప్రస్తావించాడు. ‘రికీ పాంటింగ్‌తో నాకు కొన్నాళ్లుగా స్నేహం ఉంది. అతడు మైదానంలో నిర్ణయాలు తీసుకునే విషయంలో చాలా స్వేచ్ఛనిచ్చాడు. అందుకే ఇప్పుడు ఈ ఫలితాలు సాధిస్తున్నాం’ అని శ్రేయస్ అన్నాడు.ప్రియాంశ్ ఆర్య (35 బంతుల్లో 62), జోస్ ఇంగ్లిస్ (42 బంతుల్లో 73)



బ్యాటింగ్ గురించి కూడా ప్రస్తావించాడు. ‘ప్రియాంశ్ అద్భుతంగా ఆటను ప్రారంభించాడు. యువ క్రికెటర్లు నిర్భయంగా ఆడుతున్నారు. నెట్స్‌లో శ్రమిస్తున్నారు. ఆ ఫలితాలను మైదానంలో చూపిస్తున్నారు. ఇంగ్లిస్ మాత్రమే తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకుంటూ వస్తున్నాడు. అతడు కొత్త బంతితో ఆడటాన్ని ఇష్టపడతాడు. అతడు మరిన్ని బంతులు ఆడితే బాగుంటుందని నా అభిప్రాయం. ఇంగ్లిస్ విధ్వంసకరమైన బ్యాటరని మాకు తెలుసు’ అని శ్రేయస్ అయ్యర్ వివరించాడు.




## ఎల్ఐసీ లాభం ₹19 వేల కోట్లు.. ఒక్కో షేరుకు ₹12 డివిడెండ్

**విశ్వంభర, బిజినెస్:** ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన త్రైమాసికానికి రూ.19,013 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,763 కోట్లతో పోలిస్తే లాభంలో 38 శాతం వృద్ధి నమోదైంది. సమీక్షా త్రైమాసికంలో ఎల్ఐసీ మొత్తం ఆదాయం రూ.2,50,923 కోట్ల నుంచి రూ.2,41,625 కోట్లకు తగ్గింది. ఈ మేరకు మంగళవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. సమీక్షా త్రైమాసికంలో ఎల్ఐసీ తొలి ఏడాది ప్రీమియం వసూళ్లు తగ్గాయి. జనవరి- మార్చి మధ్య రూ.11,069 కోట్లు వసూళ్లు నమోదయ్యాయి. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.13,810 కోట్లుగా ఉంది. రెన్యువల్ చేసిన ప్రీమియం వసూళ్ల వల్ల వచ్చే ఆదాయం పెరిగింది. ఈ మొత్తం రూ.77,368 కోట్ల నుంచి రూ.79,138 కోట్లకు పెరిగింది.పూర్తి ఆర్థిక సంవత్సరానికి (2024-25) ఎల్ఐసీ రూ.48,151 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.40,676 కోట్లుగా ఉంది. 18 శాతం వృద్ధి నమోదైంది.పూర్తి ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఆదాయం సైతం రూ.8,53,707 కోట్ల నుంచి రూ.8,84,148 కోట్లకు పెరిగింది.త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా పూర్తి ఆర్థిక సంవత్సరానికి బోనస్‌ను ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.12 చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు బోర్డు సిఫార్సు చేసిందని ఎల్ఐసీ పేర్కొంది.

## మూడు కొత్త ఫోన్లతో భారత్‌లోకి అల్కాటెల్ ఎంట్రీ

**విశ్వంభర, బిజినెస్:** ఫ్రాన్స్‌కు చెందిన మొబైల్ తయారీ సంస్థ అల్కాటెల్ కొత్త మొబైల్స్‌ను భారత మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. వీ3 సిరీస్‌లో మూడు కొత్త స్మార్ట్‌ఫోన్లను లాంచ్ చేసింది. వీ3 క్లాసిక్ 5జీ, వీ3 ప్రో 5జీ , వీ3 అల్ట్రా 5జీ పేరిట వీటిని విడుదల చేసింది. సరికొత్త లుక్‌తో వస్తున్న ఈ మొబైల్స్ ధర, ఫీచర్ల వివరాలు ఇవే..

**అల్కాటెల్ వీ3 క్లాసిక్ 5జీ..**

- 6.67 అంగుళాల హెచ్‌డీ+ ఎల్‌సీడీ డిస్‌ప్లేతో వస్తోంది. 120Hz రిఫ్రెష్ రేటు కలిగి ఉంటుంది.
- ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌తో తీసుకొచ్చారు.
- ఆండ్రాయిడ్ 15 ఔటాఫ్‌ది బాక్స్‌తో వస్తోంది.
- 50ఎంపీ ప్రధాన కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా అమర్చారు.
- 5,200mAh బ్యాటరీ, 18W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.
- 4జీబీ+ 128జీబీ వేరియంట్ ధర రూ.12,999, 6జీబీ +128జీబీ వేరియంట్ ధర రూ.14,999.
- కాస్మిక్ గ్రే, హాలో వైట్ రంగుల్లో లభిస్తుంది.

**వీ3 ప్రో 5జీ..**

- 6.67 అంగుళాల హెచ్‌డీ+ NXTPAPER డిస్ప్లేతో తీసుకొచ్చారు.
- ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌తో తీసుకొచ్చారు. ఆండ్రాయిడ్ 15తో పనిచేస్తుంది.
- 50ఎంపీ కెమెరా, 5 ఎంపీ అల్ట్రా వైడ్, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు.
- 5,010mAh బ్యాటరీ, 18W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.
- 8జీబీ +256జీబీ వేరియంట్ ధర రూ.17,999.
- గ్రీన్, మెటాలిక్ గ్రే రంగుల్లో లభిస్తుంది.




### భారీ నష్టాల్లో సూచీలు..
## 24,850 దిగువకు నిఫ్టీ

**విశ్వంభర, ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన సూచీలు తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర లాభనష్టాల మధ్య చలించింది. ముఖ్యంగా ఆటో, ఐటీ, ఎఫ్ఎంసీజీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీల రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ మళ్లీ 24,850 స్థాయికి చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,038.20 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,176.45) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే భారీ నష్టాల్లోకి జారుకుంది. కొద్దిసేపటికి లాభాల్లోకి వచ్చిన సూచీ 82,410.52 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మదుపర్లు ఆనందపడే లోపే మళ్లీ నష్టాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 81,121 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 624 పాయింట్ల నష్టంతో 81,551.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 174.95 పాయింట్ల నష్టంతో 24,826.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 పైసలు క్షీణించి 85.37గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

# 70ఏళ్ల కమల్‌తో 42ఏళ్ల త్రిష రొమాన్స్..



## ట్రోలర్స్‌కు మణిరత్నం పర్‌ఫెక్ట్ ఆన్సర్

**విశ్వంభర, సినిమా:** కమల్‌హాసన్ కీలక పాత్రలో మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'థగ్‌లైఫ్'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 5న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. అయితే, ట్రైలర్‌లో త్రిష, అభిరామిలతో కమల్‌హాసన్ రొమాన్స్ చేసే సన్నివేశాలపై సామాజిక మాధ్యమాల వేదికగా ట్రోల్స్ మొదలయ్యాయి. 70 ఏళ్ల కమల్, 42ఏళ్ల త్రిషతో రొమాన్స్ ఏంటి? అంటూ పోస్టులు పెట్టడం మొదలు పెట్టారు. తనకంటే వయసులో 28ఏళ్ల చిన్నదైన అభిరామితో లిప్‌లాక్ పైనా కొందరు ట్రోల్స్ చేశారు. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఆ విమర్శలకు దర్శకుడు మణిరత్నం కాస్త ఘాటుగానే సమాధానం ఇచ్చారు.''నిజ జీవితంలోనూ అలాంటి వ్యక్తులు ఉంటారు. పురుషులు, మహిళలు ఎవరైనా తమకంటే చిన్నవారితో లేదా పెద్దవారితో రిలేషన్‌షిప్‌లో ఉంటారు. అది జీవిత సత్యం. ఇలాంటి బంధాలు ఇప్పుడు పుట్టినవి కావు. ఎంతో కాలం నుంచి ఉన్నాయి. సినిమాల విషయానికొస్తే, ఏదైనా విషయంపై తప్పు ఎత్తి చూపటం లేదా అభిప్రాయాన్ని తెలియజేస్తాం. అదే సమయంలో మీరు దాన్ని సమర్థించవచ్చు. లేకపోతే, సమాజంలో కళ్ల ముందు జరిగే వాటికి ఎలాగైతే మౌనంగా ఉంటున్నారో అలాగే, కళ్లు మూసుకుని కూడా ఉండవచ్చు. ఒక సన్నివేశంలో ఇద్దరు వ్యక్తుల మధ్య బంధాన్ని చూస్తున్నప్పుడు వాళ్లు కమల్‌హాసన్, త్రిషలా చూడకూడదు. అవి వాళ్లు పోషించిన పాత్రలు. సినిమాలో ఉన్నది అదే. మీరు సినిమా చూసిన తర్వాత వాళ్ల బంధం ఏంటి? ఎలా ఏర్పడింది?అది వాస్తవమా? కాదా? తెలుసుకుని అప్పుడు మీరు మీ అభిప్రాయాన్ని నిర్భయంగా చెప్పవచ్చు. అంతేకానీ, కమల్‌హాసన్, త్రిషను దృష్టిలో పెట్టుకుని చెప్పొద్దు'' అని మణిరత్నం అన్నారు.'నాయకన్' (1987) లాంటి హిట్ తర్వాత కమల్ - మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అభిరామి, ఐశ్వర్య లక్ష్మి, అశోక్ సెల్వన్, జోజు జార్జ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



# విమర్శలను ఖండించిన ఊర్వశీ రౌతేలా

**విశ్వంభర, సినిమా:** కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇటీవల సందడిగా జరిగిన విషయం తెలిసిందే. ఈ సినీ వేడుకలో ఇండస్ట్రీకి చెందిన తారలు వారి లుక్స్‌తో ఆకట్టుకున్నారు. అయితే, బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా ఆ వేదిక దగ్గర ఫొటోలకు పోజులివ్వడంపై విమర్శలు ఎదుర్కొన్నారు. పొడవాటి వెస్ట్రన్ వేర్ డ్రెస్‌లో వచ్చిన ఊర్వశీ.. తాను ఫొటోలు దిగేసమయంలో అక్కడి వారికి అంతరాయం కలిగించారని కొందరు విమర్శించారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా ట్రోల్స్‌ను ఖండిస్తూ.. ఆమె పోస్ట్ పెట్టారు. తాను కేన్స్‌లో అన్ని నియమాలు పాటించానని తెలిపారు.''నా ఫొటోషూట్ కారణంగా మెట్లపై దారిని బ్లాక్ చేశానంటూ తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కానీ, నిజం ఏంటంటే.. అక్కడ ఫొటోలు దిగడానికి నేను అనుమతి తీసుకున్నాను. కేన్స్ వేడుకలో ప్రతి నియమాన్ని నేను కచ్చితంగా పాటించాను. ఎంతో గౌరవంగా ఆ వేడుకలకు హాజరయ్యాను. ఈ విమర్శలకు ప్రధానకారణం అసూయ మాత్రమే. ఇలాంటి ట్రోల్స్‌ను నేను పట్టించుకోను. ఇవి నా విజయాన్ని ఆపలేవు. మీరు నన్ను ఎంత ట్రోల్ చేసినా నేను అందరిలా తిరిగి మిమ్మల్ని ట్రోల్ చేయడం కోసం డబ్బులు వృథా చేసుకోను'' అని అన్నారు. దీనికి #Paidtrolls అనే హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. 2022 నుంచి ఊర్వశీ రౌతేలా కేన్స్ వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్రతి ఏడాది తన ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌తో సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ ఏడాది కూడా విభిన్నమైన వెస్ట్రన్ దుస్తులతో ఆకట్టుకున్నారు. అయితే వాటిలో ఒక పొడవాటి డ్రెస్ ధరించిన రోజు ఆమె ఈ విమర్శలు ఎదుర్కొన్నారు.

# నాకెందుకు ఈ పరీక్ష స్వామీ..

## మంచు విష్ణు పోస్ట్ వైరల్

**విశ్వంభర, సినిమా:** మంచు విష్ణు కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం 'కన్నప్ప' . ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27 ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మరో సమస్య 'కన్నప్ప'ను చుట్టుముట్టింది. ఈ మూవీలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇప్పటికే మూవీ ప్రచార కార్యక్రమంలో తీరిక లేకుండా గడుపుతున్న మంచు విష్ణుకు ఈ సమస్య కొత్త తలనొప్పి తెచ్చిపెట్టింది. దీంతో ఆ పరమ శివుడిని ప్రశ్నిస్తూ మంచు విష్ణు పోస్ట్ పెట్టారు. 'జటాజూటధారీ, నీకోసం తపస్సు చేసే నాకెందుకు ఈ పరీక్ష స్వామీ?' #హరహరమహదేవ్ అంటూ ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మంచు విష్ణుకు ఎదురైన పరిస్థితి చూసి, ఆయన అభిమానులు ఎక్స్ వేదికగా ధైర్యం చెబుతున్నారు.

**ఇదీ జరిగింది..**

కోకాపేటకు చెందిన రెడ్డి విజయ్‌కుమార్ ట్వంటీ ఫోర్ ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. కన్నప్ప చిత్రానికి కీలకమైన కంటెంట్ ఉన్న హార్డ్‌డ్రైవ్‌ను ముంబయిలోని హెచ్ఐవీఈ స్టూడియోస్ వారు డీటీడీసీ కొరియర్ ద్వారా ఫిల్మ్‌నగర్‌లోని విజయ్‌కుమార్ కార్యాలయానికి పంపారు. ఈ పార్శిల్‌ను ఈ నెల 25న ఆఫీస్‌బాయ్ రఘు తీసుకున్నాడు. అతను ఈ విషయం ఎవరికీ చెప్పకుండా హార్డ్‌డ్రైవ్‌ను చరిత అనే మహిళకు అప్పగించాడు. అప్పటి నుంచి వారు తప్పించుకుని తిరుగుతున్నారు. తమ ప్రాజెక్టుకు నష్టం కలిగించాలనే దురుద్దేశంతో రఘు, చరితలు కలిసి ఇలా చేస్తున్నారని విజయ్‌కుమార్ ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హార్డ్ డిస్క్‌లో 1.30 గంటల సినిమా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ముఖ్యంగా ప్రభాస్‌కు సంబంధించిన కీలక యాక్షన్ సీక్వెన్స్ హార్డ్‌డ్రైవ్‌లో ఉన్నట్లు టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మోహన్‌బాబు నిర్మిస్తున్నారు.





# ఏపీ డిప్యూటీ సీఎం అభిప్రాయం అభినందనీయం: దిల్ రాజు

**విశ్వంభర, సినిమా:** సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలను అందరికీ అందుబాటులోకి తేవాలన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయం అభినందనీయమని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సినిమాహాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. సినిమా టికెట్ ధరల పెంపు కోసం వ్యక్తిగతంగా కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. వీటిపై స్పందిస్తూ దిల్ రాజు సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేశారు.

రిపోర్టర్లు కావలెను
V3 NEWS
"విశ్వంభర"
తెలుగు దిన పత్రిక
VISHVAMBHARA TV
ప్రముఖ టీవీ ఛానల్స్, తెలుగు దినపత్రికల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా
రిపోర్టర్లు, కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, కెమెరామెన్స్,
PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్,
మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108

## ఖరీదైన బాదం, పిస్తా కాదు.. రోజూ గుప్పెడు పల్లీలు తింటే చాలు..

# లెక్కకు మించి లాభాలు!

పల్లీలు.. దాదాపు అందరికీ ఇష్టమైన స్నాక్ ఐటమ్. ఎక్కువగా ప్రయాణ సమయాల్లో చాలా మంది వీటిని ఇష్టంగా తింటూ ఉంటారు.. ప్రశాంతమైన సాయంత్రం వేళల్లో కూడా కొందరు పల్లీలను వేయించుకుని, ఉడికించుకుని తింటూ ఉంటారు. పల్లీలతో కూడా వెరైటీ వంటకాలు చాలానే తయారు చేస్తుంటారు. అయితే, పల్లీలు కేవలం టైమ్‌పాస్ స్నాక్ ఐటమ్‌గానే చూసే వాళ్లకు ఇదో షాకింగ్ న్యూస్..! ఎందుకంటే.. పల్లీలు కేవలం రుచికరమైనవి మాత్రమే కాదు.. ఎంతో ఆరోగ్యకరమైనవి అంటున్నారు పోషకాహార నిపుణులు. నిజం చెప్పాలంటే.. ఖరీదైన కాజు, బాదం, పిస్తాల్లో ఉండే పోషకాలు పల్లీల్లో కూడా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రోజూ గుప్పెడు పల్లీలు తినటం వల్ల మీరు ఊహించని లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం...

కరోనా అనంతరం ప్రజల్లో ఆహారం, ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. దీంతో చాలా మంది ఆరోగ్యానికి అవసరమైన ఆహారాలపై ఎక్కువగా దృష్టిపెడుతున్నారు. ఇందులో భాగంగా పండ్లు, కూరగాయలతో పాటు నట్స్, సీడ్స్, డ్రైఫ్రూట్స్‌ని కూడా ఎక్కువగా తీసుకుంటున్నారు. బాదం, పిస్తా వంటి ఖరీదైన డ్రై ఫ్రూట్స్‌కి బదులుగా తక్కువ ధరకు లభించే పల్లీలు తింటే అంతే ప్రయోజనం అంటున్నారు నిపుణులు.సరైన మోతాదులో ప్రతినిత్యం పల్లీలు తినటం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని చెబుతున్నారు. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ని



కరిగించడంలో పల్లీలు అద్భుతంగా సహాయపడతాయి. గుండె ఆరోగ్యంగా పని చేయడానికి, ముఖ్యంగా గుండె ధమనుల్లో కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడంలో పల్లీలు సహాయం చేస్తాయి. ఫలితంగా గుండె పోటు ప్రమాదాన్ని తగ్గిస్తాయి.పల్లీలు తినటం వల్ల ట్రిప్టోఫాన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది తరచుగా హ్యాపీ హార్మోన్ అని పిలువబడే సెరోటోనిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. నిరాశను తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. జింక్ పుష్కలంగా ఉండే వేరుశెనగలు తినటం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వ్యాధిని నివారిస్తుంది.పల్లీలల్లో విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తుంది. దీన్ని వల్ల మెదడు చురుగ్గా ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి చిన్నపిల్లలు, పెద్దలు పల్లీలను తినడం వల్ల మెదడును చురుగ్గా ఉంటుంది. గర్భిణులు నిత్యం పల్లీలు తీసుకుంటే అవసరమైన పోషకాలు అందుతాయని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి పల్లీలను ఆహారంలో భాగం చేసుకోండి.కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, మెడ నొప్పి వంటి సమస్యలతో బాధపడే వారు పల్లీలు తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం, ఎముకలను దృఢంగా తయారు చేస్తాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల జలుబ్బు, దగ్గు వంటి సమస్యల బారిన పడకుండా ఉంటాము. అయితే, పల్లీలు ఆరోగ్యకరమైన ఆహారం కావచ్చు.. కానీ వీటిని అతిగా తీసుకోవడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com